


అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి

కడప : ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన 'స్పందన' కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారించి అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో మంగళవారం నిర్వహించబోయే 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అధికారులు విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం అర్జీదారుల నుంచి వారు అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో సిపిఒ వెంకటరావు, డిఎంహెచ్ఒ డాక్టర్ నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నష్టం కలిగించే వేతన ఒప్పందం వద్దు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఈనెల 9న విద్యుత్ యాజమాన్యానికి, జెఎసికి మధ్య జరిగిన వేతన ఒప్పందం ఆమోదించవద్దని ఎపి విద్యుత్ ట్రేడ్ యూనియన్స్ స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో లేబర్ కమిషనర్‌కు మండలంలోని ఆర్టీపీపీ ఉద్యోగులు , కాంట్రాక్టు కార్మికులు సోమవారం భారీగా విజ్ఞాపన పత్రాలు పంపించారు .ఈ సందర్భంగా స్ట్రగుల్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్నపూస సుబ్బిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యుత్ యాజమాన్యాలకు, కొన్ని సంఘాలకు మధ్య జరిగిన వేతన ఒప్పందం ఉద్యోగులకు, కాంట్రాక్టు కార్మికులకు తీవ్ర నష్టదాయకమని, ఎట్టి పరిస్థితుల్లో ఆమోదించరాదని రాష్ట్ర వ్యాపితంగా 5 విద్యుత్ కంపెనీలలో పనిచేస్తున్న ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికుల నుంచి పెద్ద ఎత్తున లేబర్ కమిషనర్‌కు విజ్ఞాపన పత్రాలు స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో పంపిస్తున్నామని అన్నారు .2014 లో 30 శాతం ఫిట్మెంట్, 3 వెయిటేజీ ఇంక్రిమెంట్లు 2018లో 25 శాతం ఫిట్మెంట్, 3వెయిటేజీ ఇంక్రిమెంట్లు గత ప్రభుత్వంతో సాధించుకున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వంలో పిఆర్‌సి 16 మాసాలు ఆలస్యం చేసి చివరకు విద్యుత్ ఉద్యోగులకు 8 శాతం ఫిట్మెంట్‌తో వేతన సవరణ ప్రకటించడం దారుణమన్నారు. సర్వీస్ వెయిటేజీ ఇంక్రిమెంట్ పూర్తిగా ఇవ్వమని తెలపడం అన్యాయమన్నారు. 3 డిఎలు పెండింగ్‌లో ఉంటే ఒక డిఎ మాత్రమే ఇస్తానడం అదీ 12 వాయిదాల్లో చెల్లిస్తామని అనడం ఉద్యోగులకు వంచించడమే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చినట్లే విద్యుత్ ఉద్యోగులకు కనీసం 23 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు 2018 ప్రకారం వేతనాలు ఇస్తామంటున్నారని, అప్పటి ధరలకు మార్కెట్‌లో నిత్యావసర వస్తువులు ఇప్పుడు దొరుకుతున్నాయ అని ప్రశ్నిస్తున్నారు. 2022 పిఆర్‌సి ప్రకారం వేతనాల పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ప్రజా సంకల్ప పాద యాత్రలో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాల్సిందేనని అన్నారు . అంతవరకు ఉద్యమాలు ఆపేది లేదని తేల్చి చెప్పారు. అన్ని కార్మిక సంఘాలతో చర్చించి అందరికి ఆమో దయోగమైన వేతన ఒప్పందానికి లేబరు కమిషనరు చొరవ తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో స్ట్రగుల్ కమిటీ కన్వీనర్ శివయ్య, ఉద్యోగ సంఘ నాయకులు వెంకటస్వామి, హరిఓబుళరెడ్డి, వెంకట్, శేఖర్, గిరిబాబు, హమీద్, నూర్‌బాష, నరసింహులు, రంగనాథ్, కాంట్రాక్టు కార్మిక సంఘ నాయకులు చంద్ర శేఖర్, పుల్లారెడ్డి, రాము, నాగేంద్ర, రమణ పాల్గొన్నారు.


విజ్ఞాపన పత్రాలు చూపుతున్న ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు

ఇంటింటి సర్వే బాధ్యతగా నిర్వహించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కడప సిటీ

ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ, ఓటరు నమోదు జాబితా 2024 కు సంబంధించి జిల్లాలో చేపడుతున్న ఇంటింటి సర్వేని బాధ్యతగా నిర్వహించాలని నిర్లక్ష్యం వహిస్తే సస్పెన్షన్ తప్పదని కలెక్టర్ వి.విజయ్ రామరాజు హెచ్చరించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి 'ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం-2024'కి సంబంధించి ఇంటింటి పరిశీలనలో భాగంగా చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ పై కలెక్టర్, జేసీ గణేష్ కుమార్, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి ఎఇఆర్‌ఒలు, బిఎల్‌ఒలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్ల తొలగించారని ఎవ్వరు కూడా ఎలాంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా చేయాలన్నారు. ఇంటింటి సర్వే పై నియోజకవర్గ మండలాల ప్రత్యేక అధికారులు ఈ నెల 21లోగా ఇంటింటా సర్వే వంద శాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఇంటింటా సర్వేకి బిఎల్‌ఒలతోపాటు పాటుగా బిఎల్ఎలు మాత్రమే వెళ్లాలన్నారు. నియోజకవర్గ, మండలాల ప్రత్యేక అధికారులు రోజూ నిర్దేశించిన పోలింగ్ కేంద్రాల పరిధిలోని బిఎల్‌ఒలతో కలిసి పరిశీలించాలన్నారు. మండలానికి సంబంధించి తహశీల్దార్, డిటి, ఎలక్షన్ డిటి, బిఎల్‌ఒలు, బిఎల్ఎ లు వారి జాబితా, ఫోన్ నెంబర్లను ప్రత్యేక అధికారుల వద్ద ఉంచుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ పరిధిలో ఎన్ని గృహాలు పరిశీలించారు. ఎంత మందిని కొత్త ఓటర్లను చేర్చారు, ఎంతమంది ఓటర్లను డిలీట్ చేశారు. ఎంత మంది ఓటర్లు బదిలీ చేసుకున్నారు అనే విషయాలు రోజూ యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రతి సంవత్సరం జనవరిలో ఓటరు జాబితా విడుదల చేస్తారని, 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్ జాబితాలో ఎక్కించడం, చనిపోయిన, వివాహమైన వారిని తొలగిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయలేని పూర్తి అంగవైకల్యం కలిగిన వారిని పిడబ్ల్యుడి ఓటర్లుగా గుర్తిస్తారని తెలిపారు. ఫారం-6 ద్వారా 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్త ఓటరుగా దరఖాస్తు చేయాలని, ఫారం-7 ద్వారా చనిపోయిన లేదా వివాహమైన వారిని తొలగిస్తారన్నారు. ఫారం-8 చిరునామా మార్పులు, మైగ్రేషన్, షిఫ్టింగ్ కోసం ఇవ్వాలన్నారు. 6,7,8 ఫారాలకు సంబంధించి సపోర్టు పత్రాలను తీసుకొని, బిఎల్ఎల నుంచి సంతకం తీసుకోవాలన్నారు. సమావేశంలో బోర్డు మీటింగ్ హాలు నుంచి డిఆర్‌ఒ గంగాధర్‌గౌడ్, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్‌డిఒలు ధర్మచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ, డ్వామా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడీలు ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ విజయ్‌రామరాజు


సమావేశంలో మాట్లాడుతున్న ఆదిమూలపు సురేష్

కమలాపురానికి రాష్ట్ర స్థాయి గుర్తింపు తీసుకొస్తాం

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి -కడప

వ్యవసాయం, పరిశ్రమలకు పుట్టినిల్లు అయిన కమలాపురం నియోజకవర్గానికి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాలులో కలెక్టర్ అధ్యక్షతన కమలాపురం నియోజకవర్గ స్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. సమావేశానికి ఇన్‌ఛార్జి మంత్రితోపాటు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి, జెసి జి.గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్లు.. రాహుల్ మీనా, మౌర్య భరద్వాజ్, కడప డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ కమలాపురం నియోజకవర్గ స్థాయిలో అభి వృద్ధితో పాటు సంక్షేమ పథకాల ఫలాలు ప్రజలకు సంతృప్త స్థాయిలో అందుతున్నా యన్నారు. నియోజకవర్గంలో వ్యవసాయ, మార్కెటింగ్ రంగాలతో పాటు వేలాది మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న పలురకాల పరిశ్ర మలు అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గాన్ని పారిశ్రామికంగానే కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపి స్తామన్నారు. ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న కార్యక్రమాలను జిల్లా స్థాయిలో ఎలా అమలు చేస్తున్నారో. నియోజకవర్గ స్థాయిలో కూడా సక్రమంగా, విజయవంతంగా అమలు చేయడం అధికారుల బాధ్యత అన్నారు. సమావేశంలో ముందుగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామ రాజు కమలాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపైన మంత్రికి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా వివ రించారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లా డుతూ వ్యవసాయ, ఉద్యాన పంటలకు పేరెన్నికగన్న కమలాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ చూపడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అన్నారు. కమలాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషిచేస్తున్న కలెక్టర్, సంబందిత జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు చేస్తున్న కృషి, అభినందనీయం అన్నారు. అనంతరం నియోజకవర్గంలో వివిధ శాఖల వారీగా ఉన్న సమస్యలను, అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలను.. ప్రజాప్రతినిధులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో డిఆర్‌ఒ గంగాధర్ గౌడ్, జడ్‌పి సిఇఒ సుధాకర్ రెడ్డి, డిపిఒ ప్రభాకర్ రెడ్డి, కడప ఆర్‌డిఒ ధర్మచంద్రారెడ్డి, ఎస్డీసీలు, నియోజకవర్గ పరిధిలోని మండల ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

బాల్య వివాహం చట్టరీత్యా నేరం

కడప సిటీ : 18 ఏళ్లలోపు ఆడపిల్లలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారి కుటుంబాలకు అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆపివేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామని కలెక్టర్ వి.విజయ్ రామరాజు పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని బోర్డు మీటింగ్ హాలు నుంచి జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న 'బాల్య వివాహాలు నిరోధించడం"పై చేపట్టిన ప్రత్యేక డ్రైవ్ పై జేసీ గణేష్ కుమార్‌తో కలిసి మండల, సచివాలయ స్థాయి వరకు అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 9 వరకు జిల్లాలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను మండల, గ్రామ సచివాలయ స్థాయి వరకు నిర్వహిస్తామన్నారు. 18 ఏళ్ళ లోపు బాలికలను వివాహం చేసుకున్న పురుషులపై చట్టపరమైన చర్యకు తీసుకుంటారన్నారు. అంతే కాకుండా సెక్షన్ 9, 10, 11 పరంగా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అనంతరం ప్రచార కార్యక్రమంపై ప్రచురించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, కడప, జమ్మలమడుగు, పులివెందుల ఆర్డీవోలు ధర్మచంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ, డ్వామా, హౌసింగ్, ఐసిడిఎస్ పిడీలు ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, కృష్ణయ్య, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి

పోరుమామిళ్ల టౌన్: విద్యార్థులు స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. నరేష్ అన్నారు. సోమవారం పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నా దేశం నా భూమి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత స్వతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి ప్రజల్లో నింపే నిజమైన దేశభక్తులు, దేశ సేవ, దేశ రక్షణ కోసం పాటు పడిన మాజీ సైనికులను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పోరుమామిళ్లలోని మాజీ సైనికులను పూలమాల, శాలువాతో సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయచోటి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ విశ్రాంత ప్రిన్సిపల్ బాష హాజరయ్యారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల రంగయ్య, అధ్యాపకులు సులోచన, శివారెడ్డి, పీరయ్య, బాబు రవీంద్ర, కళ్యాణ్, పిఆర్‌ఓ యంబడి ఈశ్వయ్య, సవిత, గురమ్మ, నరసయ్య, చైతన్య, రవిచంద్ర విద్యార్థులు పాల్గొన్నారు.

'ఉక్కు' సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం కడప ఉక్కు సాధ్యం కాదని పార్లమెంటు సాక్షిగా చెప్పడం దారుణమని, ఈ ప్రకటనపై రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి స్పష్టమైన వైఖరి తెలపాలని డివైఎఫ్ఐ నగర నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 18వ తేదీన కడప ఉక్కు ఆంధ్రుల హక్కు రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) నగర అధ్యక్ష, కార్యదర్శులు షాకీర్, డి.యం. ఓబులేసు కరపత్రాలు ఆవిష్కరించారు. ఉక్కు సాధన కోసం కడప ఉక్కు - ఆంధ్రుల హక్కు నినాదంతో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో కడప లో ఈనెల 18 న రాష్ట్ర స్థాయి ఉక్కు సదస్సు నిర్వహించడం నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు.ఉక్కు సదస్సు కరపత్రాలు సోమవారం యోగివేమన విశ్వ విద్యాలయంలో విడుదల చేశారు. కార్యక్రమంలో సింహాద్రి,ముత్యం,హుస్సేన్,రవీంద్ర పాల్గొన్నారు.**బద్వేలు :** కడప ఉక్కు సాధన కోసం కడప ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదంతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కడప జిల్లా కమిటీ అధ్వర్యంలో కడప లో ఈ నెల 18 న రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సులో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని పిలుపునిచ్చారు. బద్వేల్ డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సుందరయ్య భవనంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మాజీ నాయకులు కె.శ్రీనివాసులు , కొండయ్య, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.కె.మస్తాన్ షరీఫ్ , గంగనపల్లి నాగార్జున, మహిళా కన్వీనర్ సి.గురుదేవి, కో - కన్వీనర్ నాగేశ్వరి, పట్టణ నాయకులు ఆంజనేయులు, గురవయ్య, సురేంద్ర, సురేష్, బాల పెంచలయ్య, సిఐటియు నాయకులు రాజగోపాల్ పాల్గొన్నారు.

భూములు కాపాడాలని కలెక్టర్‌కు వినతి

ప్రజాశక్తి - కడప అర్బన్

అన్యాక్రాంతమవుతున్న భూములను కాపాడాలని పోరుమామిళ్లకు చెందిన కొంతమంది బాధితులు సోమవారం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీలో రెవెన్యూ పొలంలో సర్వే నంబర్ 1000 84/2 తమకు కేటాయించిన భూములను కొంతమంది దౌర్జన్యకారులు కబ్జా చేస్తున్నారని, వాటిని కాపాడాలని బాధితులు కోరారు. సాక్షాత్తు రెవెన్యూ శాఖ తమకు కేటాయించిన భూమిలో కొందరు వ్యక్తులు దొంగ పట్టా పాస్ బుక్‌లో సృష్టించుకుని భూమి నుంచి తరిమి వేశారని షేక్. అయూబ్, జాల శామ్యూల్ పేర్కొన్నారు. మూడు నెలల నుంచి ఆర్డీవో కార్యాలయం, కలెక్టర్ కార్యాలయాలలో అర్జీలు ఇస్తున్నామని అయినా ఇంతవరకు అక్రమార్కుల ఆగడాలకు కళ్లెం వేయలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పోరుమామిళ్లలో తహశీల్దార్‌గా పని చేసిన దామోదర్‌రెడ్డి అక్రమార్కుల పేరిట ఎలాంటి రికార్డులు లేవని, అవి బోగస్ డాక్యుమెంట్లని హైకోర్టులో కేసు వేశారని బాధితులు తెలిపారు. ఈ ఒక్క సాక్ష్యం చాలని బాధితులు పేర్కొన్నారు. ఇప్పటికే తమ పొలంలో నడుములలోతు వరకు మట్టితోలేశారని, మళ్లీ భూమిని చదును చేసి ప్లాట్లు వేసి చుట్టూ గోడ కట్టి అమ్మకాలకు రంగం సిద్ధం చేశారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

జెబి ఆస్పత్రిలో రివిజన్ రీప్లేస్మెంట్ శస్త్ర చికిత్సలు

- డాక్టర్ జహంగీర్ బాషా

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలోని జెబి ఆస్పత్రిలో హాస్పిటల్‌లో రివిజన్ కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్సలు అందుబాటులో ఉన్నాయని ప్రముఖ కీళ్ల మార్పిడి, కీహోల్ సర్జన్ డాక్టర్ జహంగీర్ బాషా పేర్కొన్నారు. సోమవారం ఆర్‌టిసి బస్టాండ్ ఎదురుగా ఉన్న జెబి ఆస్పత్రిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహంతుల్లా, నరసింహులు అనే పేషెంట్లు కీళ్ల మార్పిడి చేయించుకుని చీము పట్టి నడవలేని స్థితిలో రాగా పరీక్షించి ఇద్దరికీ చీము పోగొట్టి రివిజన్ కీళ్ల మార్పిడి ఆపరేషన్ చేసి మరలా నడిపించామని తెలిపారు. ఇటువంటి ఆపరేషన్లు చాలా అరుదని, పెద్ద నగరాల్లో మాత్రమే చేస్తారని పేర్కొన్నారు. ఇప్పుడు జెబి ఆస్పత్రిలో నాలుగు నెలలకు పదికి పైగా రివిజన్ శాస్త్ర చికిత్సలు విజయవంతంగా చేశామని చెప్పారు. ప్రైమరీ మోకాళ్ళ మార్పిడి చేసేటప్పుడు డ్యూయల్ యాంటీబయోటిక్ టెక్నిక్, హైస్టేరిలిటీ ఆపరేషన్ థియేటర్లు వాడడం వల్ల చీము చాలావరకు రాదని తెలిపారు. హాస్పిటల్ సిఇఒ డాక్టర్ జయభారతి మాట్లాడుతూ తమ వద్ద అన్ని రకాల క్రిటికల్ రీప్లేస్మెంట్, హిప్ రీప్లేస్మెంట్ సర్జరీలు విజయవంతంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. సమావేశంలో డాక్టర్ ఉబేదుల్లా, డాక్టర్ వెంకటేశ్వర్లు, పిఆర్‌ఓ ఓబయ్య పాల్గొన్నారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జహంగీర్‌బాషా

'డాడీ హోమ్' రాజారెడ్డిది హత్యే

- ఆస్తి కోసం హతమార్చిన తమ్ముడు
- హత్య వెనుక విస్తుపోయే నిజాలు
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు
- ఐదుగురిపై కేసు నమోదు
- వివరాలు వెల్లడించిన ఎఎస్‌పి ప్రేరణకుమార్

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

పూజ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్, డాడీ హోమ్ అనాథ శరణాలయం వ్యవస్థాపకుడు రాజారెడ్డి మృతి మిస్టరీని పోలీసులు ఛేదించారు. ఈ నెల 11న రాత్రి పూజా ఇంటర్నేషనల్ స్కూల్ ఆవరణలో రాజారెడ్డి అనుమానాస్పదంగా పడి ఉండటానికి గమనించి రాజారెడ్డి తమ్ముడు శ్రీధర్ రెడ్డి, భార్య ప్రసన్న, స్కూలు సిబ్బంది కొంతమంది కలిసి రాజారెడ్డిని ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ రాజారెడ్డిని పరీక్షించిన ప్రభుత్వ డాక్టర్ వీరనాద్ రెడ్డి రాజారెడ్డి గుండెపోటుతో మృతి చెందాడని చెప్పారు. మరుసటి రోజు ఉదయం రాజారెడ్డి, మృతదేహానికి ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బాడీని బంధువులకు అప్పచెప్పారు. అయితే రాజారెడ్డి శరీరంపై రక్తపు గాయాలు ఉండటంతో రాజారెడ్డి సన్నిహితులు కొందరు కలెక్టర్ జిల్లా, ఎస్‌పి దృష్టికి తీసుకు వెళ్లడంతో ఫోరెన్సిక్ నిపుణుల సమక్షంలో రాజారెడ్డి మృతదేహానికి రిపోస్టు మార్టం చేయాలని ఆదేశించారు. దీంతో రాజారెడ్డి మృతదేహానికి అదే రోజు మరొకసారి ఫోరెన్సిక్ నిపుణుల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పీ ప్రేరణకుమార్, జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు ఆధ్వర్యంలో కేసు విచారణ ప్రారంభించిన పోలీసులు రాజారెడ్డిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన ఆయన తమ్ముడు శ్రీధర్ రెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ విచారణలో పోలీసులకు విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఆ వివరాలను ఎఎస్‌పి ప్రేరణ కుమార్ వెల్లడించారు. రాజారెడ్డి ట్రస్ట్‌కు సంబంధించిన ఆస్తుల విషయమై కొద్ది రోజులుగా రాజారెడ్డికి, అతను తమ్ముడికి గొడవలు జరుగుతున్నాయని చెప్పారు. రాజారెడ్డికి వివాహం కాకపోవడంతో ట్రస్ట్‌కు సంబంధించిన వ్యవహారాలు, ఆస్తులు తమకు బదలాయించాలని తమ్ముడు కోరగా అందుకు ఆయన నిరాకరించారని పైగా పూజ ఇంటర్నేషనల్ స్కూలుకు ప్రిన్సిపల్‌గా వ్యవహరిస్తున్న తన మరదలు ప్రసన్నను నెలరోజుల కిందట రాజారెడ్డి తొలగించారని పేర్కొన్నారు. దీంతో రాజారెడ్డిపై కోపం పెంచుకున్న శ్రీధర్ రెడ్డి, అతని భార్య ప్రసన్న కలిసి గత కొద్ది రోజులుగా రాజారెడ్డిని హత్య చేయడానికి పథకం వేసినట్లు తెలిపారు. ఈనెల 11న రాత్రి పూజా టెక్నో స్కూల్‌లో విద్యుత్ అంతరాయం ఏర్పడడంతో అప్పటికే ముందస్తుగా అనుకున్న ప్రకారం శ్రీధర్ రెడ్డి, మరో ఇద్దరు యువకులు సుభాన్, శివ కలిసి ఒకసారిగా రాజారెడ్డిపై దాడి చేసి, గొంతు నులిమి హత్య చేశారన్నారు. రాజారెడ్డి హత్య కేసులో ఐదుగురిపై హత్య కేసు నమోదు చేశామని, ముగ్గురిని అదుపులోకి తీసుకున్నామని, ఇంకా విచారణ కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో జమ్మలమడుగు డిఎస్‌పి నాగరాజు, టూటౌన్ సిఐ ఇబ్రహీం, రూరల్ ఎస్ఐ చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


నిందితులను అరెస్టు చేసి వివరాలు వెల్లడిస్తున్న ఎఎస్‌పి ప్రేరణకుమార్


మెమెంటో అందుకుంటున్న విద్యార్థులు

బోట్ రేసింగ్ కాంపిటీషన్-2కె23లో


కెఎస్ఆర్ఎం కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కడప అర్బన్

భీమవరంలో శ్రీ విష్ణు మహిళా ఇంజినీరింగ్ కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కాంక్రీట్ కానో-2కె23 పోటీలలో కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తమ ప్రదర్శనతో బెస్ట్ ఏస్తటిక్ అవార్డ్ దక్కించుకున్నారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. ఎస్. ఎస్. మూర్తి తెలిపారు. ఈ పోటీలకు ఏపీ, తెలంగాణా రాష్ట్రాల నుంచి వివిధ కళాశాలల నుంచి 10 టీమ్‌లు హోరా హోరీగా పోటీలో పాల్గొన్నారని తెలిపారు. పోటీల అనంతరం కళాశాల నిజ నిర్ధారణ కమిటీ వారు కెఎస్ఆర్ నుంచి సివిల్ విభాగం విద్యార్థులు వి. అనూష టీమ్ వారు, బెస్ట్ ఎస్తటిక్ అవార్డ్‌లను గెలుపొందారని వెల్లడించారు. ఇందులో భాగంగా నేషనల్ సింపోసియం ఫోనెక్స్ -2కె23 అంశాలలో సొలిసిట్ సీకింగ్ టెక్నికల్ ఈవెంట్ రౌండ్లలో వై. అనూష టీమ్ మూడవ బహుమతిని దక్కించుకున్నారని తెలిపారు. ఈ పోటీలను నిర్వహించడం ముఖ్య ఉద్దేశం విద్యార్థులకు స్ట్రక్చరల్ డిజైన్లలో ప్రతిభను వెలికి తీతకు నిర్వహించారని పేర్కొన్నారు. ఈ ఈవెంట్లకు విద్యార్థులకు ప్రేరణ, ప్రోత్సాహకరం అందించిన మెంటార్స్ పి.రాజేంద్ర కుమార్, కె. హేమంత్ కుమార్ రెడ్డిని కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. అమరనాథ్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది అభినందిచారు.

ఉత్తమ జిల్లా అధికారిగా ప్రభాకర్‌రెడ్డి

ప్రజాశక్తి-కడప సిటీ



77వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వరుసగా నాలుగో ఏడాది ఉత్తమ జిల్లా అధికారిగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డిని కలెక్టర్ విజయరామరాజు ఎంపిక చేశారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ పనితీరు ఆధారంగా ఎంపిక చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్య సంస్కరణలను పటిష్టంగా అమలు చేయడంలో కీలక పాత్ర పోషించి గత ఏడాది అకాడమిక్ విద్యా సంవత్సరంలో లక్ష మంది విద్యార్థులకు మోటివేషనల్ స్పీచ్ ద్వారా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో రాష్ట్రంలోనే వైఎస్ఆర్ జిల్లా నాలుగో స్థానంలో రావడంలో కీలక పాత్ర పోషించారు అదేవిధంగా గడిచిన నాలుగేళ్లుగా జగనన్న అమ్మఒడి ,జగనన్న గోరుముద్ద, విద్యా కానుక, మనబడి నాడు ద్వారా జిల్లాలో విద్యావ్యవస్థ మరింత బలోపేతం కావడానికి కారకులయ్యారు.


విలేజ్ క్లీనిక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

వైఎస్ఆర్ విలేజ్ క్లీనిక్ ప్రారంభం

ప్రజాశక్తి - పోరుమామిళ్ల టౌన్

స్థానిక రజక వీధిలో నూతనంగా నిర్మిం చిన సచివాలయం - 3, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్‌ను సోమవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీటిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిబ్బంది ఓపికగా ఉంటూ ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. అన్ని రకాల సమస్యలను ప్రజలు అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సిబ్బందిని కోరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సలహాదారు పి నాగార్జున రెడ్డి, గిద్దలూరు నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బంగారు శ్రీను, సాంస్కృతిక కళా మండలి డైరెక్టర్ ఈశ్వరమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కే రమణ రెడ్డి, వైస్ ఎంపీపీ బాషా, పోరుమామిళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్, రంగసముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ చిత్త రవి ప్రకాష్ రెడ్డి, డాక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ చక్రవర్తి,, ఎంపిటిసి మహబూబ్ పిర, అల్లా, రాళ్లపల్లి రవి, నరసింహులు, అబీబ్ బాషా నాయుడు, ఓబన్న, ఇఒసుబ్బారావు, పోరుమామిళ్ల సిఐ సురేష్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తేక్వాండోలో క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-పోరుమామిళ్ల టౌన్

జమ్మలమడుగులోని నాను బాల ఫంక్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి తేక్వాండో పోటీలలో పోరుమామిళ్ల క్రీడాకారులు మంచి ప్రతిభ కనబరిచి ఓవరాల్ ఛాంపియన్స్ సాధించారని మాస్టర్ నాయాబ్ రసూల్ తెలిపారు. పోటీలకు ముఖ్య అతిథిగా భూపష్ రెడ్డి హాజరయ్యారని చెప్పారు. ఇందులో మొదటి స్థానం సాధించిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని పేర్కొన్నారు. జిల్లా నుంచి 250 మంది క్రీడాకారులు హాజరరయ్యారని ఉస్మాన్ , సుభాష్ గోవర్ధన్‌లు కోచ్‌గా వ్యవహరించారని తెలిపారు. సబ్ జూనియర్, కేడెట్లు, జూనియర్స్, సీనియర్స్ విభాగంలో 32 బంగారు, 21 రజత, 24 కాంస్య పతకాలు సాధించారని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు.


ప్రతిభ చాటిన విద్యార్థులు

'జగనన్న సురక్ష'తో నిధులు దుర్వినియోగం

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న సురక్షతో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని ఆమ్ అద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా విమర్శించారు. సోమవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం నిధుల దుర్వినియోగం చేయడం తప్ప ఎలాంటి ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజా ధనాన్ని ఖర్చు చేసి ఇన్ని వ్యవస్థలను తెచ్చినప్పటికీ ఒక్క వ్యవస్థ కూడా ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నాయకుల జేబులు నింపడానికే వ్యవస్థలను ప్రవేశ పెట్టినట్లు ఆరోపించారు. ప్రజా సమస్యలు తీర్చలేని పరిస్థితిలో వైసిపి ప్రభుత్వం ఉందన్నారు. అధికారులు కూడా సమస్యల పట్ల స్పందించకుండా కాలక్షేపంలా విధులు నిర్వహిస్తున్నట్లు ఆరోపించారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. గ్రామంలో ఉన్న చిన్నపాటి సమస్యలను కూడా తీర్చలేని దుస్థితిలో అధికారులు ఉన్నారన్నారు. విలేకరుల సమావేశంలో ఆమ్అద్మీ పార్టీ మండల కన్వీనర్ గౌస్, సమీర్, సిరాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆప్ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా

వాలంటీర్‌కు నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి - ముద్దనూరు

మండలంలోని మాదన్నగారిపల్లె గ్రామంలో కొత్తగా ఎంపికైన వాలంటీర్ లక్ష్మీదేవికి స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సోమవారం నియామక పత్రం అందజేశారు. ఎంపిడిఒ సూర్య నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, సర్పంచు జయరాం నాయుడు నియామక పత్రాన్ని అందజేశారు.

ధారునాయక్‌కు అభినందనలు

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

రాష్ట్ర మైదాన ప్రాంత అధ్యక్షుడిగా ధారునాయక్ ఎంపిక కావడంతో రాష్ట్ర ఎస్‌టి సెల్ జమ్మలమడుగు నియోజకవర్గ అధ్యక్షుడు బుక్కె హనుమంతు నాయక్ అభినందనలు తెలిపారు. సోమవారం ధారునాయక్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం హనుమంతు నాయక్ మాట్లాడుతూ మైదాన ప్రాంత సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం సల్పుతూ మరెన్నో పదవులు అలంకరించి, వారి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. 2024 ఎన్నికల్లో టిడిపి గెలుపు కోసం మైదాన ప్రాంత ప్రజలను చైతన్యం చేస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ సిఎం చంద్రబాబు, లోకేష్‌కు, అచ్చెన్నాయుడుకు ధన్యవాదాలు తెలిపారు.



పుష్పగుచ్ఛం అందజేస్తున్న హనుమంతు నాయక్

వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..!

ప్రజాశక్తి - చక్రాయపేట

మండలంలోని పాపాఘ్ని నది తీరంలో సాగైన వరి పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ శాఖ అధికారి నవంత్‌బాబు సూచించారు. సోమవారం మండల పరిధిలోని మరెళ్ళ మడక, కుమార కాల్వ గ్రామాల్లో వరి మడిలో ఈనెల కింద భాగంలో నుంచి ఆకులు ఆకుపచ్చ రంగు నుండి పసుపు రంగులోకి మారుతున్నాయన్నారు. పొలంలో అక్కడక్కడ ఒక భాగమంతా ఈ మాదిరిగా అవుతున్నదని, రైతుల పొలాలు పరిశీలించి, వరి పైరుపై బాక్టీరియా ఆకు ఎండు తెగులు సమస్య ఉత్పన్నం అయ్యే సూచనలు ఉన్నాయని వివరించారు. తెగులు నివారణకు పొలంలో నీటిని తీసి బురద పదును మీద మ్యూరేట్ ఆఫ్ పొటాష్ 25 కిలోలను ఎకరానికి చొప్పున పైపాటుగా వేసుకొని 48 గంటల తర్వాత తేలికగా నీటిని అందించాలని సూచించారు. నత్రజని ఎరువును (యూరియా) అధికంగా వాడరాదని తెలిపారు. కార్యక్రమంలో మరెళ్లమడక ఆర్‌బికె ఇన్‌ఛార్జి అంజలి, రైతులు పాల్గొన్నారు.



వరి పంటను పరిశీలిస్తున్న ఎఒ నవంత్‌బాబు

జింకా విజయలక్ష్మికి పితృవియోగం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

పద్మశాలి కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి తండ్రి జింకా లక్షుమయ్య (86) ఆదివారం రాత్రి మృతి చెందారు. వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్నప్పటికీ కొంత కాలంగా ఆరోగ్యంగా ఉండేవారు. ఆదివానం ఉదయం టిఫిన్, మధ్యాహ్నం కూడా భోంచేశాక చలాకీగానే కనిపించారని కుటుంబ సభ్యులు తెలిపారు. రాత్రి కడుపు నొప్పిగా ఉందని చెప్పడంతో ప్రథమచికిత్స అందించారు. అనంతరం తుదిశ్వాస విడిచిపెట్టినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డితోపాటు పలువురు అభిమానులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.



జింకా లక్షుమయ్య (ఫైల్‌ఫొటో)



వెంకట సుబ్బమ్మను సన్మానిస్తున్న టిడిపి శ్రేణులు

చెముళ్లపల్లెలో రెండవ వార్డు మెంబర్ ఏకగ్రీవం

ప్రజాశక్తి - ఖాజీపేట

మండల పరిధిలోని చెముళ్లపల్లె రెండవ వార్డు మెంబర్ టిడిపి బలపరిచిన రెడ్యం వెంకట సుబ్బమ్మ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి ఏకగ్రీవ పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ టి.లక్ష్మిరెడ్డి మాట్లాడుతూ టిడిపి బలపరిచిన రెడ్యం వెంకటసుబ్బమ్మ ఏకగ్రీవం గా ఎన్నికవ్వడం సంతోషం గా ఉందన్నారు. రానున్న ఎన్నికల్లో టిడిపి తప్పక ఘనవిజయం సాధిస్తుందన్న ధీమాను ఆ పార్టీ శ్రేణులు వ్యక్తపరిచారు. అనంతరం వెంకటసుబ్బమ్మను ఘనంగా సన్మానించారు.

బాలరాజు కృష్ణంరాజు గొప్ప సేవాతత్పరుడు

ప్రజాశక్తి - రాజంపేట అర్బన్

తాళ్లపాక గ్రామాభివృద్ధికి విశేషంగా కృషిచేసిన డాక్టర్ బాలరాజు కృష్ణంరాజు గొప్ప సేవా తత్పరుడు అని ఎల్లటూరు శ్రీనివాసరాజు పేర్కొన్నారు. కృష్ణంరాజు 35వ వర్ధంతిని సోమవారం తాళ్లపాక గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరాజు మాట్లాడుతూ బాలరాజు కృష్ణంరాజు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి క్షత్రియ సేవా సమితి ప్రధాన కార్యదర్శి నడింపల్లి నానిరాజు, కలిదిండి రఘురామరాజు, డాక్టర్ సోమలరాజు బలరామరాజు, యర్రంరాజు రవీంద్రరాజు, కృష్ణమూర్తి, చింతలపల్లి నందివర్ధనరాజు, దాసరాజు శివరాజు, దొడ్డిపల్లె కరుణాకరరాజు, కార్యనిర్వహకులు గూడూరు శేషాద్రిరాజు, యర్రంరాజు సురేష్‌రాజు, బాలరాజు శ్రీనివాసరాజు, సూర పురాజు ప్రతాప రాజు, గూడూరు వీరాంజనేయరాజు, బాలరాజు నీలకంఠేశ్వర రాజు, టిడిపి పార్లమెంటరీ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ, సుభద్ర పాల్గొన్నారు.

మైనార్టీ సంక్షేమ అధికారిని కలిసిన కరీముల్లా

మదనపల్లె అర్బన్: జిల్లా నూతన మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ ఇమ్రాన్ ని జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ ఎస్.ఎ.కరీముల్లా సోమవారం నగరంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. వక్ఫ్ బోర్డు అభివృద్ధికి సహకరించాలని ఆయనని కోరడం జరిగిందని, ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని ఎస్.ఎ.కరిముల్లా తెలిపారు.

వరికి ఎర్ర తెగులు.. రైతులకు దిగాలు



అలిరెడ్డిపల్లెలో ఎర్ర తెగులుతో దెబ్బతిన్న వరిపంట

ప్రజాశక్తి - వేంపల్లె

ఆరుగాలం కష్టించి, పెట్టుబడి పెట్టి పైరు సాగు చేస్తే ఆ పైరుకు తెగులు ఆశించడంతో రైతులు దిగాలుపడుతున్నారు. పంట చేతికొచ్చి అప్పులే తీరుతాయనే ఆశతో రైతులు వరి పంటను సాగు చేశారు. ఎర్రతెగులుతో వరి పంట ఎర్రగా మారుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ ఆశలు ఆడియాశలయ్యాయని ఆందోళన చెందుతున్నారు. వరి పంట సాగు చేసి ఒక్కటిన్నర నెల అయిందని, ఎర్ర తెగులు ఆశించడంతో పంట ఎర్రగా మారి ఎండిపోతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఈ ఏడాది బియ్యానికి మంచి రేటు ఉండడంతో ఆదాయం వస్తుందని రైతులు ఆశించారు. మధ్యలోనే తెగులు సోకడంతో పూర్తిగా పంట దెబ్బతిందని రైతులు అంటున్నారు. మండలంలో పాపాఘ్ని నది తీరప్రాంతాలైన అలిరెడ్డిపల్లె, తూపల్లె, ఇడుపులపాయ, వీరన్నగట్టుపల్లె, కుమ్మరాంపల్లె, వేంపల్లె గ్రామ ప్రాంతాల్లో వరి పంటను దాదాపు 700 ఎకరాల్లో సాగు చేశారు. కొద్ది రోజుల్లో వరి పంట చేతికి వస్తాది అనే లోపు పలు రకాల తెగుళ్ల ఆశించాయి. రైతులు పంట చేతికి రాకుండా పోతుందనే ఆందోళనలో ఉన్నారు. ఎన్ని మందులు వాడినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. డబ్బు వృథానే తప్ప పంటను ఆశించిన తెగుళ్ల మాత్రం పోలేదని రైతులు చెబుతున్నారు. అలిరెడ్డిపల్లె, తూపల్లె గ్రామ పరిధిలో దాదాపు 200 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు. ఎక్కువగా గ్రామాల్లో వరి పంటనే ప్రధానమైన పంటగా తీసుకొని సాగు చేయడం జరుగుతుంది. వరి పంటను సాగు చేయాలంటే రూ.20 నుంచి రూ.25 వేల వరకు ఖర్చు అవుతుంది. అలిరెడ్డిపల్లెలో సర్పంచు గాలి నాగరాజు 3 ఎకరాల్లో వరి పంటను సాగు చేస్తే పూర్తిగా తెగుళ్ల సోకి పంట ఎర్రగా మారి పోయింది. లోమడ చంద్రారెడ్డి 3 ఎకరాలు, మహేశ్వరరెడ్డి ఎకరా, రాజా ఎకరా, డి.రమణారెడ్డి 2ఎకరాల్లో సాగు చేసిన వరి పంట తెగుళ్లతో పూర్తిగా దెబ్బతింది. తూపల్లె ప్రాంతంలో కూడా వరి పంటకు తెగుళ్ల సోకడంతో రైతులు లబోదిబోమంటున్నారు. వేలాది రూపాయలు ఖర్చు చేసి పంటను సాగు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు అంటున్నారు. పైర్లకు రోగాలు ఆశిస్తే ఏ మందులు వాడలో చెప్పే నాథుడులేడని రైతులు ఆరోపిస్తున్నారు. పంట చేతికొచ్చే వరకు రైతుకు నమ్మకంలేదని వాపోతున్నారు. పంట చేతికి రాక ముందే లక్షలాది రూపాయలు రైతులు నష్టపోయే పరిస్థితి నెలకొందని వాపోతున్నారు. బోర్లలో ఉన్న అరకొర నీటితోనే పంటలను సాగు చేస్తున్నప్పటికీ తెగుళ్ల బెడద ఎక్కువైందని అంటున్నారు. తెగుళ్లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

వరి సాగు చేసినా ప్రయోజనం లేదు



ఆదాయం బాగుంటుందని ఆశతో 3 ఎకరాల్లో వరి పంటను సాగు చేశాను. పంట సాగు చేసి ఒకటిన్నర నెల అయ్యింది. వరి పంటకు ఎకరాకు రూ.20వేలకు పైగా ఖర్చు చేశాను. పంటకు తెగుళ్ల సోకడంతో పూర్తిగా ఎర్రగా మారిపోయింది. ఎర్రదుమ్ము రోగం సోకడంతో మూడెకరాల్లో వరి దెబ్బతింది. లక్ష రూపాయలుపైగా నష్టం.

- గాలి నాగరాజు, రైతు, అలిరెడ్డిపల్లె.

18న రాష్ట్ర స్థాయి 'ఉక్కు' సదస్సు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

కడప ఉక్కు ఆంధ్రుల హక్కు నినాదంతో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ అధ్వర్యంలో ఈనెల 18న కడపలోని యుటిఎఫ్ భవన్‌లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహిస్తున్నామని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్‌రాజ్ పేర్కొన్నారు. స్థానిక డివైఎఫ్ఐ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కడప ఉక్కుపై కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వేసిందన్నారు. ఈ ప్రాంత యువత భవిష్యత్తు కడప ఉక్కు అన్నారు. కడప ఉక్కు ఆంధ్రుల హక్కుగా కడప వేదికగా డివైఎఫ్ఐ రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపట్టడం జరుగుతుందన్నారు. సదస్సుకు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న, ఉక్కు సాధన ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బి.నారాయణ, మాజీ డివైఎఫ్ఐ నాయకులు జి.చంద్రశేఖర్ హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, విద్యార్థులు ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో విజయ్, జగదీష్, లావణ్య, కళ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డేవిడ్‌రాజ్

గ్రీన్ అంబాసిడర్లకు అందని వేతనాలు

ప్రజాశక్తి - సింహాద్రిపురం

గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలు, చెత్తాచెదారం తొలగించే గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వీరికి స్వచ్ఛభారత్ మిషన్ నుంచి వేతనాలు చెల్లించేవారు. ప్రస్తుతం స్వచ్ఛభారత్ మిషన్ నుంచి కాకుండా పంచాయతీ పరిధిలోని సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిధిలోని 20 పంచాయతీల్లో 61 మంది గ్రీన్ అంబాసిడర్లు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి ప్రతినెల ఒకొక్కరికి రూ.6 వేలు చెల్లించాల్సి ఉంది. దాదాపు 4 నుంచి 9 నెలల కాలానికి సంబంధించి వేతనాలు అందక పోవడంతో వారు కుటుంబ పోషణ భారమైంది. గ్రామీణ ప్రాంతాల్లో మురుగు కాలువలను శుభ్రం చేసే తమకు సకాలంలో వేతనాలు చెల్లించకపోవడం ఏంటని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిధులున్న పంచాయతీల్లో మాత్రమే మార్చి చివరి నాటికి వేత నాలను చెల్లించారు. మరికొన్ని పంచాయతీల్లో నిధులు లేకపోవడంతో 9 నెలలు గడిచినా గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు అందడంలేదు. జనరల్ ఫండ్, 15వ ఆర్థిక సంఘం నిధులు సాధారణ పనులకే సరిపోక ఇబ్బందులు పడుతున్నామని కొందరు సర్పంచులు చెబుతున్నారు.



మురుగు కాలువలను శుభ్రం చేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు

వేతనాలు రాక ఇబ్బందులు పడుతున్నాం

ఐదు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి తమకు ప్రతినెలా వేతనాలు వచ్చేలా చూడాలని కోరుతున్నాం.

- తిరుపాలు, గ్రీన్ అంబాసిడర్, గురజాల

వేతనాలు చెల్లించని విషయం వాస్తవమే

పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలు చెల్లించని విషయం వాస్తవమే. ఇటీవల మొదటి ప్రాధాన్యతగా గ్రీన్ అంబాసిడర్లకు వేతనాలను చెల్లించాలని పంచాయతీలకు తెలియజేశాం.

- పద్మనాభరెడ్డి, ఇఒపిఆర్‌డి, సింహాద్రిపురం

హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష

రూ.2.50 లక్షల జరిమానా - తొమ్మిదేళ్ల క్రితం ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలో ఘటన



పోలు ఆనందకుమార్‌తో పోలీసులు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

తొమ్మిదేళ్ల క్రితం ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలో పిడిబాకుతో గొంతు కోసి హత్య చేసిన కేసులో నేర నిర్ధారణ కావడంతో ముద్దాయి పోలు ఆనందకుమార్ (34)కు యావజ్జీవ కారాగార శిక్షతోపాటు రూ.2 లక్షల 50 వేలు జరిమానా విధిస్తూ సోమవారం ప్రొద్దుటూరులోని రెండవ అదనపు జిల్లా కోర్టు జడ్జి జి.ఎస్.రమేష్‌కుమార్ తీర్పు ఇచ్చారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ పరిధిలోని వసంతపేటలో నివాసం ఉంటున్న మృతురాలు జలదుర్గం మీనాక్షమ్మ (65)ను పిడిబాకుతో పొడిచి రెండు చేతులు, ఎడమ చెంపపై రక్త గాయాలు చేసి.. ఒంటిపై ఉన్న బంగారు చైను, బీరువా తాళాలు తీసుకొని అందులోని వెండి వస్తువులు దొంగిలించుకుపోయాడు. మిట్టమడి వీధికి చెందిన ముద్దాయి పోలు ఆనందకుమార్ సమీపంలోని గాంధీపార్కులోని లైబ్రరీలో అటెండర్‌గా పనిచేసేవాడు. ఈ నేపథ్యంలో హతురాలి ఇంటికి వెళ్లి కరెంటు పనులు చేస్తూ పరిచయం పెంచుకున్నాడు. తనకు వచ్చే జీతం సరిపోక ఏదైనా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో హతురాలిని చంపి బంగారు, వెండి దొంగిలించాడు. ప్రొద్దుటూరు అడిషనల్ ఎస్పి ప్రేరణకుమార్ పర్యవేక్షణలో వన్‌టౌన్ సీఐ కె.రాజారెడ్డి, కోర్టు మానిటరింగ్ సిబ్బంది ఎ.నాగరాజు, కె.బ్రహ్మయ్య సాక్షులను కోర్టులో హాజరు పరిచారు. ప్రాసిక్యూషన్ తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాంప్రసాద్‌రెడ్డి వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలతో ముద్దాయికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పి కెకెఎన్ అన్బురాజన్ అభినందించారు.

'అవినీతి ప్రభుత్వాలను సాగనంపుదాం'

- పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి

ప్రజాశక్తి-పుల్లంపేట

కేంద్రంలో, రాష్ట్రంలో అవినీతిలో కూరకపోయిన బిజెపి, వైసిపి ప్రభుత్వాలను సాగనంపి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్‌ఛార్జి తులసిరెడ్డి కోరారు. రైల్వే కోడూరు అసెంబ్లీ సమన్వయ కమిటీ సమావేశానికి వచ్చిన తులసిరెడ్డిని రాష్ట్ర ఎస్‌సి కన్వీనర్ శాంతయ్య, రైల్వే కోడూరు అసెంబ్లీ ఇన్‌ఛార్జి గోసాల దేవిలు సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు 2024 సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్‌గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని జోష్యం చెప్పారు. ప్రతి పేదవారు నివసించాలన్న, సంతోషంగా బ్రతకాలన్నా మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు వెంకటేశ్వర స్వామిగుడి దగ్గర నుంచి ర్యాలీగా బయల్దేరి సిద్దేశ్వర ఫంక్షన్ హాల్‌లో సమావేశానికి హాజరయ్యారు. కార్యక్రమంలో నాయకులు అల్లాబకాష్, సమన్వయ కమిటీ నాయకులు సయ్యద్‌తౌసెఫ్, కళావతి, రమణ, తారక్, పుల్లంపేట మండల అధ్యక్షుడు సిగమాల రమేష్, రత్నాకర్ రెడ్డి, జిల్లా మీడియా చైర్మెన్ సురేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు చెన్నంకృష్ణ, రవి, శివలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

ప్రజాశక్తి - దువ్వూరు

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల ప్రత్యేకాధికారి ఓబులేసు నందన్, తహశీల్దార్ రమాకుమారి, ఎంపిడిఒ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నా భూమి-నాదేశం కార్య క్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటితే మన ముందు తరాలకు చల్లటి వాతావరణం, మంచి పర్యావరణం ఇవ్వగలమన్నారు. అనంతరం స్పందన కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



రెవెన్యూ కార్యాలయంలో మొక్కలు నాటుతున్న అధికారులు

ఎర్రగుంట్ల : పట్టణ పరిధిలోని 14వ కౌన్సిల్ వారు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (మెయిన్ స్కూల్)లో సోమవారం ప్రధానోపాధ్యాయులు సుబ్బిరెడ్డి ఆధ్వర్యంలో 'మనభూమి-మన దేశం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ శివప్రసాద్ మాట్లాడుతూ మనం ఎన్ని త్యాగాలు చేసినా మాతృభూమి రుణం తీర్చుకోలేనిదన్నారు. ఎందరో త్యాగధనుల ఫలితమే దేశ స్వాతంత్ర్యమన్నారు. ప్రతి ఒక్కరూ దేశం మట్టికి ఏదో విధంగా సేవ చేయా లని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు కుండీలలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో ప్రభుత్వ బాలురు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులురెడ్డి పాల్గొన్నారు.



కుండీలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పిఎం స్వనిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఎర్రగుంట్ల నగర పంచాయతీ పరిధిలో 'నా మట్టి-నా దేశం' కార్యక్రమంలో భాగంగా అమరవీరులు, వారి త్యాగ ఫలాల గురించి కమిషనర్ జగన్నాథ్ మాట్లాడారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన ఆర్మీ జవాన్లు భాస్కర్, శివరెడ్డయ్య, శిఖామణిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. తర్వాత శిలాఫలక ఆవిష్కరణ, జెండా వందనం, వీరులకు వందనం, ప్రతిజ్ఞ, మొక్కలు నాటడం, మట్టి కలశం ఏర్పాటు చేశారు. అనంతరం వీధి విక్రయి దారులకు పిఎం స్వనిధి రుణమేళలో భాగంగా రూ.18,30,000 మెగా చెక్కును మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, కమిషనర్ పగడాల జగన్నాథ్ అంద జేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ ఎరికల్‌రెడ్డి, వైసిపి నాయకులు శ్రీధర్‌రెడ్డి, ప్రశాంత్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ నాగిరెడ్డి, స్టేట్ బ్యాంక్ మేనేజర్ నరేంద్ర, మెప్మా టిఎంసి నాగేంద్ర, సిఒలు వసంత్, ప్రజ్యోత్, ఆర్‌పిలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.




ఆర్‌పిలకు చెక్కును అందజేస్తున్న కమిషనర్, చైర్మన్

డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ముందస్తు స్వాతంత్ర్య వేడుకలు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

స్థానిక గీతాంజలి హైస్కూల్‌లో 77వ స్వాతంత్రం దినోత్సవం ముందస్తు వేడుకలు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం డేవిడ్‌రాజ్, ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76ఏళ్లు అవుతున్నా ఇంకా మహిళలపై దాడులు, అత్యాచారాలు జరుగు తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని రూపుమాపాలని కోరారు. భారతదేశంలో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శివరామిరెడ్డి, షరీఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



ఇండియా ఆకారంలో ఏర్పడిన విద్యార్థులు

ముద్దనూరు : భారత దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఇండియా ఆకారంలో ఏర్పడి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మాధవ రెడ్డి, ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

విజ్‌డమ్ స్కూల్‌లో..

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

మండలంలోని గాంధీనగర్ సమీపంలో గల విజ్‌డమ్ సిబిఎస్ఇ స్కూల్ కరెస్పాండెంట్ డాక్టర్ టి.ప్రదీప్ ఆధ్వర్యంలో ముందస్తు స్వాతంత్ర దినోత్సవ వేడు కలను ఘనంగా నిర్వహిం చారు. 600 అడుగుల జాతీయ పతాకం సిద్ధం చేసి విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో అడ్మిన్ టి.మదన్‌మోహన్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - పుల్లంపేట

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపేటలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరిం చుకొని ఎపిజిబి ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.కృష్ణమూర్తి, ఎపిజిబి మేనేజర్ ఎం.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి పోటీ తత్వ పరీక్షలు నిర్వహించి బహుమతులు, ప్రదానం చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. బాగా చదువుకొని ఉత్తర భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత విద్యను అభ్యసించి దేశఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని పిలుపనిచ్చారు. గెలుపొందిన విజేతలకు ఎంఇఒలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఎడివిటి ఫీచర్ - కడప
43వ వార్షికోత్సవ
ప్రత్యేక సంచిక
మంగళవారం 15-8-2023

ప్రజలతో ప్రజాశక్తి



'ప్రతి అక్షరం ప్రజల పక్షం' అంటూ ప్రజాశక్తి దినపత్రిక 43వ వసంతంలోకి ప్రవేశించింది. 1981 ఆగస్టు ఒకటో తేదీన ప్రజాశక్తి దినపత్రికగా వెలువడింది. 1980వ దశకంలో తెలుగునాట సాగిన అఖిలపక్ష రైతు ఉద్యమం, తదనంతరం ఎగసిన కాంగ్రెస్ వ్యతిరేక వెల్లువకు ఆలంబనగా నిలిచింది. 90వ దశకంలో దేశవ్యాప్తంగా వచ్చిన నయా ఉదారవాద విధానాలు, వాటితోపాటే రాష్ట్రంలో ప్రపంచబ్యాంకు సంస్కరణలతో ప్రజలకు కలుగుతున్న నష్టాన్ని, రానున్న ప్రమాదాల గురించి వివరించింది. వినాశకర విధానాలకు వ్యతిరేకంగా పోరాడే కార్మిక, కర్షకులకు, విస్తార ప్రజా సమూహాలకు మద్దతుగా నిలిచింది. 2000 దశకంలో పాలకులు బషీర్‌బాగ్‌లో, ముదిగొండలో తూటాల వర్షం కురిపించి నిండు ప్రాణాలను బలిగొన్నా, ఆ ఉద్యమాలన్నింటిలోనూ ప్రచారాందోళన సాధనంగా ప్రజాశక్తి తనవంతు పాత్ర పోషించింది.

దేశంలో నయా ఉదారవాద విధానాలకు తోడు మతతత్వ శక్తులూ పెరిగాయి. ఐక్యంగా ఉన్న ప్రజల మధ్య విద్వేష సృష్టికి మతోన్మాదులు అయోధ్య మొదలు వారణాసి, మధుర వరకు అనేక వివాదాలను లేవనెత్తి రావణకాష్టాన్ని రగిలిస్తున్నారు. కార్పొరేట్ మతతత్వ కూటమి పాలనలో ప్రజాస్వామ్యం, స్వావలంబన, లౌకికతత్వం, సామాజిక న్యాయం హరించి వేయబడుతున్నాయి. రాజ్యాంగానికి (మిగతా...2లో)



గడప గడపలో అభివృద్ధి

- రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి పనులు
- డిసెంబర్‌లో ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ పనులు
- ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు రహదారుల విస్తరణ
- కడపలో పారిశ్రామిక విప్లవం తథ్యం
- బ్రహ్మసాగర్ నుంచి తాగునీరు
- స్పోర్ట్స్‌హబ్‌గా తీర్చిదిద్దుతాం

డిప్యూటీ సిఎం ఎస్.బి. అంజాద్‌బాషా

కడప గడపలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. వ్యవసాయ రంగం నుంచి పారిశ్రామిక రంగాల వరకు ఆశించిన మేర పురోగతి కనిపిస్తోంది. కడపలో సుమారు రూ.రెండు వేల కోట్లతో అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయి. మొదటగా ట్రాఫిక్ సమస్య క్రమబద్ధీకరణలో భాగంగా రహదారుల విస్తరణ దగ్గర నుంచి కార్పొరేషన్‌లో అత్యాధునిక ఎస్‌టిపి ఏర్పాటు, బుగ్గవంక సుందరీకరణ పనులు, దేవునికడప, పుట్లంపల్లి చెరువులు అభివృద్ధి కళను సంతరించుకున్నాయి. కడపలో డిసెంబర్ నాటికి జిజి హెచ్ సూపర్‌స్పెషాలిటీ సేవల మొదలుకుని కొప్పర్తిలో డిక్సన్ పరిశ్రమల ఉత్పత్తులు, గోపవరంలో ప్లైవుడ్ పరిశ్రమ ఉత్పత్తులు, ఆర్కిటెక్చర్ యూనివర్శిటీ శంకుస్థాపన వరకు అభివృద్ధి పనులు చేపట్టిన సంగతి తెలిసిందే. కడప నగర తాగునీటి, కొప్పర్తి పారిశ్రామిక నీటి అవసరాలను అధిగమించడానికి బ్రహ్మసాగర్ నుంచి తాగునీటి సరఫరా చేయడానికి జీవో జారీ చేయించామని, ఫలితంగా గ(క)డప గడపలో తాగునీరు పుష్కలంగా లభించనుం దని పేర్కొంటున్న డిప్యూటీసిఎం ఎస్.బి.అంజాద్‌బాషాతో ప్రజాశక్తి ముఖాముఖి..

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

2లో

ప్రజలతో ప్రజాశక్తి

(మొదటి పేజీ తరువాయి)

ముప్పు ఏర్పడింది. నిరంకుశ ధోరణులు ప్రబలుతున్నాయి. అటవీ హక్కులకు పాలకులు తూట్లు పొడుస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు, దేశానికి తీవ్ర హాని కలిగించే పరిణామాలన్నింటిపైనా పాఠకులకు ముందస్తు సమాచారాన్ని అందించడంలో ప్రజాశక్తి ముందుంది. దేశ సమైక్యత, సమగ్రత పరిరక్షణకు, ప్రజల ఐక్యతను కాపాడడం కోసం అన్ని సందర్భాల్లోనూ నికరంగా నిలిచింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాలను విచ్ఛిన్నం చేయరాదన్న సూత్రబద్ధ వైఖరికి కట్టుబడిన ప్రజాశక్తి, ఆంధ్రప్రదేశ్ విభజనను వ్యతిరేకించి సమైక్యత కోసం నిలబడింది. అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు కూడబలుక్కొని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ముక్కలు చేశాయి. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి ప్యాకేజీ, కడప ఉక్కు, విశాఖ రైల్వేజోన్... ఇలా ఎన్నో హామీలిచ్చినా అవి నీటి మీద రాతలుగా మారాయి. ఈ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న కేంద్ర పాలకులను దోషులుగా నిలపడంలోనూ, రాష్ట్రంలోని పాలక, ప్రధాన ప్రతిపక్ష పార్టీల అవకాశవాద వైఖరిని ఎండగట్టే విషయంలోనూ ప్రజాశక్తి ముక్కుసూటిగా వ్యవహరిస్తోంది. విద్యుత్ ఛార్జీలను పెంచితే అది 1999లో గానీ, 2022లో గానీ పాలకుల విధానాలను, సంస్కరణల పేరిట సాగుతున్న దోపిడీని ప్రజలకు వివరించింది. ఇటీవల చెత్త పన్ను, ఆస్తి పన్ను పేరిట వేస్తున్న భారాలను ప్రతిఘటించడానికి జనానికి సమాచారాన్ని ఇవ్వడంలో ముందుంది. తరగతుల విలీనం పేరిట విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలు, వాటి పర్యవసానాలను ప్రజల ముందుంచింది. తమ హక్కుల సాధనకు ఉద్యమించే ఉద్యోగ, ఉపాధ్యాయులు, చిరువ్యాపారులు, మహిళలు, విద్యార్థి, యువజనలకు బాసటగా నిలుస్తోంది.

భారత స్వాతంత్ర్యానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఉత్సవాలు జరుగుతున్నాయి. మహనీయుల త్యాగాలతో, ప్రజల పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్యానికి కార్పొరేట్, మతతత్వ శక్తుల మూలంగా ముప్పు ఏర్పడింది. మహత్తర స్వాతంత్ర్య పోరాటంలోనూ ప్రజాశక్తి పాలుపంచుకుంది. 1942లోనే పత్రిక ప్రారంభమైనా పాలకులు నిషేధం విధించడంతో నిలిచిపోయింది. తిరిగి 1968లో వారపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటో తేదీ నుంచి దినపత్రికగా దినదినాభివృద్ధి చెందుతూ ప్రస్తుతం ఎనిమిది కేంద్రాల నుంచి వెలువడుతోంది.

భరతమాత ముద్దుబిడ్డ పుచ్చలపల్లి సుందరయ్య చొరవతో పత్రిక స్థాపన, వ్యవస్థాపక సంపాదకునిగా మోటూరు హనుమంతరావు వేసిన పునాది, పత్రికను విస్తరింపజేయడంలో ఎనలేని కృషి సల్పిన కొరటాల సత్యనారాయణ వంటి మహామహులు, వారి సహచరులు చూపిన మహత్తర మార్గంలోనే ప్రజాశక్తి నడుస్తోంది. పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషుల విశేష ఆదరణ వల్లనే కోవిడ్ విపత్తుతో సహా అనేక ఒడిదుడుకులను అధిగమిస్తూ ఈ ప్రస్థానం అప్రతిహతంగా సాగుతోంది. మున్ముందు ఇంతకన్నా మిన్నగా ఆదరించి, ఆశీర్వదించాలని మనవి చేస్తున్నాం.

(బి.తులసీదాసు)

గడప గడపలో అభివృద్ధి

కార్పొరేషన్ అభివృద్ధి తీరుతెన్నుల్ని వివరించండి?

75 ఏళ్ల కడప నగర చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి పరుగులు పెడుతోంది. సుమారుగా రూ.రెండు వేల కోట్లతో కూడిన అభివృద్ధి పనులు పట్టాలెక్కనున్నాయి. ఇందులో కొన్ని అమలు దశల్లో ఉన్నాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కడపలో రిమ్స్‌ను నిర్మించారు. ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి సుమారు రూ.379 కోట్లతో రిమ్స్‌ను సూపర్‌స్పెషాలిటీగా అప్‌గ్రేడ్ చేయడం దగ్గర నుంచి కేన్సర్‌కేర్, సైక్రియాటిక్, మెటర్నిటీ బ్లాక్‌లతోపాటు మరోబ్లాక్ నిర్మాణాలను డిసెంబర్ నాటికి పూర్తి చేయనున్నారు. రాబోయే డిసెంబర్‌లో ఆర్కిటెక్చర్ యూని వర్శిటీకి శంకుస్థాపన చేయనున్నారు. కొప్పర్తి పారిశ్రామికవాడలో 500 ఎకరాలను అభివృద్ధి చేసి పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిం చుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నాం. ఇటీవల ముఖ్యమంత్రి రూ.12 కోట్లతో రాజీవ్‌మార్గ్, పార్కులను ప్రారంభించిన సంగతి తెలిసిందే.

ట్రాఫిక్ క్రమద్దీకరణ ప్రణాళికల గురించి తెలపండి?

ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. ఆరు రహదారుల విస్తరణకు ప్రణాళికల్ని రచించడమైంది. మహవీర్ సర్కిల్ నుంచి రిమ్స్ రహదారి, రైల్వేస్టేషన్ రహదారి విస్తరణ పనుల్ని పూర్తి చేశాం. మిగిలిన నాలుగింట్లో అంబేద్కర్ సర్కిల్ నుంచి వై జంక్షన్, పొట్టి శ్రీరాముల సర్కిల్ నుంచి అన్నమయ్య సర్కిల్, శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్ నుంచి దేవుని కడప, మాసాపేట సర్కిల్ నుంచి రింగ్ రోడ్డు విస్తరణ పనులు వేగంగా ముందుకెళ్తున్న సంగతి తెలిసిందే.

నగర ముంపు నివారణ చర్యలేమిటి?

ప్రతి ఏటా వర్షాకాలంలో కడప నగరంలోని లోతట్టు ప్రాంతాలన్నీ ముంపునకు గురవుతోంది.. వరద నీటి ముంపు నివారణకు ఉద్దేశించి నగరంలో రూ.70 కోట్ల వ్యయంతో నాలుగు స్ట్రోమ్‌వాటర్ డ్రెయిన్ల ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేశాం. ఆనతికాలంలోనే వరద నీటి ముంపు నుంచి విముక్తి లభించే అవకాశం ఉంది. ఇప్పటికే తాత్కాలిక చర్యల కారణంగా వరద నీరు నిల్వ లేకుండా చేయడంలో కొంతమేర సఫలీకృతం కావడమైంది.

బుగ్గవంక సుందరీకరణ సాకారమెప్పుడో?

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ మరణం తర్వాత బుగ్గవంక సుందరీకరణ పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వైసిపి అధికారంలోకి రావడంతో



రూ.55 కోట్లతో టెండర్లు పిలిచి పనులు పట్టాలెక్కించడమైంది. 90 శాతం పనుల్ని సైతం పూర్తి చేశాం. బుగ్గవంకను ప్లాంటేషన్, బ్యూ టిఫికేషన్ ఆఫ్ మోడల్ ప్రకారం సుందరీకరణగా తీర్చిదిద్దుతాం. కడప నగరాన్ని ముంపు ప్రమాదం నుంచి గట్టెంచడానికి అవ సరమైన చర్యలు తీసుకోవడమైంది.

దేవునికడప, పుట్లంపల్లి చెరువు పనుల పురోగతి ఎలా ఉంది?

దేవునికడప చెరువును ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి పరచడానికి అవసరమైన చర్యలు తీసుకున్నాం. టెండర్లు పిలిచి ఎర్త్‌వర్క్ పనులు చేపట్టాం. పుట్లంపల్లి చెరువును అభివృద్ధికి టెండర్లు పిలిచి పనులు చేపట్టాం. చెరువులను మరింత అభివృద్ధి చేసేందుకు అదనపు నిధుల మంజూరు చేయాలనే ఆలోచన చేస్తున్నాం.

దాహార్తి నివారణ చర్యలేమిటి?

కడప కార్పొరేషన్ దాహార్తిని తీర్చడానికి ఉద్దేశించి బ్రహ్మసాగర్ రిజర్వాయర్ నుంచి 1.5 టిఎంసి నీటి సరఫరా నిమిత్తం జీవో జారీ చేయడమైంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.570 కోట్లతో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేశారు.. అమృత్ పథకం కింద నగరంలో 134 ఎల్ఎస్ఆర్‌ల నిర్మాణం, రూ.350 కోట్లతో పాత పైప్ లైన్ రీప్లేస్‌మెంట్ నిమిత్తం చేయనున్నాం. ఫలితంగా గడప గడపకూ తాగునీటి భరోసా లభించనుంది.

స్పోర్ట్‌కాంప్లెక్స్ ఏర్పాటుపై మీరేమంటారు?

రూ.ఐదు కోట్ల వ్యయంతో మున్సిపల్ స్టేడియంలో మౌలిక వసతులు కల్పించనున్నాం. ఇండోర్ స్టేడియంలో జిమ్ ఏర్పాటు, స్కేటింగ్ జిమ్ ఆధునికీకరణ చేస్తాం. మరో రూ. ఐదు కోట్ల వ్యయంతో హాకీ ఆస్ట్రోటిక్స్ ఏర్పాటు చేయడంపై దృష్టి సారించాం.

మౌలిక వసతుల కల్పనపై మాట్లాడండి?

కార్పొరేషన్ పరిధిలో రూ.55 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులకు టెండర్లు పిలిచాం. మిగిలిన జోన్లలో డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నాం. రూ.36 కోట్లతో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎస్‌టిపి ప్లాంట్ ఏర్పాటు చేయనున్నాం. రూ.150 కోట్లతో మౌలిక వసతులను కల్పించనున్నాం. సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపడుతున్నాం.

ప్రజారోగ్య పరిరక్షణ గురించి చెప్పండి?

కార్పొరేషన్‌లో 10 యుహెచ్‌సిలను ఏర్పాటు చేశాం. రూ.కోటితో ఒక్కో యుహెచ్‌సి భవనాన్ని నిర్మించాం. యుహెచ్‌సిలోనే టెస్టింగ్‌ల్యాబ్ సదుపాయాన్నీ ఏర్పాటు చేశాం. వైద్యుడు సహా 14 మంది పారామెడికల్స్‌ను కేటాయించడమైంది. కడప నగరంలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేయడమైంది.

హజ్‌హౌస్ ఎప్పుడు అందుబాటులోకి రానుంది?

రూ.10 కోట్లతో హజ్‌హౌస్ బ్యాలెన్స్ పనుల నిర్మాణ పనులకు ప్రతిపాదనలు పంపించాం. జీవోను జారీ చేశాం. మిగిలిపోయిన 30 శాతం పనుల్ని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలనే సంకల్పంతో ముందుకెళ్తున్నాం.

కడప విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం

- విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతి రంగాల్లో శిక్షణ
- పోటీకి అనుగుణంగా ఆధునిక టెక్నాలజీతో బోధన
- ఉన్న స్థాయికి తమ విద్యార్థులు చేరుకోవడం గర్వంగా ఉంది
- సాయిబాబా విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎం.వి.సాయిసుధీర్ కుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - కడప అర్బన్

నగరంలో ఉన్న పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమ విద్యాభోధన అందించాలనే లక్ష్యంతో 1991 సంవత్సరంలో అక్కాయపల్లెలో తమ తండ్రి ఎం.వి. రామచంద్రారెడ్డి సాయిబాబా హైస్కూల్‌ను తెలుగు మీడియంలో ప్రారంభించారని విద్యా సంస్థల వైస్ చైర్మన్ ఎం.వి.సాయి సుధీర్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యాభివృద్ధే లక్ష్యంగా పని చేసే విద్యాసంస్థల చైర్మన్ ఎం.వి.రామచంద్రారెడ్డి కృషి ఫలితంగా తమ విద్యాసంస్థలు అంచలంచెలుగా అభివృద్ధి చెందుతూ ఇంగ్లీష్ మీడియం కూడా ప్రారంభించారని తెలిపారు. విద్యా రంగంలో అపార అనుభవం వచ్చిన తరువాత యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండే కోర్సులో ప్రవేశ పెట్టాలనే లక్ష్యంతో నర్సింగ్ కళాశాల, బి.ఇడి కళాశాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఫలితంగా సాయిబాబా విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయని పేర్కొన్నారు. 33 సంవత్సరాల నుంచి కొనసాగుతున్న విద్యాబోధనలో ఎంతో మంది విద్యార్థులు డాక్టర్లు,ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, సాఫ్ట్‌వేర్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, నర్సులు ఇలా అన్నిరంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. దేశ, విదేశాల్లో కూడా తమ విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉండడం గర్వంగా ఉందన్నారు. విద్యారంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులకు అనుగుణంగా తమ విద్యా బోధనలో కూడా ఆధునిక టెక్నాలజీని తీసుకువచ్చామని తెలిపారు. పదవతగతి చదువుతున్న విద్యార్థుల బోధనకు అన్ని సబ్జెక్టుల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచామన్నారు. ఐఐటి ఫ్యాకల్టీ తమ వద్ద ఉందని పేర్కొన్నారు. సిబిఎస్ఇ ప్యాట్రన్, ఎన్ఇపి ప్రకారం బోధన కొనసాగిస్తున్నామని తెలిపారు. తరగతి గదుల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేశామని చెప్పారు. ఆడియో, వీడియో ద్వారా పాఠాలు చెబుతున్నామని పేర్కొన్నారు. విద్యార్థులు ఎంత వరకు అర్థం చేసుకుంటున్నారో అన్న విషయం కూడా వెనువెంటనే తెలిసిపోతుందని చెప్పారు. కడప విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించగలరు అని నిరూపించడమే తమ బోధన లక్ష్యమన్నారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడూ నూతన విధానాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. తాను 2019లో వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలనే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు. విద్యార్థులకు బట్టిపట్టే విద్య కాదు అర్థం చేసుకుని చదవాలని వారి కోసం సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్, రోబోటిక్ ల్యాబ్ అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. సైన్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ ల్యాబ్‌లు సపరేట్‌గా ఉన్నాయన్నారు. దీని వల్ల విద్యార్థులు విద్యను అర్థం చేసుకుంటూ ముందుకు వెళతారని పేర్కొన్నారు. కేవలం టాప్ మార్కులు మాత్రమే ఉంటే సరిపోదని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే అన్నిరంగాల్లో చురుకుగా ఉండాలని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యాక్రమాల్లో భాగస్వాములు కావాలని అవసరమై పిఇటి, డ్యాన్ టీచర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్య బోధన కొనసాగుతూనే వీటిని కూడా విద్యార్థులు నేర్చుకునేలా తమ ప్రణాళిక ఉందన్నారు. విద్యార్థులు ఏ రంగాల్లో ఆసక్తి చూపుతున్నాడో గుర్తించి అటువైపే ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. విద్యతో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా చేశామని తెలిపారు. పరీక్షల సమయానికి టాప్ విద్యార్థులతో సమానంగా రాణించే స్థాయికి విద్యలో వెనుకబడిన విద్యార్థులు కూడా వస్తారని చెప్పారు. కరాటేల్లో తమ విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించిన సందర్భాలు చాలా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామా, లేదా అన్నదే ముఖ్యమన్నారు. తాము విద్యారంగల్లో అందిస్తున్న సేవలు అత్యుత్తమంగా ఉన్నాయి కాబట్టే 33 సంవత్సరాలుగా విద్యార్థులు, వారి తల్లిదండ్రుల మన్ననలు పొందుతున్నామని పేర్కొన్నారు. తాము విద్యాభివృద్ధి చేసుకున్న కృషి ఎంతో ఉందన్నారు. విద్యా సంస్థల మధ్య పోటీకాదు..నాణ్యత ముఖ్యమని చెప్పారు. కడప విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలన్నదే తమ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే ముందుకు వెళ తున్నామన్నారు.

ప్రజాశక్తి పర్యాయపదం మోటూరు హనుమంతరావు



తెలకపల్లి రవి

మోటూరు హనుమంతరావు విప్లవ జీవితంలో విలక్షణ వ్యక్తిత్వాంశాలూ మదిలో మెదులుతాయి. ప్రజాశక్తి స్థాపన, పరిరక్షణ, నిర్వహణ, విస్తరణ అన్నింటితో ఆయనది అవినాభావ సంబంధం. ఆయన ప్రజాశక్తికి పర్యాయపదం. అక్షరాలను ఆయుధంగా చేసుకున్నారు. సమాజంలోని సమస్యల పొట్టచీల్చి ప్రజాకోణాన్ని ఆవిష్కరించారు. సంపాదకుడుగానూ సారథిగానూ సుదీర్ఘకాలంపాటు ఆయన ఈ పత్రికకు ఆద్యుడూ బాధ్యుడూ కూడా.

1917లో గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా వెల్లటూరులో పేద రైతు కుటుంబంలో పుట్టిన ఎంహెచ్ పాఠశాల దశలోనే స్వాతం త్ర్యోద్యమ స్ఫూర్తిని అందిపు చ్చుకున్నారు. 1930 నుంచే రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనడం ప్రారంభించారు. విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్రధారి. 1943లోనే గుంటూరు జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి అయ్యారు. రాష్ట్రంలోనూ దేశంలోనూ కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేక స్థానం ఆక్రమించిన ఆ ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్రధారి అయ్యారు. కొరటాల సత్యనారాయణతో సహా ఎందరికో పార్టీ సభ్యత్వం ఇచ్చారు. కళా సాహిత్యాల పట్ల ప్రత్యేకాసక్తి గల ఎంహెచ్ ప్రజానాట్యమండలికి మార్గదర్శకుడుగా ప్రజా కళా సృజనకు దోహద పడ్డారు. శ్రీశ్రీ మొదలుకొని నిన్నమొన్నటి యువ రచయితల వరకూ ఎందరితోనో ఆయనకు అనుబంధముంది. జమున మొదలుకొని శారద వరకూ గుమ్మడి నుంచి మాదాల రంగారావు వరకూ భిన్నతరాల నటీనటులు ఆయనకు సుపరిచితులే. వాస్తవానికి ఆయనలో ఆఖరి వరకూ కనిపించని కళాకారుడుండేవాడు. దిగంబర కవిత్వం నిరసన పేరుతో సభ్యతా ప్రమాణాలను కూడా తోసిపుచ్చే కసిత్వంగా తయారై తర్వాత విరసంలోకి పయనం కట్టినప్పుడు జరిగిన చర్చలో ఆయన పాత్ర చాలా కీలకమైంది. సాహిత్యోద్యమంపై మార్క్సిస్టు అవగాహన పేరుతో ఆయన రాసిన పుస్తకం చాలా విలువైంది.

1948లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడుగా ఎన్నికైన ఎంహెచ్ అనేక కీలకమైన తీర్మానాలూ, నివేదికలూ, పత్రాల రూపకల్పనలో ముఖ్య పాత్రవహించారు. నిర్బంధాల, నిషేధాల మధ్య రహస్యంగా పనిచేస్తూ వీర తెలంగాణా సాయుధ పోరాటానికి సహాయ మందించారు.అప్పటి ప్రజాశక్తి పత్రిక ప్రభుత్వ దాడిలో ధ్వంసమైన తర్వాత 'జనత' పత్రిక తీసుకురావడానికి తొలి సన్నాహాలు చేశారు. ఇంతలోనే 1949 మేలో అరెస్టయ్యారు. నరక కూపాలుగా రాక్షసత్వ కేంద్రాలుగా వున్న నాటి జైళ్లలో కూడా వీరోచిత పోరాటాలలో పాల్గొని అమరులైన వారి సరసనే ఆయనా వున్నారు. 1952లో విడుదలైన వెంటనే రేపల్లె నియోజక వర్గం నుంచి ఉమ్మడి మద్రాసు రాష్ట్ర శాసనసభకు పోటీ చేసి అప్పటి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్ర మౌళిపై విజయం సాధించారు. విశాలాంధ్ర కోసం అనేక కరపత్రాలు, పుస్తకాలు రాశారు. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత శాసనసభలో ఉప నాయకులుగానూ బాధ్యతలు నిర్వహించారు. అప్పట్లో హోరాహోరీగా జరిగిన ఎన్నికల పోరాటంలోనూ, తర్వాత కూడా పార్టీ ప్రచారానికి శక్తివంతమైన ప్రచారాయుధాలందించారు. సమైక్య రాష్ట్ర సాధనకై పోరాడుతున్న నాటి సందర్భానికి తగినట్టు 'విశాలాంధ్ర' పత్రికను ప్రారంభించగా 1953 జూన్‌లో ఆయన సంపాదకుడుగా ఎన్నికయ్యారు. నాటి నుంచి అర్థశతాబ్ది పాటు వెలువడిన పార్టీ పత్రికలన్నింటిలోనూ ఆయన ప్రత్యక్ష పాత్ర వుంది. కారాగారంలో వున్నా రహస్య జీవితంలో వున్నా శాసనసభ్యునిగా వున్నా పార్టీ కార్యదర్శిగా వున్నా విశాలాంధ్ర, జనశక్తి, ప్రజాశక్తి దిన, వార పత్రికలన్నింటికీ ఆయన జీవనాడి అయ్యారు. రాజకీయ విధానాన్ని సూటిగా వివరించడంలోనూ, కమ్యూనిస్టులపై దుష్ప్రచారాలను శక్తివంతంగా తిప్పికొట్టడంలోనూ ఆయనది ఒక గొప్ప వరవడి.

యాభయ్యవ దశకంలో కమ్యూనిస్టులపై కాంగ్రెస్ అనేక నీచాతినీచమైన దాడులకు దిగినప్పుడు దాన్ని అక్షరాయుధాలతో వమ్ము చేయడంలో ఎంహెచ్ పాత్ర మరపురానిది. విశ్వవిద్యాలయాల్లో చదువుకోకపోయినా కుటుంబానికి కూడా పాండిత్య నేపథ్యం లేకపోయినా స్వయం కృషితోనే ఆయన భాషా పాటవం పెంచుకున్నారు. జనంలోంచి వచ్చిన మనిషి గనక మాటకు వుండే తూకం ఆయనకు బాగా తెలుసు. అంతకుముందు మద్దుకూరి చంద్రం కూడా సంపాదకుడుగా సులభ శైలిలో రాస్తాడని పేరున్నా ఎంహెచ్ రాజకీయ వాదోపవాదాలలో నిశితమైన వినూత్నశైలి ప్రవేశపెట్టారు. దానికి ప్రాణం వర్గ చైతన్యం కాగా దాని శక్తి రాజకీయ విధానం. మహాకవి శ్రీశ్రీ కవిత్వంలో తెలుగు భాషను పోరాట భాషగా చేస్తే ఎంహెచ్ కలం రాజకీయ వర్గ చైతన్య భరితమైన భావజాలానికి పద సంపదను సమకూర్చింది. మార్క్సిస్టు మేధావులు పండితులూ అనేక మంది వుండొచ్చు. కాని ఆ భాషను సిద్ధాంత రాజకీయ ప్రచారానికి శక్తిమంతంగా వాడుకోదగిన వారు తక్కువే. ఈ విషయంలో ఎంహెచ్, మాకినేని బసవపున్నయ్య అగ్రగణ్యులు. గ్రామీణ జీవితంలోని సహజ భాషను ప్రాచీన శతకాలు, అధునిక సాహిత్యాలలోని భాషా ప్రయోగాలనూ మేళవించారు. దానికి ఆధునికాంగ్ల పోకడలను కలగలిపారు. అన్నిటినీ మించి మార్క్సిస్టు భావజాలాన్ని మేళవించారు. ఈ ప్రయోగాలతో వారు అతి శక్తివంతమైన రాజకీయ భాషను వాడుకలోకి తెచ్చారు. 'తీరు తెన్నులు' పేరుతో ఎంహెచ్ విశాలాంధ్రలో నిర్వహించిన శీర్షిక అప్పట్లో ప్రసిద్ధం. దారీ తెన్నూ అన్న మాట అంతకుముందు ఎక్కువగా వుంటే దాన్ని తీరు తెన్నులుగా ఆయన వాడుకలోకి తెచ్చిన మాటకు మొదట భాషావేత్తలు అభ్యంతరాలు పెట్టారు గాని ఆచరణలో అదే నిలబడిపోయింది.

విశాలాంధ్ర తర్వాత జనశక్తి కాలంలోనూ ఎంహెచ్ కలం పదునైన రచనలే అందించింది. రాష్ట్రంలో సిపిఎంకు ఆయన తొలి కార్యదర్శిగా ఎన్నికై పద్దెనిమిది సంవత్సరాలు ఆ బాధ్యతలు నిర్వహించారు. ఈ కాలంలోనే నగ్జలైట్ విచ్ఛిన్నాన్ని సైద్ధాంతికం గానూ నిర్మాణ పరంగానూ ఎదుర్కొని పార్టీని కంటికి రెప్పలా కాపాడేందుకు అగ్రగామిగా నిలిచారు. వాస్తవానికి 1964, 1968 రెండు సందర్భాల్లోనూ రాష్ట్రంలో సిపిఎం పునాదిని పరిరక్షించడంలోనూ, రాజకీయ వైఖరిని చాటిచెప్పడంలోనూ ఆయనదే ప్రథమ పాత్ర. ఈ పోరాట క్రమంలోనే ఆయన భాష పదునెక్కింది. వర్గ నైశిత్యం ఇనుమడించింది. కమ్యూనిస్టు ఉద్యమంలో మితవాద అతివాదాలకు ఎడాపెడ ధోరణులని ఆయనే నామకరణం చేశారు. సూత్రబద్ధం, కంకణధారులుగా పనిచేయడం, నికరంగా నిలబడటం, సలాం గొట్టడం వంటి పదాలను ఆయన బాగా ప్రాచుర్యంలోకి తెచ్చారు. పడికట్టు పదాలు, కమ్యూనిస్టు పరిభాష అని గేలి చేసే అనేకమంది దాని వెనక వుండే సిద్ధాంత బలాన్ని సహించలేకనే అలా మాట్లాడుతుంటారు. కాని మళ్లీ ఆ పదాలనే పట్టుకు వేళ్లాడుతుంటారు! పదాలమధ్య దీరాలివ్వడం ద్వారా అదనపు భావాన్ని స్ఫురింపజేయడం ఆయన విధానం. 'కష్టజీవుల కడుపు గొట్టడం ప్రజాస్వామ్యమూ, దాన్ని ప్రతిఘటించడం ఫాసిజమూనా?' అన్నప్పుడు వేరే వ్యాఖ్య లేకుండానే భావం చేరిపోతుంది. 'వీర తెలంగాణా యోధులు ఎత్తినవి తెల్ల జండాలు కాదు: ఎర్రజండాలు' వంటి శీర్షికలు రాజకీయంగా ఉర్రూతలూపేవి. 'సంక్షోభంలో సంక్రాంతి', 'యువతరానికి వెలుగుబాట సోషలిజం', 'కారు చీకటిలో కాంతిరేఖలు', 'విశాలాంధ్రలో విషాదఛాయలు' వంటి శీర్షికలన్నీ బాగా ఆకర్షించాయి.

1964, 1966లలో కూడా ఎంహెచ్ మళ్లీ జైలు జీవితం అనుభవించారు. 1975–77 మధ్య ఇందిరాగాంధీ ఎమర్జన్సీ కాలంలో కఠోరమైన రహస్య జీవితం గడిపారు. ఆయనను అరెస్టు చేసేందుకు అప్పటి జలగం వెంగళరావు ప్రభుత్వం వారంటు జారీచేసి ఇంటిగోడపై అతికించి కక్షగట్టి వ్యవహరించింది. వాటన్నిటి మధ్య అజ్ఞాత జీవితం గడుపుతూనే ఆయన అత్యవసర పరిస్థితిపై అక్షరాయుధాలు కురిపించారు. 'అంజి' అన్న చిన్నప్పటి పేరుతో ఇందిరా, సంజయ్‌ల నిరంకుశ పాలనను అపహాస్యం చేసే రచనలు చేశారు. సంజయ్ గాంధీని బాలభానుడని కాంగ్రెస్ నేతలు ఆకాశానికెత్తుతుంటే 'రాజు వెడలె' పేరుతో ఆయన వ్యంగ్య రచన చేస్తూ 'అయితే సాయింత్రం కనిపించడు కదా' అని ప్రశ్నించారు! సెన్సార్ నిబంధనలను ధిక్కరించి ప్రజాశక్తి వారపత్రిక వాటిని ప్రచురించడం అప్పట్లో పెద్ద సంచలనం. మరో వైపున ఆ కాలంలోనే సిపిఎం 'రావు' పేరుతో రాజకీయంగా ఉత్తేజం కలిగించే పలు రచనలతో పాటు రోజెన్ బర్గుల జీవిత కథను ధారావాహికంగా రాసి ప్రచురించారు. 1981 అఖిలపక్ష ఉద్యమం సందర్భంలోనూ అదేవిధంగా ఉత్తేజమిచ్చారు. అదే సంవత్సరం ప్రజాశక్తి దినపత్రిక పున: ప్రారంభమైనప్పుడు రాష్ట్రకార్యదర్శిగానూ, శాసనమండలి సభ్యుడుగానూ వుంటూనే పత్రికా బాధ్యతలు కూడా నిర్వహించాలని పార్టీ చేసిన నిర్ణయాన్ని శక్తివంచనలేకుండా అమలు జరిపారు.

ప్రజాశక్తి దినపత్రికను ప్రజలందరి పత్రికగా తీర్చిదిద్దే సందర్భంలో సమతుల్యత దెబ్బతినకుండా చూసేందుకు ఆయన ఎంతో శ్రద్ధ తీసుకున్నారు. వాస్తవికత, వార్తా ప్రాధాన్యత, రాజకీయ దృష్టి ఏదీ దెబ్బతినకుండా సమాచారం అందించాలని తాపత్రయపడేవారు. 1984లో ఎన్‌టిఆర్‌ను నాదెండ్ల భాస్కరరావు వెన్నుపోటు పొడిచిన సందర్భంలో సాగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమం నెలరోజులూ దానిపైనే సంపాదకీయాలు రాస్తూ వచ్చారు. మరో వైపున ఆ పోరాటంలో ఉపన్యాసకునిగానూ అన్ని చోట్లా పర్యటించారు. ఆయనెప్పుడూ ఈ ద్వంద్వ బాధ్యతా పోషణ చేస్తూనే వచ్చారు. మరీ ముఖ్యంగా పార్టీ కార్యకర్తలపై దాడులు, హత్యాకాండలు జరిగినప్పుడు హుటాహుటిన తరలివెళ్ళేవారు. అక్కడ దారుణాన్ని ఖండించి రావడంతో పాటు పత్రికలోనూ రాసేవారు. అందుకే ఆయన సవ్యసాచి. రాజీలేని వర్గ పటిమకు మారుపేరైన ఎంహెచ్, దివాళాకోరు ధోరణులను ఎప్పుడూ సహించేవారు కాదు. 'చచ్చిన చేప వాలున పడి కొట్టుకుపోతుంది. బతికిన చేప ఎదురీదుతుంది' అనేది ఆయన తరచూ చేసే ప్రయోగం. పార్టీపై దుష్ప్రచారం చేసేవారినుద్దేశించి 'గాజుకొంపల్లో కూచుని రాళ్లు రువ్వడం' అనేవారు(అద్దాల మేడలో అనకుండా గాజుకొంప అనడం ఆయన జీవద్భాషలో భాగం) 1986లో ఆయన రాజ్యసభకు ఎన్నికైనా పత్రిక బాధ్యతలను నిర్వహిస్తూ వచ్చారు. ఇంచుమించు అప్పుడే సోవియట్‌లో గోర్బచెవ్ నాయకత్వంలోకొచ్చాక ప్రవేశపెట్టిన దిగజారుడు విధానాలు ఆయనకు చాలా ఆగ్రహావేదనలు కలిగించాయి. వాటిని ఇక్కడ కొందరు ఆకాశానికెత్తుతుంటే ఆయన వాటి ప్రమాదకర పోకడలను గురించి హెచ్చరిస్తూ వచ్చారు. ధర్మరాజు జూదంలో ద్రౌపదితో సహా అన్నింటినీ పణంగా పెట్టినట్టు గోర్బచెవ్ సోషలిజానికే తిలోదకాలిస్తున్నాడని ముందుగా హెచ్చరించిన వారిలో ఆయన ముఖ్యులు. చివరకు 1991 ఆగష్టులో ఆ దేశమే విచ్ఛిన్నమైన తర్వాత కూడా సోషలిజం అజేయమని దృఢంగా ప్రకటించిన ధీమంతుడు ఎంహెచ్.

ప్రజాశక్తి సంపాదకుడు గానే గాక నిర్వాహక సంస్థ కన్వీనర్ గానూ ఎంహెచ్ దానికి సంబంధించిన ప్రతి చిన్న నిర్ణయం లోనూ భాగస్వామిగా వున్నారు. ఏదైనా లోతుగా పరిశీలించి అన్ని కోణాల నుంచీ ఆలోచించి అడుగు వేయడం తప్ప హడావుడి ఆయనకు తెలియదు. మధ్యలో కొంత కాలం చిక్కులెదుర్కొని పత్రిక నాలుగు పేజీలకు తగ్గినా మళ్లీ నిలదొక్కుకుని మరింత విస్తరణ దిశగా ప్రజాశక్తిని నడవడంలో పార్టీ, పత్రిక సహచరులతో పాటు ఆయన పాత్రా ప్రధానమైంది. రాజకీయ పత్రికలు నడపడం కష్టమన్న మాటను పూర్వపక్షం చేస్తూ ప్రజాశక్తి ఈ రోజు తొమ్మిది ఎడిషన్లుగా వెలువడుతున్నదంటే దీని వెనుక ఎంహెచ్ కృషి అమోఘం. పత్రికతో పాటు అందులో పనిచేసే సిబ్బందిని కన్నబిడ్డల్లా ప్రేమిస్తూ వారి కష్టసుఖాలకు ప్రతిస్పందిస్తూ ఆయన అందరికీ పెద్దదిక్కుగా నిలిచారు. మరోవైపున శ్రుతిమించిన స్వార్థంతో దిగజారిన వారిని అంతే గట్టిగా ఈసడించుకున్నారు.

ప్రజా జీవితంలో ప్రమాణాలకు ఆయన పెట్టింది పేరు. ఎన్ని బాధ్యతలు నిర్వహించినా వీసమెత్తు విమర్శలకు ఆస్కారమివ్వకుండా జీవితం గడిపారు. అందుకే ఆయన పట్ల కమ్యూనిస్టులే గాక అన్ని పార్టీల వారూ అమితమైన గౌరవం ప్రదర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లోనేగాక దేశవ్యాపితంగానూ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సరైన దిశలో నడపడానికి అంకితమైన అగ్రనేతలలో ఆయన ఒకరుగా నిలిచిపోయారు. 1943లో గుంటూరు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగా మొదలైన ఆయన జీవన ప్రస్థానం అరవయ్యేళ్ల పాటు అదే బాటలో అంకితభావంతో నడిచి 1998లో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యత్వం వరకూ సాగింది. ప్రజాశక్తి వ్యవస్థాపక సంపాదకుడైన ఎంహెచ్ దాని విస్తరణను కళ్లారా చూసి సంతోషించగలిగారు. ఆయన కుటుంబం యావత్తూ ముఖ్యంగా సతీమణి ఉదయంగారు, కుమార్తెలు డాక్టర్లు టాన్యా, ఉష, అల్లుళ్లు రంగారావు, సుధాకర్ తదితరులందరూ కమ్యూనిస్టు ఉద్యమ పథంలోనే కొనసాగారు. ప్రజాశక్తిని, ప్రజా ఉద్యమాన్ని కుటుంబంగా భావించిన ఎంహెచ్ నుంచి స్ఫూర్తి పొందిన వారంతా ఆయన ఆశయాలను మరింత ముందుకు తీసుకుపోవడానికి దీక్షాబద్ధులై వున్నారు.

ప్రాజెక్టుల పనులను పరుగులు తీయిస్తాం



- రూ.454 కోట్లతో పరిహారం చెల్లింపులకు కసరత్తు
- రూ.12.10 కోట్లతో లీకేజీ పనులకు ప్రతిపాదనలు
- జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టుల్లో 38 టిఎంసిల నీటి నిల్వ
- జిఎన్ఎస్ఎస్ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డి

ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల పనుల్ని వేగవంతం చేస్తున్నాం. ఇందుకుగానూ సుమారు రూ.400 కోట్లతో 3.50 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరందించే పనులపై దృష్టి సారించాం. చిన్న, మధ్యతరహా, భారీ సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో తక్కువ వ్యయంతో కూడిన డిస్ట్రి బ్యూటరీ పనులు చేపడుతున్నాం. ఉమ్మడి రాష్ట్రంలోనే పెద్దదైన మొగమేరు అక్విడక్ట్‌ను పూర్తి చేయడంపై దృష్టి సారించామని గాలేరు-నగరి సుజల స్రవంతి పథకం సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎం.మల్లికార్జునరెడ్డిని ప్రజాశక్తి కలిసిన సందర్భంగా ముఖాముఖి..

జిఎన్ఎస్ఎస్ పరిధిలోని ప్రాజెక్టుల గురించి తెలపండి?

జిఎన్ఎస్ఎస్ పరిధిలో 11 ప్రాజెక్టులున్నాయి. గండికోట, గండికోట మెయిన్ కెనాల్, అలవలపాడు లిఫ్ట్, జిఎన్ఎస్ఎస్ హెచ్ఎన్ ఎస్ఎస్ లిఫ్ట్, సిబిఆర్- ఎర్రబల్లి లిఫ్ట్, గండికోట-సిబిఆర్- పైడిపాలెం అప్‌గ్రెడేషన్, మైక్రోఇరిగేషన్-సిబిఆర్, జికెఎల్ఐ, పిబిసి కెనాల్స్, సిబిఆర్, వామికొండ, సర్వరాయసాగర్, మైలవరం ప్రాజెక్టులున్నాయి.

సాగునీటి ప్రాజెక్టుల నీటి నిల్వల సామర్థ్యం ఎంత?

జిఎన్ఎస్ఎస్ సాగునీటి ప్రాజెక్టులు 52 టిఎంసిల నిల్వ సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలోని జిఎన్ఎస్ఎస్ పరిధిలోని పలు రిజర్వాయర్లలో 38 టిఎం సిలు నిల్వ ఉన్నాయి.

డిస్ట్రిబ్యూటరీ పనుల వివరాలు తెలపండి?

జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ కింద 92 ఎకరాల ఆయకట్టు ఉంది. ప్రస్తుతం 45 వేల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీ సదుపాయాల కల్పనకు కృషి జరుగుతోంది. సర్వరాయసాగర్ కింద 25 వేలు, వామికొండ కింద 10 వేల ఎకరాలు, జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ 0 నుంచి 66 కిలో మీటర్ వరకు 10 వేల ఎకరాలు ఉంది. డిసెంబర్ నాటికి 35 వేల ఎకరాలకు నీటిసదుపాయం కల్పించడం జరుగుతోంది. రూ.60 కోట్లతో కూడిన పనులు చేపట్టడమైంది.

గండికోట పరిహారం చెల్లింపుల గురించి తెలపండి?

గండికోట నిర్వాసిత గ్రామాలైన ఫేజ్-1లో 14 గ్రామాలు, ఫేజ్-2లో నాలుగు గ్రామాలు, ఫేజ్-3లో మూడు గ్రామాలు వెరసి 21 గ్రామాల పరిధిలో 17,809 పిడిఎఫ్‌లు ఉన్నాయి. ఇప్పటివరకు పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించడమైంది. ఇందులో తాళ్లప్రొద్దుటూరు, చామలూరు, ఎర్రగుడి, పి.అనంతపురం, ఏటూరు, రేగడపల్లి, కె.సుగమంచిపల్లి గ్రామాల పరిధిలో 999 పిడిఎఫ్‌లకు సంబంధించి ఓటిఎస్ కింద రూ.10 లక్షలు, ఆర్అండ్ఆర్ కేటగిరీ కింద రూ.6.75 లక్షలు చెల్లించడమైంది. కొత్త రేటు ప్రకారం రూ.ఏడు లక్షలు నగదు, ఐదు సెంట్లు స్థలం కేటా యించడం జరుగుతోంది.

గండికోట పరిహారం విలువ ఎంత?

రూ.999 పిడిఎఫ్‌లకు సంబంధించి రూ.454 కోట్లు కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉంది.గతంలో సిఎం ఇచ్చిన హామీ అమలులో భాగంగా రూ.454 కోట్లు తాజాగా విడుదల చేయడమైంది. త్వరలో పంపిణీ చేయడానికి సంబంధించిన కసరత్తు ఊపందుకుంది.

అదనపు ఆయకట్టు గురించి చెప్పండి?

జిఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పరిధిలోని డిస్ట్రిబ్యూటరీ నిర్మాణాలకు రూ.400 కోట్లు విడుదల చేస్తే జిల్లాలోని ఆరు లక్షల ఎకరాల్లో మూడు లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని అందిస్తాం. ఇందులో పులివెందుల నియోజకవర్గ పరిధిలోనే 1.66 లక్షల ఎకరాలకు డిస్ట్రిబ్యూటరీల ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉంది. పులివెందుల పరిధిలోని 1.65 లక్షల ఎకరాల్లో 1.22 లక్షల ఎకరాలు మైక్రో ఇరిగేషన్ కింద అందుబాటులోకి వస్తుంది. ఈమేరకు ప్రాజెక్టుల వారీగా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణ పనులపై సర్వే చేపట్టాల్సి ఉంది.

సర్వరాయసాగర్ లీకేజీ పనుల సంగతేమిటి?

రూ.212 కోట్లతో సర్వరాయసాగర్ ప్రాజెక్టు పనులకు టెండర్లు పిలిచాం. ఇందులో లీకేజీ పనులకు సంబంధించి రూ.5.50 కోట్లు, వామి కొండ కింద రూ.6.6 కోట్ల వ్యయంతో కూడిన ప్రతిపాదనలు పంపిం చడమైంది. పాలనామోదం లభించింది. ఇందుకూరు గ్రామంలో భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లింపులు ప్రయత్నం చేస్తున్నాం. టెండర్ దశను అధిగమించాం. వారం రోజుల వ్యవధిలో గ్రౌటింగ్ పనులు చేపడతాం.

మైక్రో ఇరిగేషన్ పనుల తీరుతెన్నుల గురించి వివరించండి?

రూ.1260 కోట్లతో డ్రిప్ ఇరిగేషన్ చేపట్టడమైంది. జికె ఎల్ఐ పరిధిలోని 800 సంపుల్లో ఇప్పటికి 120 సంపులు పూర్తి చేయడమైంది. మిగిలిన నిర్మాణాలను పూర్తి చేయడంపై దృష్టి సారించాం. ఎల్ఎ సంబంధించిన సమస్య కొనసాగుతున్నందున ఆలస్యంగా సాగుతోంది. ఏదే మైనప్పటికీ సాధ్యమైన మేరకు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రాధాన్యత ఇచ్చాం.

మైలవరం రిజర్వాయర్ల కట్టల పునరుద్ధరణ ఎప్పుడో?

రూ.88 కోట్లతో ప్రతిపాదనలు పంపించడమైంది. రాష్ట్రప్రభుత్వ ఆమోదం లభించాల్సి ఉంది. మైలవరం రిజర్వాయర్ పరిధిలోని 75 వేల ఎకరాలకు ఆయకట్టు నీరందిస్తాం. ఇందులో 55 వేల ఎకరాలకు సాగు నీటిని అందించడమైంది. చిత్రావతి రిజర్వాయర్ల కట్టలు కుంగిన మాట వాస్తవమే. ఎడమ వైపు ప్రొటెక్షన్ గైడ్‌వాల్ టెండర్ పిలిచే పనుల్లో నిగమ్న మయ్యాం. రివిట్‌మెంట్ ముందుభాగంలో 15 మీటర్ల ఎత్తు 300 మీటర్ల పొడవునా 10 లొకేషన్లలో రివిట్‌మెంట్ కుంగిన మాట వాస్తవమే. రీప్లేస్ చేయడానికి రూ.14 కోట్ల టెండర్లు పిలిచే పనుల్లో ఉన్నాం.

కాలేటివాగు ప్రాజెక్టు పురోగతిని వివరించండి?

: పిఎల్ఆర్ కాంట్రాక్టు సంస్థ రూ.5,0030 కోట్లతో టెండరును దక్కిం చుకుంది. రూ.4,300 కోట్ల పనుల్లో ఇప్పటి వరకు 20 శాతం పను లు చేపట్టింది. 2023 డిసెంబర్ నాటికి కాలేటివాగు పనుల్ని పూర్తి చేస్తాం. జిఎన్ఎస్ఎస్ నంచి హెచ్ఎన్ఎస్ఎస్ ఎత్తిపోతల పథకం పనులి వి. కడప జిల్లాలోని మొదటి భాగంలో భాగమైన కాలేటివాగు. కడప జిల్లాలో 40 వేలు, అన్నమయ్య జిల్లాలో లక్ష ఎకరాలు, చిత్తూరు జిల్లాల్లో 1.50 లక్షల ఎకరాలు వెరసి 2.90 లక్షల ఎకరాల ఆయక ట్టు అందుబా టులోకి రానుంది.

చిత్రావతి-ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల పురోగతి తెలపండి?

రూ.850 కోట్లతో చిత్రావతి-ఎర్రబలి ఎత్తిపోతల పనులు చేపట్టాం. వేముల మండలంలోని గిడ్డంగివారిపల్లి దగ్గర పనులు జరుగుతున్నాయి. చిత్రావతి రిజర్వాయర్ నుంచి గిడ్డంగివారిపల్లి వరకు 48 కి.మీటర్ల పైప్‌లైన్ పనుల్లో నాలుగు కిలోమీటర్ల మేర పనులు పూర్తి చేశాం. రెండు టిఎంసిల నీటిని ఎత్తిపోతల ద్వారా పంపింగ్ చేయాల్సి ఉంది. ఇందులో వేముల, వేంపల్లి ప్రాంతాల్లోని ఆరు చెరువులను నిం పా ల్సి ఉంది. అనంతరం వేంపల్లిలోని గిడ్డంగివారి పల్లి చెరువును నీటిని సర ఫరా చేయడం ద్వారా 10 వేల ఎకరాల అదనపు ఆయకట్టు లభించే అవ కాశం ఉంది. ఎర్రబల్లి ఎత్తిపోతల పనుల వల్ల యుసిఐఎల్ పరిధిలోని ఆరు నిర్వాసిత గ్రామాలకు శుద్ధ జలాన్ని అందిస్తాం.

రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ ప్రాజెక్టు పురోగతి ఎలా ఉంది?

కడప జిల్లాలో రూ.11 వేల కోట్లతో రాయలసీమ డ్రౌట్ మిటిగే షన్ ప్రాజెక్టు పనుల్ని వేగవంతం చేశాం. సుమారు రూ.7,500 వేల కోట్లతో పనుల్ని చేపట్టడమైంది. దీంతో సుమారు 3.50 లక్షల ఎకరాల స్థిరీకరణకు అవకాశం ఉంది. ఐదు లక్షల మందికి తాగునీటిని అందించే అవకాశం ఉంది. ఉమ్మడి కడప జిల్లాలో రూ.500 కోట్లతో జిఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ విస్తరణ, రూ.650 కోట్లతో గండికోట లిఫ్టు స్కీమ్ పనుల తోపాటు మరో రూ.350 కోట్లతో ఇతర పనుల్ని చేపట్టడం జరిగింది.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ప్రజాశక్తి ప్రస్థానం మహోజ్వలం



వి.ఆర్.బొమ్మారెడ్డి

ఏదైనా ఒక ఉద్యమం అది స్వాతంత్ర్య పోరాటం కావచ్చు, విప్లవ కార్యాచరణ కావచ్చు. అలాంటి సమయాలలో ప్రతి దేశంలోనూ పత్రికలు విశిష్ట పాత్రను పోషించాయి. అందుకే వాటి పాత్ర గురించి లెనిన్ ఇలా అన్నారు. ' పత్రిక సమిష్టి ఆందోళన కారుడు మాత్రమే కాదు... సమిష్టి ఉద్యమ నిర్మాత కూడా'.

భారతదేశంలో అభ్యుదయ భావాలు-పత్రికలు

భారతదేశంలో సోషలిస్టు భావాల్ని ప్రచారం చేయటానికి మొట్టమొదటిగా 'సోషలిస్టు' అనే వారపత్రిక 1922 ఆగుస్టు 5న ప్రారంభమైంది. మన స్వాతంత్ర్య ఉద్యమంలో కాన్పూరు కుట్రకేసు దేశవ్యాప్తంగా పెద్ద సంచలనాన్ని రేకెత్తించింది. సరిగ్గా ఆ కాలంలోనే కమ్యూనిస్టు భావాలు దేశం నలుమూలలకూ వ్యాపించటం ప్రారంభమయింది.

సోషలిస్టు భావాల వ్యాప్తికి దేశంలో రహస్యంగా ప్రచురింపబడిన పత్రికలు, పుస్తకాలతో పాటు, ఇంగ్లండ్ నుండి రహస్యంగా ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పోలీసుల కన్నుగప్పి పత్రికలు, పుస్తకాలు వచ్చేవి. ఈ సారస్వతం యువకులకూ, విద్యార్థులకూ అమృత సమానంగా ఉపకరించేవి.

1934-39 మధ్యకాలంలో మద్రాసు నుండి వెలువడిన 'న్యూఏజ్' ఆంగ్ల మాసపత్రిక దక్షిణ భారతదేశంలో, 1937లో పి.సి.జోషి సంపాదకత్వంలో బొంబాయిలో ప్రారంభించబడిన 'నేషనల్ ఫ్రంట్' వారపత్రిక కమ్యూనిస్టు ఉద్యమంతోపాటు ప్రజాసంఘాల నిర్మాణానికి కూడా ఎంతగానో తోడ్పడింది.

ఆంధ్రలో 1933 తర్వాత కమ్యూనిస్టు ఉద్యమం ప్రారంభమైంది. అభ్యుదయ భావాలను ప్రచారం చేసేందుకు 1937లో 'నవశక్తి' వారపత్రిక ప్రారంభించబడింది.

రెండో ప్రపంచయుద్ధం 1939లో ప్రారంభమైంది. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు బ్రిటన్‌తోపాటు భారతదేశాన్ని కూడా యుద్ధంలోకి దించారు. ఆ కాలంలో బ్రిటిష్ చర్యను విమర్శించిన పత్రికలు క్రూరంగా అణచివేయబడ్డాయి. 'నేషనల్ ఫ్రంట్' వారపత్రికతోపాటు, వివిధ భారతీయ భాషల్లో ముద్రింపబడే పత్రికలన్నీ నిషేధింపబడ్డాయి. తర్వాత వివిధ రాష్ట్రాల మధ్య సంధానకర్తగా, 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్లంలో మాసపత్రిక ప్రచురించబడింది. ఆ కాలంలో ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వివిధ భాషల్లో రహస్య పత్రికలు పరిమిత స్థాయిలోనైనా నడిచాయి. ఆంధ్రదేశంలో 'స్వతంత్ర భారత్' ఒకటి.

జాతీయ, అంతర్జాతీయ మార్పుల దృష్ట్యా 1942లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడింది. ఆంధ్రలో ప్రజాశక్తి వారపత్రిక వెలువడింది. 1945లో అది దినపత్రికగా ప్రచురించబడింది.

1948-52 మధ్యకాలంలో కమ్యూనిస్టు పార్టీ తిరిగి తీవ్ర నిర్బంధ విధానానికి గురయింది. కమ్యూనిస్టులు పని చేసే పత్రికలను కూడా ప్రభుత్వం నిషేధించింది. నిర్బంధ కాలంలో బొంబాయి నుండి గుజరాతీ, మరాఠీ భాషల్లో 'మషాల్' పేరుతో దినపత్రికలు వెలువడ్డాయి. కొన్ని మాసాల తర్వాత అవి నిషేధించబడ్డాయి. తర్వాత 1949-51 మధ్యకాలంలో మరాఠీభాషలో 'యుగంతర్' గుజరాతీ భాషలో 'జై గుజరాత్' వారపత్రికలు వెలువడ్డాయి.

1952 తర్వాత

1952 నుండి తిరిగి కమ్యూనిస్టు పార్టీ బహిరంగంగా పనిచేయసాగింది.. దేశవ్యాపితంగా వివిధ భాషల్లో పత్రికలు ప్రారంభించబడ్డాయి. ఆంధ్రాలో 'ప్రజాశక్తి' 'మళయాళంలో దేశాభిమాని', బెంగాల్‌లో 'స్వాధీనత' అలాంటి పత్రికలే.

ఉత్తేజకర స్మృతులు

బొంబాయి నుండి వెలువడే పత్రిక 'నేషనల్ ఫ్రంట్' ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభం కాగానే నిషేధింపబడింది. ఆ తర్వాత 'కమ్యూనిస్టు' పేరుతో ఆంగ్ల మాసపత్రిక రహస్యంగా ప్రచురించబడింది. పోలీసులు బొంబాయిలో దీనికి పెద్ద ప్రెస్ ఉండేదని భావించేవారు. కానీ ఒక చిన్న ప్రెస్ మాత్రమే ఉండేది. ఆ ప్రెస్ కోసం రెండున్నర సంవత్సరాల కాలం పోలీసులు బొంబాయి నగరమంతా గాలించారు. కాని ప్రెస్ స్థావరం దొరకలేదు. అలా అడుగడుగునా ఆపదల్ని ఎదుర్కొంటూ ప్రాణసమానంగా ప్రెస్‌ను కాపాడుకోవాల్సి వచ్చేది. ఆ రోజుల్లో బెంగాల్, పంజాబ్, ఆంధ్ర తదితర ప్రాంతాలకు చెందిన ఎంతోమంది యువకులు కంపోజిటర్స్‌గా ఆ ప్రెస్‌లో పనిచేశారు. ఆ రోజుల్లోనే ఆంధ్రదేశానికి చెందిన వెంకటేశ్వరరావు అనే కంపోజిటర్ రహస్య ప్రెస్‌లో పనిచేస్తూ మృతి చెందాడు. ఏ పత్రికల్లో పనిచేయటానికి, త్యాగాలు చేయటానికి, ఆ రోజుల్లో ఎంతోమంది ఉత్సాహపడుతూ ఉండేవారు. ఎడిటర్లు, వర్కర్లు అందరూ పూర్తికాలం అదే పనిగా ఉన్న వారే. అదేవిధంగా వేతనాలలో కూడా వ్యత్యాసాలు ఉండేవి కావు. ప్రతి ఒక్కరికీ రు.25/-లు వేతనం ఇవ్వబడేది. కుటుంబం ఉన్నవారికి మాత్రం అదనంగా రు.30/-లు అలవెన్సు ఇవ్వబడేది. ప్రెస్‌లో పనిచేసేవారిలో పెక్కుమంది బ్రహ్మచారులుగా ఉండేవారు. పని ఒత్తిడిగా ఉండటం వల్ల ఆ రోజుల్లో రెండు షిఫ్టులు నిర్వహింపబడేవి. అవసరం అయినప్పుడు సిబ్బంది రోజుకు 20 గంటలు పనిచేసేవారు.

ప్రెస్‌పై దాడి - వీరోచిత ప్రతిఘటన

1945 జనవరిలో బొంబాయిలో కాంగ్రెస్‌వాళ్లు జనాన్ని రెచ్చగొట్టి పత్రిక ప్రెస్‌పై దాడి చేయించారు. ప్రెస్‌లోని ప్రతి ఒక్క కార్మికుడూ వీరోచితంగా నిలబడి ప్రతిఘటించారు. దాడిచేసిన మూక వందరెట్లు ఉన్నా కార్మికులు చలించలేదు. తరిమితరిమి కొట్టారు. దాదాపు కార్మికులందరికీ ఆ ప్రతిఘటనలో దెబ్బలు తగిలాయి. అయినా నిలబడి ఎదుర్కొన్నారు. దుండగుల దాడిలో అచ్చుయంత్రం దెబ్బతిన్నది. న్యూస్‌ప్రింట్ కాల్చివేయబడింది. అయినా పత్రిక ఆగిపోలేదు. మరో ప్రెస్‌లో రాత్రింబవళ్లు పనిచేసి రెండు వారాలపాటు పార్టీ పత్రికలు ముద్రింపబడ్డాయి. అటు తర్వాత కూడా కాంగ్రెస్‌వాదులు పెక్కుసార్లు ప్రెస్‌పై దాడిచేశారు. ఒకసారి బాంబు కూడా విసిరారు. 1950లో ప్రజాశక్తి మేనేజర్ నాగులపల్లి కోటేశ్వరరావును అరెస్టుచేసి రాజమండ్రివద్ద కాల్చి చంపారు.

ఆంధ్రలో పత్రికలు

ఆంధ్రలో ప్రచురించబడిన అభ్యుదయ, కమ్యూనిస్టు పత్రికలకు కూడా ఉజ్వల చరిత్ర ఉంది. ఎన్నో నిర్బంధాలు... ఎన్నో ఆటుపోట్లు.. ఎంతో దమనకాండ.. వాటన్నింటినీ త్యాగదీక్షతో.. ఆశయబలంతో ఎదుర్కొని ఇక్కడ కూడా పత్రికలు ప్రచురించాల్సి వచ్చింది.

ఉప్పు సత్యాగ్రహం అనంతరం అనేకమంది యువకులు, టెర్రరిస్టు భావాలుగల వారు సోషలిజం వైపుకు ఆకర్షింపబడ్డారు. తత్ఫలితంగా కొన్ని పత్రికలు వామపక్ష రాజకీయాలతోపాటు, సోషలిస్టు భావాలను అవి స్పష్టంగా ప్రచారం చేయనారంభించాయి. 1935 ప్రాంతంలో 'ప్రభ' అనే పక్షపత్రిక అతివాద భావాలను, కొంతవరకు సోషలిస్టు భావాలను వ్యాప్తిలోకి తెచ్చింది.

'నవశక్తి'

అయితే... సోషలిస్టు పత్రికగా ఆంధ్రదేశంలో మొట్టమొదటిసారిగా ప్రచురింపబడిన పత్రిక 'నవశక్తి'. 1937, డిసెంబర్ 15న రాజమండ్రి నుండి ఆ తర్వాత విజయవాడ నుండి నడపబడింది. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీ నిషేధంలో ఉంది. కొన్నాళ్లు రాజమండ్రి నుండి నడిచిన నవశక్తి ఆ తర్వాత విజయవాడ నుండి వెలువడింది.

నవశక్తి త్రిపుర కాంగ్రెస్ సంచిక భారత జాతీయోద్యమాన్ని మార్క్సిస్టు దృక్పథంతో సింహావలోకనం చేసింది. అలాగే రష్యన్ సంచిక సోవియట్ విజయాలను వివిధ వ్యాసాలలో వివరించింది. పై రెండు ప్రత్యేక సంచికలు దేశభక్తుల్ని ఎంతగానో ఆకర్షించి, వారు కమ్యూనిజంవైపు మొగ్గటానికి తోడ్పడినాయి.

రెండో ప్రపంచయుద్ధం ఆరంభం కాగానే నిర్బంధ విధానం తీవ్రమైంది. దాన్ని ముందుగానే పసికట్టి పత్రికకు సంబంధించిన ప్రెస్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోకుండా ముందే జాగ్రత్తలు తీసుకొని నాయకులతో పాటు సంపాదకులు కూడా అజ్ఞాతవాసంలోకి వెళ్లిపోయారు.

రహస్య పత్రికగా 'స్వతంత్ర భారత్'

1939-42 మధ్యకాలంలో 'స్వతంత్ర భారత్' అనే పత్రిక రహస్యంగా ప్రచురించబడింది. ఆ పత్రిక దగ్గర ఉంటే జైలుశిక్ష పడే రోజులవి. అయినా అనేకమంది ఆ పత్రికను చదివేవారు..

ప్రజాశక్తి వారపత్రిక

1942 జూన్‌లో కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగింపబడటంతో నాయకులు చాలామంది అజ్ఞాతవాసం నుండి, జైళ్ల నుండి బయటకి వచ్చారు. ఆ స్థితిలో 1942, జూన్ 17న ప్రజాశక్తి వారపత్రికగా అవతరించింది. అధికార రీత్యా కమ్యూనిస్టు పత్రికగా పేర్కొనబడిన మొదటిపత్రిక ప్రజాశక్తి. ఆ విధంగా రెండున్నర సంవత్సరాలపాటు వారపత్రికగా ప్రజాశక్తి నడిచింది.

దినపత్రికగా ప్రజాశక్తి

ఇప్పటివలె కాక ఆనాడు ఒక కమ్యూనిస్టులు పనిచేసే దినపత్రిక ప్రచురణకు ప్రభుత్వ అనుమతి పొందాలంటే చాలా కష్టమైన పని. దానికితోడు దినపత్రికకు అవసరమైన సిబ్బందిని, యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవటానికి తగిన వనరులు, డబ్బు కూడా అవసరం. దినపత్రిక నిధికి పిలుపు ఇవ్వగానే సామాన్య ప్రజలు, పార్టీ అభిమానులెందరో విరాళాలందించారు. అభ్యుదయ యువకవులు సంపాదకవర్గంలో పనిచేయటానికి తమ సంసిద్ధత వెల్లడించారు. ప్రఖ్యాత చిత్రకారుడు, కవి, నవలాకారుడు అయిన అడవి బాపిరాజు ఉత్తేజితుడై తనంతతానుగా ప్రజాశక్తి ముఖచిత్రానికి అక్షరాలు రాసి పంపారు.

1945 డిసెంబర్ 3న ప్రజాశక్తి దినపత్రిక తొలి సంచిక విజయవాడ నుంచి వెలువడింది. ఆ విధంగా తెలుగునాట శ్రామికుల వాణిగా, అభ్యుదయ భావాల పతాకంగా ఉంది. ఆధునిక సౌకర్యాలు లేని ఆనాడు, విజయవాడలో దినపత్రిక నడపాలంటే అంత సులువైన పనికాదు. సంపాదకవర్గంలో చేరిన వారెవరికీ దినపత్రికలోఅంతకుముందు పనిచేసిన అనుభవం లేదు. దీక్ష, ఉత్సాహమే వారికున్న పెట్టుబడి. వివిధ ప్రజా ఉద్యమాల్లో పనిచేసే కార్యకర్తలే ఎక్కడికక్కడ పత్రికా విలేకరులుగా పనిచేసేవారు.

ప్రజలిచ్చిన విరాళాలతో, కాట్రగడ్డ సోదరుల తోడ్పాటుతో మొగల్‌రాజపురంలో 'ప్రజాశక్తి నగర్' వెలిసింది. అక్కడే పత్రికలో పనిచేసేవారు కాపురాలుండేవారు. అభిమానులకు ప్రజాశక్తినగర్ యాత్రాస్థలంగా ఉండేది. ఎన్ని ఇబ్బందులెదుర్కోవాల్సి వచ్చినా ప్రజాశక్తి తెలుగు పత్రికా ప్రపంచంలో విశిష్ట స్థానాన్ని పొందగలిగింది.

1948లో కమ్యూనిస్టు ఉద్యమంపై నిర్బంధకాండ ప్రారంభమైంది. పత్రికా కార్యాలయంపై పలుమార్లు పోలీసుదాడులు జరిగాయి. చివరికి నిర్బంధకాండ తీవ్రతరమైంది. పత్రిక ముద్రణాలయాన్ని, ప్రచురణల్ని, గ్రంథాలను పోలీసులు దాడిచేసి నాశనం చేశారు. ఆ విధంగా 1948 ఏప్రిల్ 22 తేదీలో ప్రజాశక్తి మూతపడ్డది.

రహస్య కాలంలో పత్రికలు

ప్రభుత్వ క్రూర నిర్బంధకాండలో... పాశవిక దాడుల్లో చాలామంది నాయకులు జైళ్లలో మగ్గవలసి వచ్చింది. వేలాదిమంది కాల్చివేయబడ్డారు. చిత్రహింసలకు గురిచేయబడ్డారు. అలాంటి పరిస్థితుల్లో పార్టీ సందేశాన్ని ప్రజలకు వేర్వేరు రూపాల్లో అందించటానికి కొన్ని పత్రికలు కృషిచేశాయి. జనత, సందేశం, జనవాణి పత్రికలు అలా నడుపబడ్డాయి.

తిరిగి ప్రజాశక్తి ప్రచురణ

1951 ఆగస్టు నుండి నిర్బంధకాండ కొంతవరకు సడలింది. ప్రధాన నాయకులంతా ఇంకా జైలులోనూ, అజ్ఞాతవాసంలోనూ ఉండగానే 1951 నవంబర్ 21వ తేదీ నుండి ప్రజాశక్తి వారపత్రిగా వెలువడటం ప్రారంభమైంది. 1952 జనరల్ ఎన్నికల సందర్భంగా ద్వైవారపత్రికగా వెలువడింది.

'విశాలాంధ్ర' ప్రారంభం

ఎన్నికల అనంతరం కమ్యూనిస్టు ముఖ్య నాయకులంతా బహిరంగంగా రావటంతో తిరిగి దినపత్రిక ప్రచురించాలని, ఆంధ్ర రాష్ట్రాన్నే గాక విశాలాంధ్రను కూడా సాధించాలనే లక్ష్యంతో దినపత్రికకు 'విశాలాంధ్ర' పేరు పెట్టారు ఆ విధంగా 1952 జూన్ 22న దినపత్రిక అవతరించింది.

మరో మజిలి - జనశక్తి దినపత్రిక

జైలు నుండి నాయకులంతా బయటికి వచ్చిన తర్వాత రానున్న జనరల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జనశక్తిని దినపత్రికగా తీసుకురావాలని నిర్ణయించారు. ఆ విధంగా 1966 సెప్టెంబర్ ఒకటిని జనశక్తి దినపత్రికగా ప్రచురణ ప్రారంభమైంది.

ప్రజాశక్తి పునర్వికాసం

తరువాత1968 జులై 28న 'ప్రజాశక్తి' వారపత్రికగా పునరుద్ధరింపబడింది. 13 సంవత్సరాలపాటు ప్రజాశక్తి వారపత్రికగా, ద్వైవారపత్రికగా, ఎన్నికల సందర్భంలో దినపత్రికగా వెలువడింది. 1981 ఆగస్టు ఒకటి నుండి ప్రజాశక్తి తిరిగి దినపత్రికగా పునఃప్రారంభమై అప్రతిహతంగా ముందుకు సాగుతోంది.

ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత

- మరో నాలుగు కొత్త కోర్సులు ప్రారంభం
- సాయంత్రం వేళలోనూ ఓపి సేవలకు శ్రీకారం
- ఎత్తుడు, వంకర, ఇంప్లాంట్ చికిత్సలు
- రిమ్స్ డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. జ్యోత్స్న వెల్లడి

విద్య, వైద్య ప్రమాణాల మెరుగుదలకు ప్రాధాన్యత ఇస్తున్నాం. బోధనతోపాటు ఎల్ఇడి ప్రొజెక్టర్ల ద్వారా బోధన, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పర్యవేక్షణలో స్టడీఅవర్స్ నిర్వహణ, మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించాం. ఈఏడాది నుంచి మరో నాలుగు పీజీ కొత్త కోర్సుల నిర్వహణకు శ్రీకారం చుట్టాం. ఇదేతరహాలో ఓపి, ఐపి వైద్యసేవల మెరుగుదలపై దృష్టి సారించాం. ఎత్తుడు, వంకర, రూట్‌కెనాల్, ఇంప్లాంట్ వంటి సమస్యలకు ఆధునిక చికిత్సలు చేస్తున్నాం. డెంటల్ కళాశాలకు చెందిన సుమారు 150 మంది బిడిఎస్ విద్యార్థులతోపాటు 23 మంది పీజీ విద్యార్థులు అందుబాటులోకి రావడంతో మెరుగైన సేవలు అందించగలుగుతున్నామని పేర్కొంటున్న డెంటల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.జ్యోత్స్నతో ప్రజాశక్తి ముఖాముఖి...

డెంటల్ కోర్సుల వివరాలు తెలపండి?

బిడిఎస్, ఎండిఎస్ కోర్సులు అందిస్తున్నాం. ఇందు లో 100 బిడిఎస్, 23 ఎండిఎస్ కోర్సుల్లో విద్యాభ్యాసం జరుగుతోంది. ఈ ఏడాది మరో నాలుగు కొత్త కోర్సులు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో పీజీ సీట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ నెలాఖరు నాటికి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

మౌలిక వసతుల కల్పనపై మీ కామెంట్?

డెంటల్ కళాశాలలో బిడిఎస్, ఎండిఎస్ విద్యార్థులకు ప్రాథమిక సదుపాయాలు, విద్యార్థులకు మెటీరియల్‌ను సరఫరా చేయాల్సి ఉంది. హాస్టళ్లలో లైటింగ్ సదుపాయాల కల్పన, తరగతి గదుల్లో కుర్చీలు, ఇతర బోధనావసరాలను ఏర్పాటుపై దృష్టి సారించాలి.

సిడిఎస్ సమావేశాల నిర్వహణ గురించి తెలపండి?

ఏడు రోజులకు ఒకసారి (సిడిఎస్) సమావేశాలు నిర్వహిస్తాం. కళాశాల అభివృద్ధి నిధి (సిడిఎస్) సమావేశానికి డిఎంఇ అధ్యక్షతన నిర్వ హి స్తాం. ఇందులో కళాశాల సంబంధిత సమస్యలను ప్రస్తావించడం జరు గుతుంది. ఆయన ఆదేశాల మేరకు అవసరమైన సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం.





ఫ్యాకల్టీ కొరతపై స్పందించండి?

తొమ్మిది ప్రొఫెసర్ పోస్టులకు ఎనిమిది మంది ఉన్నారు. 33 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు 26 మంది ఉన్నారు. 17 సెక్షన్లకు సంబంధించి 12 మంది ఉండాల్సి ఉంది. కానీ ఐదు ట్యూ టర్ పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ఈ ఏడాది నుంచి మరో నాలు గు కొత్త పీజీ కోర్సు లను ప్రారంభించే నాటికి మిగిలిన ఒక ప్రెఫెసర్, 15 అసోసియే యేట్, ఏడు అ సిస్టె ంట్, ఐదు ట్యూటర్ సహా కొత్త పీజీ కోర్సులకు తగిన రీతిలో పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది.

డెంటల్ కోర్సుల వివరాలు తెలపండి?

తొమ్మిది కోర్సులున్నాయి. ఓరల్ మెడి సిన్ అండ్ రేడియాలజీ, ఓరల్ సర్జరీ, ప్రీడెం టానియా, ప్రొస్టోటెంటానియా, కన్సర్వేటివ్ డెం టిస్ట్రీ, పీడో డెంటాన్షియా, ఆర్థోడెన్షియా, కమ్యూ ¬నిటీ అండ్ ప్రివెంటివ్ డెంటిస్ట్, ఓరల్ పాథాలజీ వంటి కోర్సులున్నాయి. వీటితోపాటు ఈ ఏడాది నుంచి ఓరల్ మెడిసిన్, ఓరల్‌సర్జరీ, పార్థో డాంటిక్స్, ప్రోస్తోడాంటిక్స్ వంటి అదనపు పీజీ కోర్సులను ప్రారంభిస్తున్నాం.

ఓపి, ఐపి చికిత్సల వివరాలు తెలపండి?

ప్రతిరోజూ ఓపి కింద 140 నుంచి 180 మంది, 50 నుంచి 60 ఐపి కేసులు నమోదు చేస్తున్నాం. భవిష్యత్‌లో డెంటల్ ఓపి, ఐపి కేసుల మెరుగుదలకు కృషి చేస్తాం.

ఓపి మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలేమిటి?

రోజూ ఓపి రోగులకు ఇచ్చిన ప్రిస్కిప్షన్ ప్రకారం టెస్టింగ్ రాసిన రోగులకు మరుసటి రోజు రావాల్సి ఉండేది. తాజాగా అదే రోజు సాయంత్రం మూడు నుంచి నాలుగు గంటల మధ్య వచ్చి టెస్టింగ్‌ను పరిశీలించి రోగులకు ప్రిస్కిప్షన్ రాయడం ద్వారా చికిత్సలను వేగవంతం చేస్తున్నాం. తద్వారా ఓపి, ఐపి రోగుల నమోదు పెరిగే అవకాశం ఉంది.

– ప్రజాశక్తి - కడపప్రతినిధి

సంగీతం ఆయన ప్రాణం..సేవే అయన గుణం



- లయ, నాట్యం, స్వరం ఆయన శరీరంలో భాగం

- ఉత్తమ సేవ సాంకేతిక నైపుణ్యం సంగీత కలలకు పొందిన ప్రశంసలే ప్రిన్స్ వంజకు వరం

ప్రజాశక్తి - కడప

ఉన్నత సాంకేతిక విద్యతోపాటు సంఘ సేవలో, సంగీతంలోనూ ఆయనకు ఆయనే సాటి. లయ, నాట్యం, స్వరం ఆయన శరీరంలో భాగం. ఆదివాసుల విద్యాభ్యున్నతికి ఆయన సంకల్పం ఓ వరం. ఉత్తమ సేవ, సాంకేతిక నైపుణ్యం, సంగీత కలలకు పొందిన ప్రశంసలే అతనికి ఓ వరం. సాయం చేయాలని మంచి మనసు, అనుకున్నది సాధించాలనే పట్టుదల ఉండాలి కానీ మనిషి అధిరోహించలేని శిఖరం అంటూ ఏదీ లేదు. అటువంటి సాధకుడే ప్రిన్స్ వంజ. అతన్ని కన్న తల్లిదండ్రులు పుణ్యమూర్తులని చెప్పుకోవాలి. వంజ ప్రసాదరావు, ఇందిరా బాయ్ లకు కలిగిన నలుగురు సంతానంలో తృతీయ పుత్రుడు ఇప్పుడు మనం తెలుసుకోబోతున్న కార్యదీక్షుడు ప్రిన్స్ వంజ. ఇద్దరు అన్నలు డాక్టర్ వంజా లూక్ ఐసక్ (ఎస్.కె యూనివర్సిటీ ఇంగ్లీష్ ప్రొఫెసర్), వంజ విల్సన్ (అడ్వకేట్), మెర్సి ఏంజలీన్ (యు.ఎస్.ఏ), తండ్రి సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగిగా, తల్లి స్టేట్ గవర్నమెంట్ లో ప్రధానోపాధ్యాయురాలిగా సేవలు అందించారు. ఇటు సంగీతంలోనూ, సమాజ సేవలోనూ, ఉన్నత విద్యలోనూ తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుంటూ స్నేహితుల, సంగీత ప్రియుల మన్ననలను చవిచూస్తున్న మకుటం లేని యువరాజు ప్రిన్స్ వంజ. భార్య శ్రీమతి సెలీనా స్నేహలత (ఎం.ఎస్సి. ఎం.ఈ. డి). వీరికి ఇద్దరు పిల్లలు ప్రిన్స్టన్ వంజ, కింగ్స్టన్ వంజ. ఆంగ్లంలో పీజీ, మైక్రోసాఫ్ట్ సర్టిఫైడ్ సిస్టమ్స్ ఇంజనీర్ (కాలిఫోర్నియా), ఏ.ఎం.ఐ.ఈ., యానిమేషన్, వెబ్ డెవలప్మెంట్ మరియు ఆకాస్టిక్స్ అండ్ సౌండ్ ఇంజనీరింగ్ ఇతని వైవిధ్య నైపుణ్యాలు. ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీలో మంచి ప్రావీన్యుడు ప్రిన్స్ పంజ. చిన్ననాటి నుంచే సంగీతం పట్ల ఆకర్షితుడై కుటుంబ పెద్దల నుంచి సంక్రమించిన సంగీత వారసత్వంతో స్వర, నాట్య, వాయిద్య విభాగాల్లో నైపుణ్యం సాధించాడు. నాట్యం, పాశ్చాత్య, భారతీయ వాయిద్య సంగీతంలో అపార జ్ఞానాన్ని సంపాదించుకొని, 8 వాయిద్యాల ను వాయించగల సమర్థుడు ప్రిన్స్ వంజ. తన సంగీత ప్రయాణంలో 300 కు పైబడి ఆడియో ఆల్బమ్స్ రూపొందించారు, స్వయంగా సంగీతం సమకూర్చారు, ఎన్నో పాటలు కూడా రాశారు. తన సుదీర్ఘ సంగీత ప్రయాణంలో ఐదు రాగాలలో 2001లో స్వీయ రచన, సంగీతం సమకూర్చిన క్రైస్తవ ఆధ్యాత్మిక ఆల్బమ్ లో సినీ గాయని కల్పనా పాడిన "స్తుతియింతు నిన్నే ఓ యేసు దేవా" అన్న పాటను స్వర్గీయ డాక్టర్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం, మురళీధర్ వంటి ఎందరో సంగీత స్వర దిగ్గజాల మన్ననలు అందుకుని ఓ మైలురాయిగా నిలిచింది. హైదరాబాదు తెలుగు సినిమా ఇండస్ట్రీలో సభ్యుడుగా ఉంటూ ఎన్నో సీరియల్స్ కు, సినిమాలకు, షార్ట్ ఫిల్మ్ లకు సౌండ్ ఇంజనీర్ గా, డబ్బింగ్ ఆర్టిస్టుగా, ఎడిటర్ గా తన సేవలు ప్రిన్స్ వంజ అందించాడు. ఎన్నో ప్రైవేట్ ఆల్బమ్స్ కు సంగీతం వహించాడు. దాదాపు 20 సంవత్సరాలకు పైగా పలు రాష్ట్రాల్లో సంగీత కచేరీలో తన ప్రతిభను ప్రదర్శించాడు. సినీ రచయితల, పండితుల అభినందనలతో పాటు సత్కారాలు అందుకున్నారు. బ్రేక్ డాన్స్ లో ఇతను దిట్ట. మద్రాస్ మైలాపూర్ డాన్స్ అకాడమీలో సాధన చేస్తూ ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు.



సంగీతం పట్ల ఎంతో మక్కువ, అభిరుచి ఉంది..

సంగీతం పట్ల నాకున్న మక్కువను, అభిరుచిని ఇతరులతో పంచుకోవడం నాకు చాలా సంతోషాన్ని, ఆత్మ సంతృప్తిని ఇస్తుందని ప్రిన్స్ వంజ ఈ సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడుతూ చెప్పారు. మనిషి అన్నిటిలో ప్రావీణ్యత సాధించలేక పోయినా వాటి మీద ఉన్న అభిరుచితో అపార జ్ఞానాన్ని సంపాదించుకోగలడు. ఇది నిరూపితమైన సత్యం అని అన్నారు. అలానే నేను కూడా ఇన్ని విద్యలపైన పట్టు సాధించగలిగినట్లు చెప్పారు. తన జీవితంలో సంగీతాన్ని, విద్యను సమాంతరంగా సాగిస్తూ చదువు, సంస్కారం నేర్పిన గురువులకు, పేదల పట్ల కుటుంబ పెద్దలు చూపిన దయా దాక్షిన్యాలను కొనసాగించాలని ఉద్దేశించి తన ఎదుగుదలకు దోహదపడిన విద్యను సమాజానికి అందించాలనే దృఢ సంకల్పంతో 2001లో " ఆర్గోల్ వంజ మేరి, చారిటబుల్ ట్రస్ట్ (ఏ.వి.ఎం.) ను కుటుంబ సభ్యులతో కలిసి స్థాపించి దాని ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ, బడుగు బలహీన వర్గాలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కరోనా సమయంలో తన వంతు సాయంగా ఎందరో పేదలకు నిత్యవసర సరుకులు, వైద్య సహాయం తన ఏవీఎం చారిటీస్ సంస్థ ద్వారా అందించినట్టు తెలిపారు. ఈ నేపథ్యంలో తన సంస్థ ద్వారా మంచి విద్యనందించాలని, అణగారిన ఆదివాసీలకు జార?ండ్ రాష్ట్రంలోని ఖూంటి జిల్లాలోని తిర్ల గ్రామంలో 2015 సంవత్సరంలో "మార్నింగ్ బెల్స్" పేరుతో ఇంగ్లీష్ మీడియం స్కూలును స్థాపించి అక్కడి అడవి ప్రాంతంలో నివసించే పిల్లలకు విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. 2000 సంవత్సరంలో బీహార్ రాష్ట్రాన్ని విభజించి జార?ండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆదివాసీలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్ష గా మారిందని తెలిపారు. ప్రజలు సరైన విద్యను పొందలేక ఇబ్బందులు పడుతుంటే చూడలేక అక్కడ మా సంస్థ ద్వారా స్కూలు నెలకొల్పి విద్యను అందిస్తున్నట్లు తెలిపారు.


కళను, విద్యను, సేవను కొనసాగిస్తూ తన జీవితాన్ని గడుపుతున్నట్లు ప్రిన్సి వంజ తెలిపారు. ఎన్నో ప్రశంసలు, పురస్కారాలు, సత్కారాలు, అభినందనమాలలు తనను వరించినట్లు ఈ సందర్భంగా ప్రిన్స్ వంజ తెలిపారు. సంగీతానికి తన వంతు కృషి చేసి నం దుకు గాను 2012లో కడప జిల్లా జానపద కళా కారుల సంఘం ఘనంగా సత్కరించింది. ప్రశంసా పత్రాన్ని అందించినట్లు తెలిపారు. 2022లో డాక్టర్ ఎస్పీ. బాలసుబ్రమణ్యం సేవారత్న అవార్డు, మయూర పురస్కారం, ప్రశంస పత్రం, , 2023 ఉగాది పురస్కారం, బసవ పురస్కారం అందుకున్నారు. అటుపిమ్మట డాక్టర్ అక్కినేని జాతీయ సమగ్ర సేవరత్న పురస్కారం, ప్రశంశా పత్రం, సినీ దర్శకులు పద్మశ్రీ డాక్టర్ విశ్వనాద్ గారి సంకల్ప పురస్కారం, అనేక కళా సంస్థల గౌరవ సత్కారాలను అందుకున్నట్లు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో నందిని మహిళా సమాఖ్య వారు తన సేవలను గుర్తించి ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసినట్లు తెలిపారు. సమాజ సేవను, సంగీతాన్ని కొనసాగిస్తూ కళా కారులను ప్రోత్సహించి చేయూతనివ్వాలన్నది తన ఉద్దేశం అని తెలిప్పారు. ఇంతటి ఘనతను అందుకున్న ప్రిన్స్ వంజ మన కడప వాసి కావడం గర్వకారణమే అని చెప్పుకోక తప్ప దు. మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశిద్దాం.




ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక ప్రజాశక్తి దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ఇవే మా శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
SAVE PHARMACY PROFESSION
వై. శ్రీధర్ రెడ్డి
గ్రేడ్-2 ఫార్మసిస్టు, ఫార్మసి డిపార్ట్‌మెంటు,
గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ రిమ్స్, కడప


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
" ప్రతి అక్షరం ప్రజల పక్షం "
అనే నినాదంతో ముందుకు సాగుతూ...
ప్రజా సమస్యల పరిష్కారం కోసం
నిరంతరం వార్తా కథనాలను వ్రాస్తూ ...
నిజాలను నిర్భయంగా వ్రాసే పత్రిక
ప్రజాశక్తి దినపత్రిక
నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న
శుభ సందర్భంగా ప్రజాశక్తి పాఠకులకు,
సిబ్బందికి, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
ఇవే మా శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
బి. బాలచంద్రారెడ్డి
M.I.E.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, M.I. డివిజన్
మరియు కార్యాలయ సిబ్బంది
కడప, వై.ఎస్.ఆర్. జిల్లా


ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో
ప్రతిదినం అశేష పాఠకులను అలరింపజేస్తూ...
నిజాలను నిర్భయంగా వెల్లడిస్తూ...అన్ని తరాల ప్రజలను ఆలోచింపజేసి
ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవం
సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి, పాఠకులకు ఇవే మా శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
యం. మసూద్ బేగం
ప్రిన్సిపాల్ కమ్ కో-ఆర్డినేటర్, కడప
శ్రీ డా॥ పి. దౌలత్ ఖాన్
కరస్పాండెంట్, జనరల్ సెక్రటరీ,
రామాంజనేయపురం,
సబ్‌జైల్ ఎదురుగా, కడప.
హెలెన్ కెల్లర్స్ హైస్కూల్ ఫర్ డెఫ్ రీహాబిలిటేషన్ సెంటర్
హెలెన్ కెల్లర్ జూనియర్ కాలేజి ఫర్ డెఫ్
హెలెన్ కెల్లర్ కాలేజి ఆఫ్ స్పెషల్ ఎడ్యుకేషన్
హెలెన్ కెల్లర్ డిగ్రీ కాలేజి ఫర్ డెఫ్


తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల
హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక
మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు,
సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
జి.రఘునాథ రెడ్డి
టిడిపి నాయకులు
జి.లక్ష్మి రెడ్డి
టిడిపి సీనియర్ నాయకులు,
జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర్మన్
జి.మన్మోహన్ రెడ్డి
టిడిపి నాయకులు
జి.ఉమాదేవి
49వ డివిజన్ కార్పొరేటర్, టిడిపి
ఆలంఖాన్‌పల్లె, కడప.


ప్రజాశక్తి దినపత్రికకు 43వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ...
ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి
చెందాలని, విలేకర్లకు, సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
భారతీయ విజ్ఞాన్ పీఠం
హైదరాబాద్.

C M Y K

ఆకలిని అక్షరాలతో

అలంకరించిన జాషువా



గుర్రం జుషువా మరణించి 50 ఏళ్ళు పూర్తయింది. అంతకు ముందు ఒక యాభై ఏళ్ళ నుంచి ఆయన కవిత్వం రాశాడు. ఈ వందేళ్ళల్లో మన దేశంలో చాలా మార్పులొచ్చాయి. పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పాలకులు. ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఇంకా పాత బతుకులు కొనసాగుతూనే వున్నాయి. 'భిక్షవర్షీయసి' లు కనిపిస్తూనే వున్నారు. అందుకే గుర్రం జాషువా మారని నాణెంగా ఇంకా మారిపోలేదు. ఆయన ప్రాసంగికత చెదిరిపోలేదు. ఆకలి, పేదరికం, వివక్ష, అణచివేత, అస్పృశ్యత, అసమానత వంటి అసాంఘిక, అమానవీయ సాంఘిక ఆర్థిక రాజకీయ ధోరణులు కొనసాగినంత కాలం జాషువా కవిగా మనల్ని ప్రశ్నిస్తూనే ఉంటాడు.

"కనుపింపరాదన్న కరకుటాకటదూలి
క్షుభితమౌ దీన భిక్షుక చయంబు"
(జాషువా– కాందిశీకుడు)

ఆర్థిక అసమానత, శ్రమ దోపిడి, పాలక నిర్లక్ష్యం వంటి కారణాల చేత ఆకలి వ్యవస్థ ఏర్పడుతుంది. ఈ కారణాలతోనే తిరుగుబాట్లు కూడా వస్తాయి. బాధ్యత నెరిగిన రాజకీయ వ్యవస్థ ఆకలి లేని సమాజాన్ని నిర్మించుకోవాలి. ఆకలి ఏ దేశానికైనా తలవంపులు తెచ్చే సాంఘికార్థికాంశం. ఆకలి మానవ క్రౌర్యం ఫలితమే తప్ప, విధి రాత కాదు. ఆకలి ఎంత పని చేయిస్తుందో శ్రీనాథుడు 'కాశీఖండం'లో చిత్రించాడు. ఇంకా ప్రాచీన తెలుగు కవిత్వంలో అనేక సందర్భాలలో ఆకలి ప్రస్తావన వస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆకలి విస్తృతంగా చిత్రింపబడింది. అలా ఆకలిని కావ్య వస్తువుగా చేసిన ఆధునిక కవులలో గుర్రం జాషువా ఒకరు. "ఆకలి ముప్పైలు" ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న కాలంలో అభ్యుదయ సాహిత్యం పుట్టింది. జాషువా 1934 లోనే 'అనాథ' కావ్యం నుంచే ఆకలిని కవిత్వీకరించడం మొదలుబెట్టి అనేక కావ్యాలలో దానిని కొనసాగించాడు.

'అనాథ' కావ్యంలో జాషువా ఒక దళిత పేదరాలి దైన్య జీవితాన్ని చిత్రించాడు. ఆ కావ్యంలో ఆయన వేసిన ప్రశ్నలు ఆకలి రాజ్యంపైన ఎక్కు పెట్టిన బాణాలు.

"ఎవడారగించు నమతభోజనంబున
కలిసెనో యీలేమ గంజి బువ్వ
ఎవడు వాసముసేయు శంగార సౌధాన
మునిగెనో యిన్నాది పూరిగుడిసె
ఎవని దేహము మీది ధవళాంబరములలో
ఒదిగెనో యిన్నాతి ముదుక పంచె
ఎవడు దేహము సేర్చు మదు తల్పములలోన
నక్కెనో యీయమ్మ కుక్కి పడక
వసుధ పైనున్న భోగసర్వస్వమునకు
స్వామితవహించి మనుజుండు ప్రభవమందు
ఎవడపహరించె? నేమయ్యె నీమెసుఖము?
కలుషమెరుగని దీని కొడుకుల సుఖంబు?'
(జాషువా :అనాథ)

ఈ కావ్యంలో పేదరికం, అస్పృశ్యత కలిసి ఒక దళిత కుటుంబాన్ని ఆకలి కూపంగా మార్చిన తీరును జాఘువా వాస్తవికంగా ఆవిష్కరించాడు. ఆర్థిక అసమానత అతి సహజమైనదిగా భావించే సామాజిక సూత్రాన్ని కవి "సుఖ మొక్కచోట కడగండ్లొక చోటగదా వసుంధరన్" అని అధిక్షేపించాడు.

'గబ్బిలం' కావ్యంలో ఒక దళిత అభాగ్యుని మూర్తిని కళ్ళకు కట్టించాడు జాఘువా. ఆయన కూడా ఆకలి మూర్తే. 'పరమ గర్భ దరిద్రుడు' అన్నాడు జాఘువా. అతని శ్రమ ఔన్నత్యాన్ని, అతని జీవిత పరాయీకరణను ఒక చిన్న పద్యంలో ఆవిష్కరించాడు.

'వాని రెక్కల కష్టంబు లేనినాడు
సస్యరమ పండి పులకింప సంశయించు
వాడు చెమ్మటలోడ్చి ప్రపంచమునకు
భోజనము బెట్టు: వానికి భుక్తి లేదు'

ఈ కావ్యంలోనే జాఘువా 'విగ్రహాల పెళ్ళిళ్ళు చెయడానికి వందలు, వేలు ఖర్చు పెడతారుగాని, పేదల పాత్రలలో మెతుకు విదల్చరు' అని దెప్పి పొడిచాడు. ఆకలిని శాశ్వతం చేయడం కోసం కర్మ సిద్ధాంతాన్ని సష్టించిన ఒకనాటి దుర్మార్గాన్ని కూడా జాషువా ఎత్తి చూపాడు.

'కర్మ సిద్ధాంతమున నోరు కట్టివేసి
స్వార్థ లోలురు నాభుక్తి ననుభవింత్రు"

ఆకలి ముప్పైలలో ప్రజా దక్పథంతో కావ్య రచన చేసిన జాఘువా సమాజంలో ధనిక, పేద వర్గాలు వుండడాన్ని అనేక పర్యాయాలు ప్రస్తావించాడు. అరుంధతి తనయుడు 'గబ్బిలం'లో ఢిల్లీ సుల్తానుల వైభవాన్ని చెప్తూ

నిజ రాష్ట్రం బాకటదూల పేదల నోరూర భుజించినారచట ముక్తారత్న పాంత్రంబులన్' అన్నాడు.

'కాందిశీకుడు' కావ్యంలో రెండో ప్రపంచ యుద్ధకాలంలో బర్మా నుంచి బైటకు వచ్చిన యోధునికి, శ్మశానంలో కాలికి తగిలిన ఒక బౌద్ధ భిక్షువు కపాలం, అక్కడ వుండే పుర్రెలు ఎవరెవరివో వివరిస్తాడు. అందులో ఒకటి

"బిట్టు టాకటి సొదకు నగ్గంబైన కడుపేదరాలి కంకాళయష్టి' అని ఆకలి చావును ప్రస్తావించాడు జాషువా. అలాగే

'వెలితిచే శుష్కించు పేదసాదల డొక్క
ముప్పూటలనువుగా పూడుచోటు' అని
పరలోకాన్ని వర్ణించాడు. ఈ కావ్యంలోనే ఆకలి లేకుండా వుండాలంటే సంపద కేంద్రీకతం కారాదని చెప్పాడు జాషువా. సంపద కొందరి చేతుల్లో ఉండిపోవడమా సకల సమస్యలకూ మూలమని జాషువ అభిప్రాయపడ్డాడు. అందుకే 'ధనము ధాన్యంబు నొకని పెత్తనము క్రింద
కట్టువడి వ్యర్థముగ తుప్పు పట్టరాదు' అన్నాడు.

'ఓటు' అనే కవితలో ఎన్నికల సమయంలో ఆకలితో బాధ పడే పేద ప్రజల ఓట్లను డబ్బుతో కొనడాన్ని జాషువా వ్యతిరేకించాడు. 'భిక్ష' అనే కవితలో కష్ణానది మీద ప్రాజెక్టులు కట్టి ప్రజల ఆకలిని నిర్మూలించాలన్నాడు.

పేదరికం, అస్పృశ్యత అన్నవి తన గురువులని చెప్పిన జాఘువా 'స్వప్న కథ' కావ్యంలో పేదరికం, ఆకలి ఎలాంటివో చిత్రించాడు. ఆ కావ్యంలో ఒక పేద స్త్రీ భిక్షమెత్తుతుంది. అప్పుడు జరుగుబాటున్న కుటుంబాల స్త్రీలు ఎలా ప్రవర్తస్తారో వర్ణించాడు.

'ఒక లేమ కసరి కుక్కకుబోలి పులిసిన
పిడికెడెంగిలి కూడు విసిరివేయ'

ఆ స్త్రీ ఒక పూట తిని, మరో పూట పస్తుండి బతుకుతూ వుంటుంది. ఆమె పేదరికం ఎలాంటిదో కవి చెప్పాడు.

'పేదరికము పెద్ద వింత చదువుల బడి
దానిలోన లజ్జగానబడదు
ఉదరమొజ్జయగుచు నోరంతప్రొద్దులు
ఓర్మి విద్దె నేర్పుచుండు"

పేదరికం, అంటరానితనం తనకు సహనం నేర్పాయని చెప్పుకున్న జాషువా వ్యక్తిత్వం ఇక్కడ ప్రతిబింబిస్తున్నది.


గుర్రం జుషువా మరణించి 50 ఏళ్ళు పూర్తయింది. అంతకు ముందు ఒక యాభై ఏళ్ళ నుంచి ఆయన కవిత్వం రాశాడు. ఈ వందేళ్ళల్లో మన దేశంలో చాలా మార్పులొచ్చాయి. పేదరిక నిర్మూలన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు పాలకులు. పేదరిక నిర్మూలనా కార్యక్రమాలు కొంత వరకు ప్రయోజనాన్ని సాధించాయి. ఆకలి తగ్గింది. అయితే తగ్గవలసినంతగా తగ్గలేదు. పేదరిక నిర్మూలనా కార్యక్రమం ఒకప్పుడు ఎగతాళికి కూడా గురైంది. 'గరీబీ హఠావో' కాదు 'గరీబివోంకీ హఠావో" అన్నారు. పేదరిక నిర్మూలన కాదు. పేదల నిర్మూలన అని అర్థం. ఎన్ని పథకాలను ప్రవేశపెట్టినా ఇంకా పాత బతుకులు కొనసాగుతూనే వున్నాయి. 'భిక్షవర్షీయసి' లు కనిపిస్తూనే వున్నారు.

"హెచ్చిన యాకట బ్రతికియు
చచ్చిన గతి చూపరుల కసహ్యముగ బురిన్
బిచ్చం బెత్తెడు ననుగని
పిచ్చిదనుచు బేరుపెట్టి పిలిచిరి ఆ పౌరుల్"
(జాషువా : స్వప్న కథ)

ఇలాంటి సన్నివేశాలు మన సమాజంలో ఇంకా కనిపిస్తూనే వుంటాయి. అందుకే గుర్రం జాషువా మారని నాణెంగా ఇంకా మారిపోలేదు. ఆయన ప్రాసంగికత చెదిరిపోలేదు. ఆకలి, పేదరికం, వివక్ష, అణచివేత, అస్పృశ్యత, అసమానత వంటి అసాంఘిక, అమానవీయ సాంఘిక ఆర్థిక రాజకీయ ధోరణులు కొనసాగినంత కాలం జాషువా కవిగా మనల్ని ప్రశ్నిస్తూనే వుంటాడు.

– రాచపాళెం చంద్రశేఖర రెడ్డి

జాతీయ పతాక నిర్మాత పింగళి





జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య ఆగస్టు 2, 1878న దివి తాలూకా భట్లపెనుమర్రు గ్రామంలో జన్మించారు. ఆయన బాల్యం, విద్యాభ్యాసం ఇక్కడే కొనసాగింది. 12 సంవత్సరాలకే సెకండరీ విద్య పూర్తిచేసి 19 సంవత్సరాల ప్రాయంలోనే యుద్ధంలో చేరాలనే కోరికతో ముంబై వెళ్ళి సైన్యంలో చేరి ఆఫ్రికాకు వెళ్లారు. అక్కడ గాంధీజీని కలవటం, స్వాతంత్రోద్యమం పట్ల ఆకర్షితుడు కావడంతో ఇండియాకు తిరిగి వచ్చారు. అప్పటికే మద్రాసులో ప్లేగు వ్యాధి ప్రబలి ఉండటంతో దేశ ప్రజలను ఆ వ్యాధి నుంచి కాపాడాలన్న తపనతో వ్యాధి నివారణ అధికారిగా పనిచేశారు. 1904లో రష్యాను జపాన్ గెలిచిందన్న వార్త విని వెంకయ్యలోని జిజ్ఞాస మేల్కొని ఇది ఎలా సంభవం, పెద్ద దేశాన్ని ఇంత చిన్నదేశం ఎలా జయించింది అనే తపనతో జపాన్ భాష నేర్చుకుని అనర్గళంగా మాట్లాడారు. జపాన్ వెంకయ్య అని పేరు పెట్టారు ప్రజలు. ఆయనకు ఆ భాష నేర్పిన గురువుకు మన భాషను నేర్పి గురు రుణం తీర్చుకున్నారట వెంకయ్య, వారి పట్టుదల ఎంత దృఢమైనదో యువత గుర్తుంచుకోవాలి. దేశభక్తిగల వెంకయ్య 1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభల్లో పాల్గొని నాటి సభాధ్యక్షులైన దాదాబాయి నౌరోజి మన్ననలు పొంది నిర్ణయ సభ సభ్యునిగా గుర్తింపు పొందారు. వ్యవసాయంపై ఆసక్తితో పరిశోధనలు చేసి వ్యవసాయ శాస్త్రం అనే గ్రంథాన్ని ప్రజలకు అందించారు. వారి మేధా సంపత్తి నుంచి మనం ఎంతైనా నేర్చుకోవాల్సివుంది. అందుకే ఆయనను రాజకీయ ద్రష్టగా అభివర్ణించారు పెద్దలు. 1906లో కోల్‌కొతాలో జరిగిన కాంగ్రెస్ సభల్లో ఇంగ్లీషు వారిని పొమ్మంటూనే వారి జెండాను ఉపయోగించటం నచ్చని వెంకయ్య మనకంటూ ఒక జెండా కావాలనే తపనతో భారతదేశ జాతీయ పతాకం అనే గ్రంథాన్ని 1916లో మనకు అందించారు. అప్పుడు వారిని జెండా వెంకయ్యగా పిలిచే వారు. ఇలా చెప్పుకుంటూ పోతే వారి జీవిత విశేషాలు ఎన్నో స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. 1921 మార్చి 31, ఏప్రిల్ 1వ తేదీన బెజవాడలోని గాంధీనగర్‌లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ మహాసభల్లో శాంతి సౌభాగ్యాలకు చిహ్నంగా మూడు రంగులతో గాంధీజీ సమక్షంలో వెంకయ్య రూపొందించిన జెండాను ఏకగ్రీవంగా కరతాళ ధ్వనుల మధ్య ఆమోదించబడి మొదట రాట్నం ఉన్న, తర్వాత పెద్దలు ధర్మానికి గుర్తుగా అశోకచక్రంతో మన జాతీయ జెండా కీర్తి అనే ఆకాశంలో విహరిస్తూ భారతదేశం మనది అనే స్ఫూర్తిని గర్వంగా చాటుతూ రెపరెపలాడుతోంది.

పత్రిక అన్ని విభాగాల్లో పనిచేసిన డి.వి.సుబ్బారావు

ఉక్కులాంటి శరీరం, ఎప్పుడూ జ్వరున చీదని ఆరోగ్యం, రోజుకు 16 గంటలు పనిచేసినా ఆలసట లేని జవసత్వం. అలాంటి మనిషిని ఒకపక్క టిబి, రెండో పక్క క్యాన్సర్, రెండూ మహమ్మారి రోగాలే పట్టుకుని మూలుగలు పీల్చేశాయి. సంవత్సరం నుంచీ డాక్టర్లు చేసిన ప్రయత్నం ఒక ఎత్తు అయితే, డివిఎస్ స్వయంగా సంవత్సరాలుగా కూడబెట్టుకొని వచ్చిన ఆరోగ్యంతో ఈ రోగాల నెదుర్కొని చేసిన పోరాటం మరొక ఎత్తు. అయినా రోగాలే జయించాయి. అతను ఓడిపోయాడు. కాని ఓటమిని ధీరుడుగా తలవంచి అంగీకరించలేదు. అసలతని జీవితమే అంత.

పార్టీ ఉద్యమ చరిత్రలో వందల వేల మంది కామ్రేడ్స్ దేశం కోసం, ప్రజల కోసం, పార్టీ కోసం సేవ చేస్తూ చనిపోయారు. వారిలో కసాయి ప్రభుత్వ జైళ్లలోనే గుళ్ళకు బలి అయినవారున్నారు. హఠాన్మరణాలకు గురయినవారున్నారు. జైళ్లలోనే చనిపోయినవారున్నారు. జబ్బుచేసి కాలం చేసినవారున్నారు. వారంతా ప్రజా రంగాల్లో ప్రజల మధ్య పనిచేస్తూ వచ్చినవారు.


కాని కామ్రేడ్ డివిఎస్ ప్రధానంగా ఆఫీసు కార్యకర్త. కేవలం కార్యకర్త మాత్రమే కాదు, పార్టీ కార్యాలయ ఆర్గనైజర్. ఆఫీసుల్లో పనిచేయగలిగిన అనుభవంకల కార్యకర్తలు కావల్సినంత మందిలేని పరిస్థితుల్లోనే పార్టీ సంస్థను ఏర్పాటుచేసి, బాలారిష్టాలను తట్టుకొని ఆ సంస్థకు స్వరూపం ఇస్తున్న తరుణంలోనే ఈ వ్యాధికి గురయ్యారు. కాస్త తగ్గిందోలేదో మళ్లా కార్యాలయంలో హాజరు, అదివరకు మధ్యాహ్నం పూట ఇంటికి భోజనానికి వెళ్లేవారు. ఇపుడు అది కూడా మానేశాడు. భోజనం ఇంటివద్ద నుంచి తెప్పించుకొని ఆఫీసులోనే మకాం పెట్టేశాడు. ఇంతలోనే అతని స్వతంత్రాన్ని ప్రభుత్వం హరించివేసింది. ఇపుడు అతని ప్రాణాన్నే హరించివేసింది.

ఇంగ్లీషులో ఒక సామెత వుంది. మావాడికి అన్ని విద్యలూ వచ్చుగాని ఒక్కదాంట్లోనూ నేర్పరితనం లేదనేది ఆ సామెత. కామ్రేడ్ డివిఎస్ తన జీవితంలో తన ఆచరణ ద్వారా ఈ సామెతకు విలువ లేకుండా చేశాడు. సిసలైన కమ్యూనిస్టులకు చేయలేని పని అంటూ ఏదీలేదు. పార్టీ ఇచ్చిన ప్రతీ బాధ్యతను నిర్వహించడంలో ఆయా విద్యలను నేర్చుకోవటమేకాదు : వాటన్నిటిలోనూ సెభాష్ అనేంత నైపుణ్యాన్ని, సామర్థ్యాన్ని సంపాదించాడు.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ జనరల్ మేనేజర్గా, విశాలాంధ్ర భవన నిర్మాణ బాధ్యుడిగా, ప్రెస్ మేనేజర్గా, సంపాదకుడిగా అన్నిటిలోనూ పనిచేశాడు. పై పనులన్నీ ఒకదానికొకటి సంబంధంలేని పనులు. ఒక్కొక్క పనిలో ఒక్కో రకమైన అనుభవం, నేర్పరితనం కావాలి. ఆ పనులన్నీ చేస్తూనే, అనుభవాన్ని సంతరించుకొన్నాడు. నైపుణ్యాన్ని సంపాదించాడు.

కార్యసాధకుడు డివిఎస్

అతను చదివిన బిఎ పుస్తకంలో ఒక ప్రచురణాలయం ఎలా నిర్వహించాలో లేదు. ఆ ప్రచురణాలయాన్ని నిర్వహించినపుడు భవన నిర్మాణం ఎలా సాగించాలో నేర్చుకోవటానికి అవకాశాలు లేవు. భవన నిర్మాణానికి, ఒక ప్రెస్ను నడిపించడానికి సంబంధంలేదు. ఈ పనులన్నింటికీ పత్రికా సంపాదకత్వానికి ఉత్తర, దక్షిణ ధృవాలకున్నంత దూరం. ఒకదానికొకటి పొంతనలేదు. ఈ పనులన్నీ పార్టీ ఇచ్చిన బాధ్యతలను ఎలా నిర్వహించటమో, కాదు కాదు – ఎలా విజయవంతంగా నిర్వహించటమో మాత్రమే తెలుసునుగాని చేతకాదని, అదేదో టెక్నికల్ పని అని, అంత భారం తాను నిర్వహించలేననే భీరువుకాదు. అదే కమ్యూనిస్టులలోని ప్రత్యేక లక్షణం. అలాంటి శక్తిని, పట్టుదలను, దీక్షను


డివి సుబ్బారావు

సంతరించుకోవడం అందరు కమ్యూనిస్టులూ అంత సులువుగా సాధించలేని పని. కాని కామ్రేడ్ డివిఎస్ సాధించాడు. అందుకనే అతన్ని మనం సంస్మరించుకొంటున్నాం. వాస్తవంగా చెప్పాలంటే విశాలాంధ్ర ప్రచురణాలయం రాష్ట్రంలోనే కాదు, మొత్తం దక్షిణ భారతంలోనే ఒక ప్రధాన సంస్థగా గుర్తింపు సంపాదించుకోగలిగిందంటే, స్వతంత్ర ఆర్టు ప్రింటర్స్లో అచ్చు వేయించుకోవటమంటే పనితనాన్ని కోరే వారే అక్కడకు వెళ్తారనే పేరు సంపాదించుకోగలిగిందంటే దానికి పునాదులు వేసిన ముఖ్యుల్లో కామ్రేడ్ డివిఎస్ ఒకరు. ఈ సంస్థలన్నీ నిర్వహించటంలో బయట అనేక వ్యాపార సంస్థలతో, బ్యాంకులతో, అధికారులతో సంబంధాలు ఏర్పరచుకోవటం అత్యవసరమైంది. వ్యాపార సంస్థల నిర్వహణ కమ్యూనిస్టుపార్టీకి అదే మొదటి అనుభవమైనా, కామ్రేడ్ డివిఎస్ ఆ బాధ్యతను ఎంతో నేర్పుతో నిర్వహించారు.

పార్టీలో వచ్చిన బేధాభిప్రాయాలను అవకాశంగా తీసుకొని డాంగేయులు విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున నడిచే సంస్థలను తమ జేబు సంస్థలుగా చేసుకొని కామ్రేడ్ డివిఎస్ తదితరులు బయటకు వెళ్లటంకన్నా మరో మార్గం లేకుండా చేశారు. నాయకత్వం చెప్పినంత మాత్రాన దానిలో నిజానిజాలతో పనిలేకుండా ఒక తలనెరిసిన సోదరుడు గంగిరెద్దులా తలూపి కామ్రేడ్ డివిఎస్ డబ్బు తిన్నాడన్న ఆరోపణ చేశాడు. అలా చేసినందుకు ప్రతిఫలంగా ఆయనకు ఆయన పనిచేసే విభాగంలో పట్టం కట్టారు. ఇదిచూచి, ఆయనకన్నా ఎంతోకాలం ముందునుంచి ఆ విభాగంలో పనిచేస్తూ వారి రాజకీయాలనే అనుసరిస్తున్న మిత్రుడు విసుగుచెంది సంస్థను విడిచిపెట్టి వెళ్లిపోయాడు.

కామ్రేడ్ డివిఎస్ అతని మిత్రులు వదలివెళ్లిన తర్వాత ఆ సంస్థలో ఏమి జరుగుతున్నదీ తెలుసుకోవటానికి ఇది ఒక ఉదాహరణ మాత్రమే. ఈ సంస్థల నిర్మాణం, నిర్వహణలో 10–12 సంవత్సరాలపాటు సంపాదించిన అనుభవంతో జనశక్తి వారపత్రికను స్థాపించడంలో కామ్రేడ్ డివిఎస్ ప్రధాన పాత్ర పోషించాడు. జనశక్తి ద్వైవారపత్రికగా మారినపుడు ఇతర పనులతోపాటు సంపాదకవర్గంలో కూడా చేరి పనిచేస్తూ పార్టీ విధానాన్ని ముఖ్యంగా ఆర్థిక సమస్యలకు అన్వయిస్తూ అనేక వ్యాసాలు రాశాడు. కామ్రేడ్ డివిఎస్ 20 సంవత్సరాలపాటు పార్టీలో పనిచేశాడు. కాని ఆ 20 సంవత్సరాల్లో అతను 40 సంవత్సరాలు చేయగలిగినంత పనిచేశారు. అతని పార్టీ చైతన్యానికి ఇదొక నిదర్శనం. తాను అంతపనిచేస్తూ, ఇతరులు కూడా పనిచేయాలనేదే అతని తాపత్రయం. అలా పనిచేయకపోతే అతను ఏ విభాగంలో బాధ్యత వహించి పనిచేస్తుంటే ఆ విభాగంలో కామ్రేడ్స్పట్ల తన అసంతృప్తిని ప్రకటించేవాడు. ఈ వైఖరిని కొంతమంది కామ్రేడ్స్ అర్థం చేసుకోలేకపోయి వుండవచ్చు. కాని కార్యాలయాల్లో హోల్టైమర్లు ఎలా పనిచేయాలో అతన్ని చూసి నేర్చుకోవాల్సి వుంది.

పార్టీలో రివిజనిజం పట్ల అతని అసహ్యానికి, కోపానికి అవధులులేవు. అతను పార్టీ సభ్యులందరికీ కామ్రేడ్ కనగాల కుటుంబరావుతో కలిసి రాసి పంపిన బహిరంగ లేఖ అందుకో మచ్చుతునక. 1964లో జరిగిన రాష్ట్ర పార్టీ మహాసభలో కామ్రేడ్ డివిఎస్ను కార్యవర్గానికి పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నదంటే, పార్టీ ఆయన ప్రజ్ఞావిశేషాలను గుర్తించిందనేది విదితం.

కామ్రేడ్ డివిఎస్ వజ్రసంకల్పుడు కాబట్టే ఎంతో ప్రధాన పాత్ర వహిస్తున్నాడు కాబట్టే అతనిపై నందా కన్నుపడింది. అతన్ని డిటెయిన్ చేసినా కూడా అతను వేసిన పునాదులు గట్టివి కాబట్టే నేడు కామ్రేడ్స్ జనశక్తి పత్రికను విజయవంతంగా నిర్వహించుకొని పోగలుగుతున్నారు.

ఇదే మా శపథం

కామ్రేడ్ డివిఎస్ లేనిలోటు తీర్చటం సులభం కాదు. కాని కామ్రేడ్స్ ఆ పని సాధించగలం. ప్రజాశక్తి ప్రెస్ను విజయవంతంగా నిర్వహించిన కామ్రేడ్ నాగులపల్లి కోటేశ్వరరావును కాంగ్రెస్ ప్రభుత్వం కాల్చి చంపింది. ప్రజాశక్తి, విశాలాంధ్ర మరింత బలీయంగా అవతరించాయి. ఆ పరిణామంలో డివిఎస్ నిర్వహించింది ఒక ముఖ్యపాత్ర. కామ్రేడ్ డివిఎస్ జనశక్తిని విజయవంతంగా నిర్వహిస్తుండగా కన్నుమూశాడు. చరిత్ర పునరావృతమవుతోంది. జనశక్తి నిజమైన ప్రజాశక్తిగా విజృంభిస్తుంది. సందేహం లేదు. ఆ ప్రజాశక్తి విజృంభించినపుడు ప్రజా విద్రోహులు, పార్టీ విద్రోహులు అందులో శలభాల్లాగా మాడిపోతారు. ఆ ప్రజాశక్తి విజృంభించడానికే మనం ఎడతెగని కృషిచేసి దాన్ని సాధించాలి. అలాచేస్తేనే మనం డివిఎస్కు నిజమైన జోహార్లు అర్పించగలం. అతని భార్య భిక్షావతి కామ్రేడ్ డివిఎస్కు సమమైన ఉజ్జీ.

'బాష్పాంజలి' నాడు అజ్ఞాతంగా వున్న నందూరు ప్రసాదరావుగారు రాశారు. ◆

పత్రికలపై కేంద్రం దాడి



కేంద్రప్రభుత్వం వార్తా పత్రికలు, మేగజైన్లకు ఉపయోగించే న్యూస్ ప్రింట్ దిగుమతిపై 10 శాతం కస్టమ్స్ సుంకాన్ని పెంచడం దురదృష్టకరం. ఇప్పటికే నిర్వహణ వ్యయం పెరిగి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పత్రికలకు ముఖ్యంగా చిన్న పత్రికలకు ప్రభుత్వ నిర్ణయం తలకు మించిన భారంగా మారుతుంది. కస్టమ్స్ సుంకాన్ని ఒక్కసారిగా పదిశాతం పెంచడం పత్రికలపై ప్రభుత్వదాడిగా పరిగణించాలి. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం బాగా తగ్గిపోయి పత్రికలు ఆర్థికంగా దెబ్బతింటున్నాయి. డిజిటల్ మీడియా బాగా విస్తరించడంతో పత్రికల్లో ప్రకటనలు తగ్గిపోయాయి. పెద్ద పత్రికల్లో చాలా భాగం ప్రభుత్వకనుసన్నల్లోనే వుంటున్నాయి. మీడియా సంస్థలు క్రమంగా గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోకి పోతున్నాయి. ప్రభుత్వాల నుంచి ఇతరత్రా పెద్దఎత్తున రాయితీలు పొందుతున్న బడా పారిశ్రామిక వేత్తలు వారి ఆధీనంలోని మీడియా సంస్థల్లో వచ్చే లాభనష్టాలను లెక్క చేయరు. ప్రభుత్వం ప్రకటనల రూపంలోనూ ఇతరత్రా రాయితీల ద్వారా వారికి సహాయపడుతూనే వుంది. ఎటొచ్చీ మీడియం, చిన్న పత్రికల నిర్వహణే ప్రమాదంలో పడుతుంది. అధికారంలో వున్నవారు తమ అభిప్రాయాలు, ఆలోచనలు తప్ప మరొక ఆలోచన ప్రజల్లోకి వెళ్లేందుకు ఇష్టపడడం లేదు. న్యూస్ ప్రింట్పై అదనపు పన్నులు విధించడం వల్ల పాలకుల పట్ల విమర్శనాత్మకంగా వ్యవహరించే పత్రికలను అదుపు చెయ్యడానికి ప్రభుత్వం పూనుకొంది. ఏటా దేశంలో ఉత్పత్తి అయ్యే న్యూస్ప్రింట్ పది లక్షల టన్నులు మాత్రమే. దేశంలోని వార్తా పత్రికలు, మేగజైన్లకు ఏటా 25 లక్షల టన్నుల న్యూస్ప్రింట్ అవసరం. అందుకని న్యూస్ప్రింట్ అవసరాల కోసం ఖచ్చితంగా దిగుమతులపై ఆధారపడాల్సిందే.

తమకు వ్యతిరేకంగా వార్తలు రాస్తున్న కొన్ని పత్రికలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటనలను నిలిపివేసింది. ఇలాంటి పరిస్థితుల్లో న్యూస్ ప్రింట్పై అదనపు పన్ను విధించడం వెనుకవున్న ప్రభుత్వ లక్ష్యం స్పష్టంగా అర్థమవుతోంది. ప్రజాసమస్యలను, పక్కకునెట్టి తమకు అనుకూల వార్తలను మాత్రమే ప్రజలకు చేరేలా చేయడానికే ప్రభుత్వం పత్రికలపై ఇలాంటి దాడికి పూనుకొంది. పత్రికా స్వేచ్ఛను, సమాచారం తెలుసుకొనేందుకు ప్రజలకున్న హక్కును కాపాడాలనుకొనేవారెవ్వరూ ఇలాంటి విధానాలను సమర్థించజాలరు. ఇలా పత్రికలను అదుపుచేయాలనుకోవడం పత్రికా స్వేచ్ఛపై దాడిగానే భావించాలి. కేంద్రప్రభుత్వం మరో వైపున వర్కింగ్ జర్నలిస్టుల, మొత్తం కార్మికవర్గం హక్కులను హరించేందుకు ప్రయత్నిస్తోంది. 44 కార్మికచట్టాల స్థానే నాలుగు కోడ్లను ప్రవేశపెట్టాలనే ప్రయత్నం చేస్తున్నది. దేశవ్యాప్తంగా కార్మికుల, ఉద్యోగుల, జర్నలిస్టుల, పత్రికల్లో పనిచేసే ఇతర సిబ్బంది హక్కులు కాపాడుకొనేందుకు జరుగుతున్న పోరాటంలో మన వంతు పాత్రను నిర్వహించాల్సిన అవసరం ఉంది. ◆


ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
" ప్రతి అక్షరం- ప్రజల పక్షం " అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
బి.హెచ్.ఇలియాస్
వైఎస్ఆర్‌సీపీ గల్ఫ్ కన్వీనర్
ముమ్మడి బాలిరెడ్డి
వైఎస్ఆర్‌సీపీ కువైట్ కన్వీనర్


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ తాజా, పసందైన వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ఆమూరి బాలదాసు
టిడిపి కడప జిల్లా అధికార ప్రతినిధి
కడప.



ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
సామాన్యుడిని ఆలోచింపజేసే దినపత్రిక, విజ్ఞానం, వివేకం, వికాసం పెంచే తెలుగు పత్రికా రంగంలో ప్రజా పక్షపాతిగా పేరొంది ప్రజల హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న ప్రజాశక్తి దినపత్రిక నిజాన్ని నిర్భయంగా ఎలుగెత్తి చాటుతూ... ప్రజా సమస్యలు పరిష్కారం దిశగా వార్తలు ప్రచురిస్తూ ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక 43వ వార్షికోత్సరం జరుపుకుంటున్న శుభసందర్భంగా ఇవే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం
ఆర్.శ్రీనివాస రెడ్డి(వాసు)
టి.డి.పి. పొలిట్ బ్యూరో సభ్యులు,
కడప.

కార్పొరేట్ల గుప్పిట్లో మీడియా

'మీడియా సంస్థలు నిష్పక్షపాతంగా ఉండాలి. వాస్తవాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్పాలి. ఎటువైపు మొగ్గు చూపకూడదు..' ఇది సాధారణంగా ప్రజల్లో ఉండే అభిప్రాయం! దీనికి తగ్గట్టుగానే వివిధ మీడియా సంస్థల ప్రచారం కూడా ఉంటుంది. తాము మాత్రమే నిఖార్సైన నిజాలు చెబుతామని, జర్నలిజానికి ప్రాణ ప్రతిష్ఠ చేస్తామని, ప్రజల కళ్లు, చెవులు అన్నీ తామే అవుతామని గొంతు చించుకుంటాయి! అదే వాస్తవమైతే ఇన్ని మీడియా సంస్థలు ఎందుకు? ఒక్కటే సరిపోతుంది కదా! ఈ మీడియా సంస్థలన్నీ ఏం చేస్తున్నాయి? ఉమ్మడి అజెండా ఏమైనా ఉందా? వీటిని నడిపిస్తున్న శక్తి ఏమిటి? తమను తాము ప్రధాన స్రవంతిగా చెప్పుకునే ఈ సంస్థలు ఎవరి కోసం పనిచేస్తున్నాయి?

పాత్రికేయరంగ నిష్పక్షపాతంపై చర్చ ఈ నాటిది కాదు. పత్రికలు పుట్టినప్పటినుండి ఈ అంశంపై వాదోపవాదనలు సాగుతూనే ఉన్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాల్లో 18వ శతాబ్ధంలోనే ఈ చర్చ ప్రారంభ మైంది. పత్రికలు పక్షపాత ధోరణితో వ్యవహరి స్తున్నాయని, కార్మికులు, పేదలకు సంబంధిం చిన అంశాలను పట్టించుకోవడం లేదనే అభిప్రాయాలు అప్పుడే వ్యక్తమ య్యాయి. చరిత్ర ప్రసిద్ధి గాంచిన రష్యా విప్లవానికి ముందు లెనిన్ రాసిన 'ఏం చేయాలి?' లో కార్మికవర్గానికి, దానికి నాయకత్వం వహించే పార్టీకి ప్రత్యేకంగా ఒక పత్రిక ఉండాలని, దానిని జనబాహుళ్యంలోకి విస్తారంగా తీసుకు పోవాలని సూచించిన విషయం తెలిసిందే. బ్రిటిష్ పాలనలో ఉన్న మన దేశంలో స్వాతంత్ర సాధనే లక్ష్యంగా వివిధ భాషల్లో అనేక పత్రికలు ఆవిర్భంచాయి. మన రాష్ట్రానికి వస్తే 'పెట్టుబడికి..కట్టుకథకు పుట్టిన విషపుత్రిక' అని మహాకవి శ్రీశ్రీ అభివర్ణించారు. ఈ ఉదాహం´ణలన్ని ఆవిర్భావం నుండి మీడియా సంస్థల ప్రస్థానం సాగుతున్న తీరును గుర్తు చేయడానికే! ఒకప్పుడు వ్యక్తులకు, సంస్థలకు పరిమితమైన మీడియా సంస్థల్లోకి కార్పొరేట్ యాజమాన్యాలు అడుగిడాయి. వీటితో పాటే, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవహిస్తోంది. ఈ నిధుల ప్రవాహానికి అనుగుణంగా వాటి ఉద్దేశాలు, లక్ష్యాలు మారిపోతున్నాయి.

పెట్టుబడీదారి వ్యవస్థకు కేంద్రస్థానంగా ఉన్న అమెరికాలో చోటుచేసుకున్న మార్పులను పరిశీలిస్తే మీడియా ప్రస్తానం ఎలా సాగుతోందో అర్థం చేసుకోవచ్చు. 1730వ దశకంలో చాలా తక్కువ సంఖ్యలోనే దిన పత్రికలు అక్కడ ప్రచురితమయ్యేవి. దాదాపుగా అన్ని వ్యక్తుల ఆధీనంలో నడిచేవే! స్థానిక ప్రభుత్వాల మీద విమర్శలు, ప్రజా సమస్యకు పెద్దపీటవేసేవి. ఈ రాతలను సహించలేక 1734లో న్యూయార్క్ గవర్నర్ జాన్‌పీటర్ జెంజర్ అనే సంపాదకుడిపై క్రిమినల్ కేసులు పెట్టారు. ఈ కేసులకు వ్యతిరేకంగా చేసిన జాన్‌పీటర్ చేసిన పోరాటం పత్రికా స్వేచ్ఛ అంశాన్ని మొట్టమొదటిసారిగా అమెరికాలో తెరపైకి తెచ్చింది. 1760 –70 సంవత్సరాల నాటికి వివిధ రాష్ట్రాల్లో 24 వారపత్రికల ప్రచురణ ప్రారంభమైంది. ఈ పత్రికలన్నీ కలిసి నెట్‌వర్క్‌గా ఏర్పడి వార్తలను పంపిణీ చేసుకునేవి. 1790లో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పాటైన తరువాత సిద్ధాంత ప్రచారం కోసం రెండు పార్టీలు విడివిడిగా పత్రికల ముద్రణ చేపట్టాయి. జాతీయస్థాయి నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేశాయి. తమ పార్టీ భావజాలాన్ని ప్రచారం చేయడం, ప్రత్యర్థి పార్టీ మీద దాడి చేయడం వీటి ప్రధాన కర్తవ్యం.కరపత్రాలను కూడా అవి ముద్రించేవి. ఈ మీడియావార్‌లో భాగంగానే నియంత్రణకోసం అధికారంలో ఉన్న పార్టీలు చట్టాలు కూడా చేసేవి. 1798లో అధికారంలో ఉన్న ఫెడరలిస్టులు చేసిన ఒక చట్టం కారణంగా రిపబ్లిక్ పార్టీకిచెందిన దాదాపు 24 మంది పత్రికల సంపాదకులు, సిబ్బందిపై కేసులు పెట్టి జైళ్లపాలుచేశారు. 1850వ సంవత్సరపు అధికారిక లెక్కల ప్రకారం ఈ రెండు పార్టీలు దేశవ్యాపితంగా 1,630 పత్రికలను వెలువరించేవి. రెండు పార్టీలకు సంబంధం లేకండా 83 పత్రికలు ఉన్నప్పటికీ వీటి స్వతంత్రత ప్రశ్నార్థకమే! ఎప్పటికప్పుడు అందే ప్రయోజనాల ఆధారంగా వీటి మొగ్గు మారేవన్న విశ్లేషణలు ఉండేవి. 20వ శతాబ్ధపు ప్రారంభానికే అమెరికా పత్రికారంగంపై వాణిజ్యప్రకటనల ప్రభావం కనిపించింది. పత్రికల్లో రాజకీయ వార్తల నిడివి తగ్గి వాణిజ్య అంశాలకు ప్రాధాన్యత పెరిగింది. పత్రికలు ఆదాయ వనరుల కోసం వాణిజ్యసంస్థలపై ఆధారపడటంతో రాజకీయ నేతల అవినీతిపై కథనాలు పెరిగాయి. కొంతమేరకు ప్రజా సమ స్యలు చర్చకు వచ్చాయి. అదే సమ యంలో వాణిజ్య ప్రకటనలు ఇస్తున్న సంస్థల ప్రయోజనాలకు పెద్దపీట వేయడం, అవి చేసే నేరాలను చూసీ చూడనట్టు వదిలివేయడం ప్రారంభమైంది. రేడియో, టెలివిజన్ల రంగ ప్రవేశం, ప్రచురణ రంగంలో వచ్చిన మార్పు లతో పత్రికల యాజమాన్యాలకు అవసరమైన నిధుల సమకూర్చుకోవడమే అత్యంత ప్రాధా న్యంగా మారింది. దీనికను గుణంగా ప్రచు రించే అంశాల్లో మార్పులు చోటుచేసుకునేవి. ఇంటర్‌నెట్ రాకతో పోటీ మరింత పెరిగింది. అనేక పత్రికలు మూత పడ్డాయి. అప్పటివరకు ప్రకటనల ద్వారా పత్రికా రంగాన్ని పరోక్షంగా నడిపించిన కార్పొరేట్ సంస్థలు నేరుగా మీడియా రంగంలోకి అడుగుపెట్టాయి. భారీ పెట్టుబడులతో వార్తా, వినోద ఛానళ్లు, వెబ్‌సైట్లు, రేడియో స్టేషన్లతో తో పాటు దిన, వార పత్రికలను ప్రచురించే కార్పొరేట్ మీడియా గ్రూపులు ఆవిర్భవించాయి. 1993లో 90శాతం మీడియా 50 కంపెనీల చేతుల్లో ఉండేవి. ఇప్పుడు 4 కంపెనీలు 90శాతం అమెరికా మీడియాను స్వాధీనం చేసుకున్నాయి. సంఖ్యాపరంగా ఎన్నో పత్రికలు, ఛానళ్లు, రేడియో, స్టేషన్లు ఉన్నట్టు కనిపించినప్పటికీ వీటిని నడిపించే అదృశ్య హస్తం మాత్రం ఆ నాలుగు కంపెనీ లదే! బ్రిటన్‌లో 1986 వరకు 9 బహుళజాతి సంస్థలు 200 రకాల వార్తా పత్రికలు, మ్యాగజైన్లను ప్రచురించేవి. ప్రస్తుతం మూడు కంపెనీల చేతుల్లో 80 శాతం పైగా మీడియా రంగం కేంద్రీకృత మైంది. ఇప్పుడు న్యూస్ రూమ్‌లలో వార్తలు, విశ్లేషణలపై చర్చ జరగదు. తమ భావజా లానికి అనుగుణంగా పాఠకులను ప్రభావితం చేసేలా సమాచారాన్ని ఎలా వండివార్చాలన్నదే కీలకం! దీని వెనుక ఎవరి ప్రయోజనాలు దాగున్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు!



భారత్‌లో ఇలా ...

వలసపాలనకు వ్యతిరేకంగా స్వాతంత్ర సాధనే లక్ష్యంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో ప్రారంభమైన అనేక పత్రికలు ప్రారంభం నుండే కాంగ్రెస్‌కు అనుకూల వైఖరిని తీసుకున్నాయి. స్వాతంత్ర పోరాటం లోని భిన్నస్వరాలను వినిపించకుండా చేసే ప్రయత్నం చేశాయి. విప్లవకారుల పాత్రను, వారి కార్యక్రమాలను సాధ్యమైనంత తక్కువ చేసి చూపాయి. స్వాతంత్రానంతరం వాటి వర్గ స్వభావాన్ని బహిరంగంగా ప్రదర్శించడానికి ఏ మాత్రం వెనుకంజవేయలేదు. మన రాష్ట్రానికే వస్తే ఆ పోరాటంలోనే పురుడుపోసుకున్న

ఒక పత్రిక అమృతాంజన్ విక్రయాలకు, కమ్యూనిస్టులపై విష ప్రచారానికే పెద్దపీట వేసింది. దేశ వ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితి నెలకొనడం యాధృశ్చికం కాదు. పత్రికా యాజమాన్యాల వర్గదృష్టే దీనికి కారణం. దీనర్థం ప్రజల సమస్యలు అసలు ప్రస్తావనకు రావని కాదు. వాటికి చాలా సందర్భాల్లో పెద్దపీట కూడా లభిస్తుంది. అయితే, సమస్య వెనుక ఉన్న అసలు కారణాన్ని మాత్రం విశ్లేషించకుండా పదాడాంబరాలతో కప్పివేయడమే కనిపిస్తుంది. లేనిపక్షంలో అస్థిత్వ వాదాలకు దారితీసేలా కథనాలు ప్రచురణ జరుగుతుంది. ఆర్థిక సంస్కరణల ముందు వరకు పత్రికలకు ప్రధాన ఆదాయ వనరులు వివిధ వాణిజ్యసంస్థలు ఇచ్చే ప్రకటనలే! ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయం కోసం కొన్ని వార్తలను తొక్కిపెట్టడం వంటి సంఘటనలు అప్పుడప్పుడు చోటుచేసుకునేవి. ఆర్థిక సంస్కరణల తరువాత ఈ పరిస్థితిలో గణనీయమైన మార్పు వచ్చింది. సంస్కరణల ఫలితంగా పెద్దఎత్తున డబ్బుపోగేసుకున్న రాజకీయ నేతలు, కార్పొరేట్ సంస్థల యజమానులు మీడియాపై కన్నేశారు. ఫలితంగా దేశవ్యాప్తంగా మీడియా సంస్థల అంతర్గత పొందికలో భారీ మార్పు చోటుచేసుకుంది. అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ప్రవాహం మొదలైన తరువాత ఈ పరిస్థితి మరింత స్పష్టంగా కనపడుతోంది. అనేక మీడియా సంస్థలు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ కార్పొరేట్ల గుప్పెట్లోకి వెళ్లిపోయాయి. రిలయన్స్ ప్రస్థానం సాగిన తీరే దీనికి నిదర్శనం. 1993లో నెట్‌వర్క్ 18 పేరుతో మీడియా రంగంలోకి ప్రవేశించిన రిలయన్స్ ఇప్పుడు భారతీయ మీడియా రంగాన్ని ప్రత్యక్షంగానూ. పరోక్షం గానూ శాసిస్తోంది. విక్రయాలు, విలీనాలతో అన్ని ప్రాంతీయభాషల్లోకి ప్రవేశించింది. ఈ గ్రూపు ఆధీనంలో దేశవ్యాప్తంగా వివిధ రకాల ఛానళ్లు దాదాపు 70 నడుస్తున్నట్లు అంచనా. మరో ఆరేడు ఛానళ్లను తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మిగిలిన మీడియా సంస్థల్లోనూ ఇదే విధంగా కార్పొరేట్ శక్తులు, పెట్టుబడీదారులుగా మారిన రాజకీయ నేతలు ప్రవేశించారు. దాదాపు 80శాతం భారతీయ మీడియా కార్పొరేట్ సంస్థల కన్నుసన్నల్లో నడుస్తున్నట్లు అంచనా.

ఫలితం ఏమిటి?

కార్పొరేట్ల ప్రభావం పెరగడంతో వాటి ప్రయోజనాల పరిరక్షణే మీడియా సంస్థలకు కీలకంగా మారింది. మరోవైపు ఆదాయం కోసం ఎంతకైనా దిగజారే ధోరణి పెరిగింది. రిలయన్స్‌కు వ్యతిరేక కథనాలు మెజార్టీ పత్రికల్లోనూ, ఛానళ్లలోనూ కనపడకపోవడం ఒక ఉదాహరణకాగా, కోబ్రాపోస్ట్ ఇటీవల నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్‌లో ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా మతోన్మాదాన్ని పెంచే కథనాలను ఇవ్వడానికి అనేక మీడియా సంస్థలు అంగీకరించడం మరో ఉదాహరణ. ఇలా అంగీకరించిన వాటిలో దేశ ప్రజలు ప్రతిష్టాత్మకంగా భావించే సంస్థలు కూడా ఉండటం గమనార్హం. ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పుడు అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడీ ఫాసిస్టు ధోరణులను పెంచడానికి కూడా వెనుకాడదని ఆర్థికవేత్తలు చెబుతారు. 2014 ఎన్నికల సందర్భంగా భారత్‌లోని కార్పొరేట్లు బిజెపికి అనుకూల వైఖరి తీసుకున్న సంగతి తెలిసింది. అధికశాతం మీడియా సంస్థలు కూడా ఇదే వైఖరిని తీసుకోవడం యాధృశ్చికమేమి కాదు. నరేంద్రమోడీ నేతృత్వంలో గుజరాత్‌లో అద్భుతాలు జరిగిపోయాయన్న భ్రమలను ఒక వ్యూహం ప్రకారం అనేక మీడియా సంస్థలు అప్పట్లో ప్రచారంలోకి తెచ్చాయి. ఆ తరువాత వాస్తవాలు వెలుగులోకి వచ్చినా వాటిని పట్టించుకోలేదు. నోట్లరద్దు, జిఎస్‌టిలతో బ్రహ్మాండం బద్దలవుతుందన్నట్లుగా బిజెపి చేసిన ప్రచారానికి బాకా ఊదింది కూడా ఈ సంస్థలే! ఇప్పుడు వెలుగులోకి వస్తున్న ప్రజల కష్టనష్టాలను తప్పనిసరి పరిస్థితుల్లో చెప్పాల్సివస్తున్నా వాటివెనుక దాగిఉన్న అసలు కారణాన్ని మాత్రం చెప్పడం లేదు. దళితులు, మైనార్టీలపై దాడులు, విద్యకాషాయి కరణ, ప్రబలుతున్న నిరుద్యోగం వంటి అంశాల్లోనూ మీడియా పాక్షికంగానే స్పందించిన విషయం తెలిసిందే. పెట్టుబడి ప్రయోజనా లకనుగుణంగా పాలకపార్టీ పట్ల కార్పొరేట్ల వైఖరి మారితే ఈ మీడియా సంస్థల వైఖరి కూడా మారుతుంది. వాస్తవానికి సరళీకరణ ఆర్థిక విధానాల దుష్ఫలితాలపై మొదటినుండి మీడియా శీతకన్నే వేసింది. పెట్టుబడి ప్రయోజనాల కనుగుణంగా అమెరికా అనుకూల వైఖరిని తీసుకుంది. అణు ఒప్పందానికి వ్యతిరేకంగా వామపక్షాలు యుపిఎ నుండి బయటకు వచ్చినప్పుడు, దేశ వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం నిర్వహించినప్పుడు మీడియా స్పందన అంతంతమాత్రమే! అమెరికాకు జూనియర్ పార్టనర్‌గా పాలకులు దేశాన్ని మార్చివేస్తున్నా చూసీచూడనట్లు వ్యవహరించడం కూడా కార్పొరేట్ల ప్రయోజనాల పరిరక్షణ కోసమే !

ఉత్తమ వైద్య కళాశాలగా తీర్చిదిద్దుతా

ఈ ఏడాది నుంచి అదనపు పీజీ కోర్సులు
ఆధునిక వైద్య పరికరాల కొనుగోలుకు అనుమతి
ఒకటి నుంచి యుజి, ఐదు నుంచి పీజీ తరగతులు
జిజిహెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖ వెల్లడి





ప్రజాశక్తి - కడప ప్రతినిధి

జిజిహెచ్ వైద్యకళాశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం. ఆధునిక కోర్సులకు అనుమతి మొదలు ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, పెరిగిన మెడికల్ సీట్ల నేపథ్యంలో జిజిహెచ్ వైద్యకళాశాల అభున్నతికి నిదర్శనం. దీంతోపాటు వైద్యవిద్యార్థుల బోధన, బోధనేతర అవ సరాలు, వసతి సదు పాయాల కల్పనపై దృష్టి సారించాం. వైద్య ప్రమా ణాల మెరుగుదలకు అవసరమైన విధానాలను అమలు చేయడంపై దృష్టి సారిస్తాం. ఫలితంగా నిపుణులైన వైద్యనిపుణులను అం దించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. 2006లో రిమ్స్ పేరుతో ఏర్పా టైన వైద్య కళాశాల అంచెలంచెలుగా కోర్సులను, ప్రమాణాలను పెంచుకుంటూ ఎదుగు తున్న క్రమాన్ని అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొంటున్న జిజిహెచ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.సురేఖతో ప్రజాశక్తి ముఖాముఖి.

యుజి, పీజీ కోర్సుల వివరాలు తెలపండి?

ప్రభుత్వ జనరల్ వైద్య కళాశాలలో ఇడబ్ల్యుఎస్ కోటా ను అమలు చేసిన నేపథ్యంలో 2023-24 అకడమిక్ ఇయర్‌లో 175 ఎంబిబిఎస్, 113 పీజీ సీట్లు ఉన్నాయి.

కొత్త కోర్సుల అమలుపై మాట్లాడండి?

2023-24 అకడమిక్‌ఇయర్‌లో 11 కొత్త కోర్సులను ప్రవేశపెట్టనున్నాం. ఈమేరకు లెటర్ ఆఫ్ పర్మిషన్ లభించింది. ఇందులో ప్రధానంగా బయోకెమిస్ట్రీ, పాథాలజీ, ఫర్మకాలజీ, ఎస్‌పిఎం, ఫోరెన్సిక్ మెడిసిన్, ఫల్మనరీ మెడిసిన్, రేడియోలజీ, సైక్రియాట్రీ, రేడియో ఆంకాలజీ, ఎమర్జెన్సీ మెడిసిన్ కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.

యుజి, పీజీ తరగతులు ప్రారంభమెప్పుడు?

జిజిహెచ్ వైద్యకళాశాలలో సెప్టెంబర్ ఒకటి నుంచి ఎంబి బిఎస్, ఐదు నుంచి పీజీకోర్సులను తరగతులను ప్రారం భించనున్నాం. ఈమేరకు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడమైంది.

ఆధునిక పరికరాల ఏర్పాటు గురించి చెప్పండి?

జిజిహెచ్ వైద్య కళాశాలకు కొత్త కోర్సుల అమలు నేపథ్యంలో డిసెంబర్ నాటికి ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయ నున్నాం. ఇందులోభాగంగా బ్రాచిథెరఫీ, టెలిథెరఫీ, రేడియేషన్ సాఫ్టీ పరికరం, సైరోమీటర్, లైట్‌సోర్స్, ఫ్లోరో స్కోపీ యూనిట్, మెమోగ్రఫీ డిజిటల్ యూనిట్ మొదలగు పలు ఆధునిక పరికరాలను ఏర్పాటు చేయనున్నాం.

వైద్యకళాశాల అభివృద్ధిపై మాట్లాడండి?

జిజిహెచ్ వైద్యకళాశాలలో 11 కొత్త కోర్సులకు అనుమతి లభిం చడం మొదలుకుని సూపర్‌స్పెషాలిటీ, కేన్సర్‌కేర్, సైక్రియాట్రీ బ్లాకుల నిర్మా ణంతో 130 బెడ్స్ అందుబాటులోకి రానున్నాయి. దీంతోపాటు 160 మంది వైద్యులు, ఇతర సిబ్బంది అందుబా టులోకి వచ్చే అవకాశం ఉంది.

వసతి సదుపాయాల గురించి తెలపండి?

జిజిహెచ్ విద్యార్థులకు కొత్త రెసిడెన్సియల్ హాస్టల్‌లో వసతి సదుపాయాల కల్పనపై దృష్టి సారించడమైంది. మూడవ ఫ్లోర్ లోని మూడు దశలుగా 21 గదుల చొప్పున 63 గదుల్లో వసతి సదు పాయాలను కల్పించడమైంది.

బడుగుల కోసమే 'జనవికాస్'

ప్రజాశక్తి - కడపఅర్బన్

సమాజంలో బడుగు, బలహీన వర్గాలకు సేవ చేయాలనే ఉద్దేశంతో 2010లో జనవికాస్ సేవా సమతి ఏర్పాటు చేశామని రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి.తాహిర్ అన్నారు. 43వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తితో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తింగా సేవా కార్యక్ర మాలు చేయాలనే ఉద్దేశంతో 162 మంది సభ్యులతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. జిల్లాలో 65 మంది సభ్యులున్నారని చెప్పారు. గౌరవాధ్యక్షులుగా ఎం.ఎం.ఆసుపత్రి అధినేత డాక్టర్ మహ బూబ్‌పీర్, సలహాదారుగా మన్సూర్ అలీఖాన్, అనేక మంది ప్రముఖులు ఉన్నారని పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం శిబిరాలు, అన్నదాన కార్యక్ర మాలు, చెన్నైలో వరదబాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ, విద్యార్థులకు నోట్‌బుక్స్, ఉచిత వైద్య శిబిరాలు, కరోనా సమ యంలో పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు పం పిణీ, పేద విద్యార్థులకు ఆర్థిక సాయం, పేద కుటుంబాలకు ఉచితంగా పెళ్లిళ్లు, అనాధ శవాలకు అంత్యక్రియలు, దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, ప్రజా సమస్యలపై పోరాటం, సమాజానికి సే చేస్తున్న వారికి ప్రోత్సహంగా సన్మానాలు, పర్యావరణ కాలుష్యం కాకుండా మొక్కల పంపిణీ, కుష్ఠ వ్యాధి గ్రస్తులకు పండ్లు పంపిణీ, ఒక పూట అన్నం తినే స్థోమత లేని వారికి నెలకు సరిపడా బియ్యం, నిత్యా వసర సరుకులు పంపిణీ, సేవ చేయాలనే వారు సం స్థలను ఎలా ఏర్పాటు చేసుకోవాలో తెలి యజేస్తూ రిజిస్ట్రేషన్ చేసుకునేలా సహాయ సహకారాలు, వినాయక చవితి రోజు విగ్రహాల ఏర్పాటు, క్రిస్మస్ పండుగ రోజు క్రైస్తవ సోదరులకు ఆర్థిక సహాయ అందిస్తున్నామని తెలిపారు. సేవా కార్య క్రమాలు చేసేందుకు తమ తాత జహురీ షా స్ఫూర్తి అన్నారు. 1978 సంవత్సరంలో ప్రతి శుక్రవారం దాదాపు 500 మందికి అన్నదానం చేసేవారని తెలి పారు. తండ్రి సాదక్ వలి సేవా సమితి కార్యక్రమాల్లో భాగ స్వాములుగా ఉంటు న్నారని చెప్పారు. తమ సేవలను గుర్తిం చి జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిలో స్వచ్ఛంద సేవా సంస్థలు అవార్డులు అందజేశాయని పేర్కొన్నారు. 2010లో బెస్ట్ యూత్ అవార్డు, 2012లో బెస్ట్ సోషల్ యాక్టివిటీస్ అవార్డు, 2013లో బెస్ట్ సోషల్ ఆర్గనైజేషన్ అవార్డు, 2014లో బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు, 2016లో బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు, 2017లో బెస్ట్ ఎన్‌జిఒ అవార్డు, 2018లో మదర్ థెరిస్సా జాతీయ ఎక్సలెన్సీ అవార్డు, 2019 స్వచ్ఛ భారత్ అవార్డు, ఎక్యుకేషన్ ఐకాన్, బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు, 2020 సేవా రత్న అవార్డు, 2021లో కరోనా సేవలకు గుర్తింపుగా బెస్ట్ సోషల్ వర్కర్ అవార్డు, జాతీయ మదర్ థెరిస్సా ఎక్సలెన్సీ అవార్డు, స్వామి వివేకానంద సర్వీస్ ఐకాన్ అవార్డు, గోల్డన్ ప్రిస్టేజి అవార్డు, జెమ్స్ ఆఫ్ ఇండియా జాతీయ అవార్డు. ఈ అ వార్డును ఆస్ట్రేలియాకు చెందిన హ్యూమన్ రైట్స్ గుర్తించి ముంబాయిలో అందజేశారన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకువెళతామని చెప్పారు.



బాలీవుడ్ నటి ఊర్మిల నుంచి అవార్డు అందుకుటున్న ఎస్.ఎం.డి. తాహిర్

ప్రజాశక్తి ప్రస్థానం పూలపాన్పు కాదు

ప్రజాశక్తి ప్రస్థానం పూలపాన్పుగా సాగలేదు. ముళ్లబాటగానే సాగింది. 1942 నుంచీ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంది. ప్రభుత్వ నిర్బంధాలను చవిచూసింది. నిషేధానికి గురైంది. ప్రెస్‌పై అనేకసార్లు దాడులు జరిగాయి. ముద్రణా యంత్రాలు ధ్వంసానికి గురయ్యాయి. మళ్లీ మళ్లీ తలెత్తుకొని ప్రజాశక్తి ప్రచురణ నాటి నుంచి నేటి వరకూ అప్రతిహతంగా కొనసాగుతూనే ఉంది. ప్రజాశక్తి ఆవిర్భావానికి మూలపురుషుడైన కీర్తిశేషులు పుచ్చలపల్లి సుందరయ్య పత్రిక నిషేధానికి గురయినప్పుడు రాత్రిపూట సైకిల్‌పై ప్రయాణించి పత్రికా ప్రతులను ప్రజలకు రహస్యంగా పంపిణీ చేయగలగడం ప్రజాశక్తి అదృష్టం. ప్రభుత్వం, పోలీసుల కళ్లుగప్పి ఆనాడు ఎందరో మహానుభావులు కమ్యూనిస్టులూ, పత్రికా సిబ్బంది పత్రికను రహస్యంగా ప్రజలకు చేరవేయగలిగారు. నాడు ప్రజాశక్తి మేనేజర్‌గా పనిచేస్తున్న గన్నవరం తాలూకా ముదునూరుకు చెందిన నాగులపల్లి కోటేశ్వరరావును 1950లో ప్రభుత్వం క్రూరంగా కాల్చి చంపింది. మేనేజర్‌ను సయితం కసాయి తుపాకీ గుళ్లకు బలిచేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. అంతేకాదు పత్రిక ఫోర్‌మెన్ లంక జోగారావు బందరులో పత్రికను రహస్యంగా పంపిణీ చేస్తున్న సమయంలో పట్టుకుని ఆయనను పెట్టిన చిత్రహింసలు అన్నీ ఇన్నీ కాదు. ఇలా ఎందరో ప్రజాతంత్రవాదులు రాష్ట్రంలో ప్రజాశక్తిని రహస్యంగా ప్రజల్లోకి తీసుకువెళ్లారు. ప్రజాశక్తి విశాలాంధ్రగా రూపుదిద్దుకున్నప్పుడు దాని భవనాలు, ముద్రణాయంత్రాల స్థాపనకు, అలాగే జనశక్తి ఏర్పాటు కోసం ఎంతగానో శ్రమించిన డివి సుబ్బారావును కూడా ప్రభుత్వం బలితీసుకుంది. జైల్లో అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్నా విడుదల చేయకుండా ఆయనను బలితీసుకుంది. నిషేధం తొలిగిపోయాక సాఫీగా సాగిపోతున్న సమయాల్లో ప్రజాశక్తికి చిన్న చిన్న ఒడిదుడుకులు తప్పలేదు. బయటి సమాజంలో జరిగిన అల్లర్లు, హత్యాకాండల సమయాల్లో, కాలుదీసి బయట పెట్టలేని సందర్భాల్లో పత్రికా సిబ్బంది మొక్కవోని దీక్షతో పత్రికను ప్రజలకు అందించగలగడం విశేషంగా చెప్పుకోవాలి. కాంగ్రెస్ శాసనసభ్యుడు వంగవీటి మోహనరంగారావు హత్యకు గురయినప్పుడు కర్ఫ్యూ సమయాల్లో సయితం సిబ్బంది ఎంతో ధైర్యంగా పత్రికను బయటకు తీసుకురాగలిగింది. ఎందరో సిబ్బంది పత్రికా విధి నిర్వహణకు వస్తూ ఎందరో ప్రమాదాల గురయ్యారు. మరికొందరు మృతి చెందారు. ఇన్ని ఆటుపోట్లను ధైర్యంగా ఎదుర్కొన్న ప్రజాశక్తి నేడు ఎంతగానో పురోమించింది.

తెలుగులో తొలి దినపత్రిక

తెలుగులో పూర్తిస్తాయి దిన పత్రికను స్థాపించి, నిర్వహించిన కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరిం చుకోదగిన మహనీయుడు. అంతకుముందు అనేక మంది కొద్దికాలంపాటు చిన్నా పెద్దా పత్రికలు నెలకొల్పి నడిపించి వుండవచ్చు. అవి అంతగా పత్రికా వ్యవస్థలో రాణించలేకపోయాయి. నాగేశ్వరరావుగారు 1908 ఆగష్టు 8వ తేదీన ఆధ్రపత్రికను తెలుగు వారపత్రికగా స్థాపించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో కలకత్తా, బొంబాయివంటి నగరాలను సందర్శించి చివరికి బొంబాయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగువారిలో స్వాతంత్ర్యకాంక్షను పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్ర పత్రికను 1914 ఏప్రిల్ 1వ తేదిన మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు. రాజద్రోహం నేరం కింద మూడు సంవత్సరాలపాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన గాడిచ్లె హరిసర్వోత్త మరావుగారితో మాట్లాడేందుకే కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయన్ను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడిగా నియ మించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామనాథ్‌గోయెంకా మద్రాస్‌లో 1938లో తెలుగు దినపత్రికగా 'ఆంధ్రప్రభ'ను స్థాపించేవరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక ఏకైక దినపత్రికగా వెలుగొందింది.

ఆంధ్రపత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగానూ, సాంఘీకంగానూ చైతన్యపరిచారు. అంతేకాదు, భారతి అనే సాహిత్య సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్స హించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొ ందించడానికి సహాయపడ్డారు. దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్టదా యకమైనప్పటికీ నాగేశ్వరరావుగారు వెనుకా డకుండా ఆంధ్రపత్రికను కొనసాగించారు.

తెలుగు ప్రజలకు దినపత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవచేసిన కాశీనాధుని నాగేశ్వరరావుగారు అత్యంత పూజనీయుడనీ, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో వుంచడం సముచితమని సందరయ్యగారు సలహా ఇచ్చారంటే ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలున్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావుగారు కృష్ణా, ఉభయగోధావరుల సంయుక్త నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. విజయ వాడలోని ఆయనకు చెందిన దుర్గాభవనం కాంగ్రెస్ కార్యకలాపాలకు నిలయంగా ఉండేది.

◆


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
తెలుగు పత్రికారంగంలో ప్రజా పక్షపాతిగా వుంటూ... ప్రజల
హృదయంలో చెరిగిపోని స్థానాన్ని సంపాదించుకున్న
ప్రజాశక్తి దినపత్రిక మరింత పురోభివృద్ధి చెందాలని, విలేకర్లకు,
సిబ్బందికి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజాశక్తి
43వ
వార్షికోత్సవం
J.Bala Narayana Reddy, Contractor
A-1 Facility and property
Managers Private Limited
XPERT Security Agency
Cin:U74999MH20079TC170689
Governament Medical Colloge
Governament General Hospital,
Governament Dental College
And Hospital, Nursing College,
Rims, Kadapa.

ప్రజాశక్తి స్వాగత గీతిక

"ప్రజాశక్తి" దినపత్రిక
నిజ కమ్యూనిజ వేదిక
శ్రామిక జన శ్రేయస్కర
సామ్య సంఘ సంస్థాపక
ధన స్వామ్య వర్గమ్ములు
నినదించే దిన వార్తల
సరిదిద్దుచు జనావళికి
సత్యముచాటే గొంతుక
గణతంత్రము పేరు చెప్పి
గద్దెలెక్కి గద్దించే
అధినాథుల అవినీతిని
హడలగొట్టు అక్లేసిక
చెదరగొట్టు ఝుర్ఝాభ్రిక
వస్తున్నది వస్తున్నది
వాస్తవాన్ని తెస్తున్నది
ప్రఖ్యాపన మార్క్సీయము
వ్యాఖ్యానము చేస్తున్నది
నడుం కట్టి తుడుంకొట్టి
నవ మార్గం వేస్తున్నది
సుత్తిపట్టి కొడవలెత్తి
శభరావం చేస్తున్నది
జనుల వలన జనుల కొరకు
జనరాజ్యం విత్తుకుంది
జయపతాక మెత్తుకుంది

ఆరుద్ర

కార్మిక హక్కుల కోసం కలిసి నడుద్దాం

- కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య

ప్రజాశక్తి - కడప

కార్మికుల హక్కుల కోసం కలిసి నడుద్దాం.... పోరాడుదాం సాధించుకుందాం అని కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య పిలుపునిచ్చారు పిలుపునిచ్చారు. ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు చెప్పలి పుల్లయ్య ప్రజాశక్తితో మాట్లాడారు. వారానికి 48 గంటలు మాత్రమే పని వేళలు ఉంటాయని, రోజులు 8 గంటలు పని చేస్తే వారానికి ఒకరోజు సెలవు దినం ఉంటుందని చెప్పారు. 12 గంటలు పని చేస్తే వారానికి 3 రోజులు సెలవు దినాలు ఇవ్వాలని అన్నారు. చిన్న, మధ్య తరగతి, భారీ పరిశ్రమలు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, విద్యారంగ సంస్థలు మొదలైన రంగాలలో పనిచేసే కార్మికులకు, స్త్రీ, పురుషులకు వేరువేరుగా మౌలిక వసతులు కల్పించాలని అన్నారు. ఇఎస్ఐ, పిఎఫ్ వసతిని ప్రతి కార్మికునికి యాజమాన్యాలు తప్పకుండా కల్పించాలన్నారు. షాపింగ్ మాల్స్, విద్యారంగం, ఫైనాన్స్ కంపెనీలు వివిధ రంగాలలో



పనిచేస్తున్న కార్మికుల పై పని భారం తగ్గించాలన్నారు. సెలవు దినాల్లో పనిచేస్తున్న కార్మికులకు రోజువారి వేతనానికి రెండింతలుగా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సంఘటిత రంగాలలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు వేతనంతో కూడిన వెటర్నిటి సెలవులు తప్పకుండా ఇవ్వాలని అన్నారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులు, కార్మికులకు నిర్దిష్ట వేతనంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించి సకాలంలో వేతనాలు చెల్లించాలని చెప్పారు. బాల కార్మికులతో పని చేయించే సంస్థల పైన, యాజమాన్యాల పైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లన్నీ యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఆటో కార్మికులు, తోపుడుబండ్ల వ్యాపారులపై పోలీసుల వేధింపులు ఆపాలన్నారు. ఆటో, టాక్సీ ఓనర్ల పైన ఫైనాన్స్ వారి వేధింపులు ఆపాలని, ముందస్తు నోటీసు ఇవ్వకుండా వాహనాన్ని సీజ్ చేస్తే అలాంటి కంపెనీలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా చెప్పలి పుల్లయ్య డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధనకై, కార్మికుల హక్కుల సాధనకై రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలసికట్టుగా పోరాటాలు సాగిస్తామన్నారు.

గ్లోబలైజేషన్



అద్దేపల్లి రామమోహన్ రావు

'అంతర్జాతీయ వ్యాపార తుఫానులో
సొంత ముద్ర చెరిగిపోయిన వింత
వస్తువును నేను
మనిషి స్థానంలో వస్తువునారాధిస్తున్న
కొనుగోలు దారుణ్ణి నేను
నిన్న నేను నా అవసరానికే వస్తువులు
కొన్నాను
నేడు నేను నా స్థాయి కోసం వస్తువులు
కొంటున్నాను
రేపు నేను ఒక వస్తువుని
కావడం కోసం
జీవితాన్ని అమ్ముకుంటాను'



గురుజాడ అప్పారావు

'మనిషి చేసిన రాయిరప్పకి
మహిమ కలదని సాగిమొక్కుచు
మనుషులంటే రాయి రప్పల
కన్న కనిష్టం
గాను చేస్తావేల బేలా
దేవుడెకడో దాగెనంటూ
కొండకోనల వెతుకులాడే వేలా?
కన్ను తెరిచిన కనబడడో
మనిషి మాత్రుడి యందులేడో
యెరిగి కోరిన కరిగి యీడో ముక్తి?


పత్రికా రచనలో వీరేశలింగం కొత్త ఒరవడి

పత్రికారచనలోనూ వీరేశలింగానికి కొత్త ఒరవడే! వివేకవర్ధని పత్రిక ద్వారా అవినీతిపరులపై యుద్ధం సాగించి వారిని హడలెత్తించాడు. సంఘంలోని ఇతర దురాచారాలపై ప్రజలను చైతన్యవంతులను చేయడానికి పత్రికను ఆయుధంగా వాడుకున్నాడు. 1881 డిసెంబరు 11న తమ ఇంట్లో మొట్టమొదటి వితంతు వివాహం చేశాడు. ఈ పెళ్ళి పెద్ద ఆందోళనకు దారి తీసింది. పెళ్ళికి వెళ్ళినవాళ్ళందరినీ సమాజం నుంచి వెలి వేశారు. అయినా, పట్టువదలని వీరేశలింగం తరువాతి కాలంలో సుమారు 40 వితంతు వివాహాలు జరిపించాడు. మూఢ విశ్వాసాలు, సనాతనాచారాలపై ఆయన జరిపిన పోరాటం చిరస్మరణీయం, ఇప్పటికీ అనుసరణీయం. ఆయన కాలక్షేపం కోసం చేసిన రచన ఒక్కటీ లేదు. అన్నీ సంఘ సంస్కరణ, ఉద్ధరణ కోసమే!

తెలుగు నాట మూఢాచారాలు, కులమత భావబేధాలూ, కుతర్క కుహనా విలువలూ రాజ్యమేలుతున్న నాటి తరుణంలో–ప్రచండ భాస్కరుడిలా ప్రభవించాడు వీరేశలింగం. పుట్టటమే సంఘసంస్కరణ కోసం పుట్టాడా అన్నట్టు జీవితమంతా ఆ దిశగా అవిరళమైన, అసామాన్యమైన కృషి చేశాడు. ఎవరు నిరసించినా, ఎందరు అవహేళన చేసినా పట్టించుకోలేదు. తాను చేస్తున్నది సమాజానికి మేలు చేసేదని బలంగా నమ్మాడు. అదిలింపులకు, బెదిరింపులు తలవొంచలేదు. అసలు సిసలు కార్యవాదిగా ముందుకు దూసుకుపోయాడు. దెయ్యాలు లేవని నిరూపిం చటం కోసం బాల్యంలోనే శ్మశానాన్ని సందర్శించిన గుండెధైర్యం తనది. పుస్తకం కొనేంత డబ్బు చేతిలో లేనప్పుడు– పూర్తి సొమ్ము సమకూరేదాకా దుకాణంలోనే కూచొని వసు చరిత్రను చదివిన జిజ్ఞాస తనది. జీవితాంతం అదే ఒరవడి.

వీరేశలింగం 1848 ఏప్రిల్ 16న రాజమండ్రిలో పున్నమ్మ, సుబ్బారాయుడు దంపతులకు జన్మించారు. నాలుగేళ్ళ వయసులో తండ్రి చనిపోయాడు. పెదతండ్రి, నాయనమ్మల పెంపకంలో అల్లారుముద్దుగా పెరిగాడు. ఐదో ఏట బడిలో చేరి, బాల రామాయణం, ఆంధ్ర నామ సంగ్రహం, అమరం, రుక్మిణీ కళ్యాణం, సుమతీ శతకం, కృష్ణ శతకం వంటివి నేర్చుకున్నాడు. పన్నెండో ఏట రాజమండ్రి ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీషు చదువులో చేరాడు. చిన్నప్పటినుంచి అన్ని తరగతుల్లో ప్రథమ శ్రేణిలోనే ఉండేవాడు. తన పదమూడో ఏట ఎనిమిదేళ్ల రాజ్యలక్ష్మమ్మతో బాల్యవివాహం జరిగింది. పెద్దయ్యాక వీరేశలింగం ఇటువంటి దురాచారాల నిర్మూలనకే కృషి చేశాడు. చదువుకునే రోజుల్లో కేశవ్ చంద్ర సేన్ రాసిన పుస్తకాలు చదివి ప్రభావితుడయ్యాడు. విగ్రహారాధన, పూజలు వంటి వాటి వల్ల ప్రయోజనం లేదని, దయ్యాలు, భూతాలు వంటివి లేనేలేవని చిన్నప్పుడే బలంగా నమ్మేవాడు.

1867లో పెదనాన్న మరణంతో ప్రభుత్వోద్యోగంలో చేరాలని ప్రయత్నించాడు. కానీ లంచం ఇవ్వనిదే ఉద్యోగం రాదని తెలిసి, ఆ ప్రయత్నం విరమించాడు. కొన్నాళ్లు న్యాయవాద వృత్తి ఆసక్తి చూపినా, అందులోనూ అవినీతి, అబద్ధాలూ ప్రబలంగా ఉన్నాయని భావించి, అదీ మానుకున్నాడు. ఆఖరికి బోధనా వృత్తిని స్వీకరించాడు. ఉపాధ్యాయుడిగా పిల్లలకు పాఠాలతో పాటు, సంఘ సంస్కరణ భావాలను బోధించాడు. సమాజంలోని దురాచారాలపై తన భావాలను వ్యాప్తి చేయడానికి 1874 అక్టోబరులో వివేకవర్ధని పత్రికను ప్రారంభించాడు. 'సంఘంలోని అవకతవకలను ఎత్తిచూపడం, దురాచారాల నిర్మూలన, ప్రభుత్వ వ్యవస్థలో ప్రబలంగా ఉన్న అవినీతిని ఎత్తిచూపి, అవినీతిపరులను సంఘం ముందు పెట్టడం' లక్ష్యాలుగా పత్రిక నడిపాడు. ఎంతోమంది అవినీతిపరుల బాగోతాలను సోదాహరణంగా బయటపెట్టి, ఇన్వెస్టిగేషన్ జర్నలిజానికి కూడా ఆయనే తొలి అడుగు వేశాడు. తరువాత హాస్య సంజీవిని అనే హాస్య పత్రికను ప్రారంభించాడు. తెలుగులో మొట్టమొదటి ప్రహసనాన్ని ఈ పత్రికలోనే ప్రచురించాడు. కందుకూరి ఇటు సంఘ సంస్కరణకు, అటు సాహిత్య సృజనకూ సమ ప్రాధాన్యం ఇచ్చి, ఎంతో సేవ చేశారు. అనేకనేక రంగాల్లో ఆయన ప్రజ్ఞాశాలి, కార్యవాది. అందుకనే తెలుగు జాతి నవయుగ వైతాళికుడిగా పేరొందాడు. చెప్పటం కన్నా చేయటమే పనిగా పెట్టుకున్న మహా మనీషి ఆయన. స్త్రీవిద్యకై ఉద్యమించి, ప్రచారం చెయ్యడమే కాక, బాలికల కోసం పాఠశాలను ప్రారంభించాడు. మగపిల్లలతో ఆడపిల్లలు కలిసి చదువుకునే సహ విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాడు. అన్ని కులాల పిల్లలూ ఒకేచోట కూర్చొని విద్యాభ్యాసం చేసే మార్పుకు శ్రీకారం చుట్టాడు. అంటరాని కులాలుగా సమాజం దూరం పెట్టిన వారికి చదువు చెప్పడంతో పాటు పలకాబలపం, పుస్తకాలూ సమకూర్చారు. అప్పటి సమాజంలో బాలికలకు చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేస్తే– వారు కాపురాలకు పోకముందే భర్తలు మరణిస్తే– వితంతువులై అనేక కష్టనష్టాలు ఎదుర్కొనేవారు. వారికి మరొక వివాహం నిషిద్ధం. అది దురాచారమని చెప్పటమే కాదు; ఎన్నో సాహసాలకు తెగించి, విమర్శలకు తలొగ్గి వితంతు పునర్వివాహాలకు పూనుకున్నాడు వీరేశలింగం. తొలుత ఆయన వెంట నడిచిన మిత్రులు అనేకమంది తరువాత తప్పుకున్నారు. అప్పటి కుల కట్టుబాట్లకు జడిచి, వెనక్కు మళ్లారు. అయినా, వీరేశలింగం వెనుదిరిగి చూడలేదు. కుల బహిష్కరణను ఎదుర్కొన్నాడు. సామాజిక వెలిని బేఖాతరు చేశాడు. వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే దుష్ప్రచారం ఎంత చేసినా చలించలేదు. ఒకానొక దశలో వితంతు పునర్వివాహాలు చేస్తున్నప్పుడు– ఊళ్లో అందరూ సహాయ నిరాకరణ చేసినా– పనులన్నీ ఆయనా, ఆయన జీవసహచరి రాజ్యలక్ష్మమ్మ చక్కబెట్టారు. గోదావరి నది నుంచి నీళ్లు మోసి వీరేశలింగం సదాశయాన్ని నెరవేర్చటంలో రాజ్యలక్ష్మమ్మ అడుగడుగునా తోడుగా నిలిచారు.



ఆంధ్రదేశంలో ఆయనే బ్రహ్మ సమాజం స్థాపించాడు. యువజన సంఘాల స్థాపన కూడా ఆయనతోనే మొదలయింది. సమాజసేవ కోసం 1905లో హితకారిణి సమాజం నెలకొల్పి, తన యావదాస్తిని దానికి ఇచ్చేశాడు. తెలుగు పండితుడిగా 25 ఏళ్ల పాటు పాటు రాజమండ్రిలో, ఐదేళ్ల పాటు మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలలో పనిచేశాడు. 130కి పైగా గ్రంథాలు రాశాడు. అనేక సాహిత్య ప్రక్రియలకు ఆయనే ఆద్యుడు. తొలి తెలుగు నవల రాజశేఖర చరిత్రను రాశాడు. అప్పటివరకూ కథల్లో దేవుడో, రాజాధిరాజులో కథానాయకులైతే – రాజశేఖర చరిత్రలో సామాన్యుడే కథానాయకుడు. ప్రహసనాలు పేరిట సమాజంలో మూఢాచారాలను, దురాచారాల ను దుయ్యబట్టారు. తన రచనలతో ఛాందసవాదుల వాదనలను పూర్వపక్షం చేస్తూ, ఆధునిక ఆలోచనాపరుల్లో చైతన్యం నింపారు. అనేక ఇంగ్లీషు, సంస్కృత గ్రంథాలను తెలుగులోకి అనువదించాడు. పిల్లల కోసం వాచకాలు తయారు చేశాడు. ఆయన వెలువరించిన ఆంధ్ర కవుల చరిత్ర ప్రత్యేక ఖ్యాతి గడించింది. ఆయన ఆరోగ్యం అంతంతమాత్రంగానే ఉన్నా– ఎక్కడా ఏ విషయంలోనూ జాప్యం చేసి ఎరగడు. పగటివేళ సంఘ సంస్కరణ, రాత్రుళ్లు గ్రంథరచన చేసేవాడు.

సమాజం మార్పు కోరే ప్రతి ఒక్కరికీ వీరేశలింగం జీవితం ఒక పాఠ్యపుస్తకం. ఉన్న సమాజాన్ని మార్చే ప్రయత్నం చేస్తున్నప్పుడు యథాతథవాదులు, స్వార్థపరులూ అనేక రూపాల్లో ఆటంకాలు కల్పిస్తారు. అపప్రథలకు గురి చేస్తారు. అయినా, లక్ష్యపెట్టకముందుకు వెళ్లటమే– కార్యశీలుర లక్షణం. అదే వీరేశలింగం జీవిత సందేశం.

- సాహితి

తెలుగు తొలి దినపత్రిక ఆంధ్రపత్రిక

తెలుగులో పూర్తిస్థాయి దినపత్రిక ఆంధ్రపత్రికను స్థాపించి, నిర్వ హించిన కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు చిరకాలం స్మరించుకోదగిన మహనీయుడు.

అంతకుముందు అనేకమంది కొద్దికాలంపాటు చిన్నా పెద్దా పత్రికలు నెలకొల్పి నడిపించి వుండవచ్చు. అవి అంతగా పత్రికా వ్యవస్థలో రాణించలేకపోయాయి. నాగేశ్వరరావు గారు 1908 ఆగస్టు 8వ తేదీన ఆంధ్రపత్రికను తెలుగు వారపత్రికగా స్థాపించారు. ఆయన స్వదేశీ పరిశ్రమలను స్థాపించాలన్న వాంఛతో కలకత్తా, బంబాయివంటి నగరాలను సందర్శించి చివరికి బంబాయిలో అమృతాంజనం పరిశ్రమను నెలకొల్పారు. తెలుగువారిలో స్వాతంత్ర్య కాంక్షను పెంపొందించాలనే లక్ష్యంతో ఆంధ్రపత్రికను స్థాపించారు. ఆంధ్రపత్రికను 1914 ఏప్రిల్ 1వ తేదీన మద్రాసుకు తరలించి, దానిని దినపత్రికగా వెలువరించారు.

రాజద్రోహం నేరం కింద మూడు సంవత్సరాలపాటు కఠిన కారాగార శిక్ష అనుభవించిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావుగారితో మాట్లాడేందుకే కొందరు భయపడే ఆ రోజుల్లో ఆయన్ను 'ఆంధ్రపత్రిక' దినపత్రికకు మొదటి సంపాదకుడిగా నియమించారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రామనాథ్ గోయెంకా మద్రాస్‌లో 1938లో తెలుగు దినపత్రికగా 'ఆంధ్రప్రభ'ను స్థాపించేవరకూ తెలుగువారికి ఆంధ్రపత్రిక ఏకైక దినపత్రికగా వెలుగొందింది.



ఆంధ్రపత్రిక ద్వారా తెలుగు ప్రజలను రాజకీయంగానూ, సాంఘికంగానూ చైతన్య పరిచారు. అంతేకాదు. 'భారతి' అనే సాహిత్య పత్రికను కూడా నెలకొల్పి సాహిత్య, సాంస్కృతిక, కళారంగాలను ప్రోత్సహించారు. తన పత్రిక ద్వారా అనేక మంది పాత్రికేయులను, రచయితలను పెంపొందించడానికి సహాయపడ్డారు.

దినపత్రికను నిర్వహించడం ఆ రోజుల్లో ఎంతగానో నష్టదాయకమైనప్పటికీ నాగేశ్వరరావుగారు వెనుకాడకుండా ఆంధ్రపత్రికను కొనసాగించారు.

తెలుగు ప్రజలకు దినపత్రికను తొలిసారిగా అందించి మహత్తర సేవచేసిన కాశీనాథుని నాగేశ్వరరావుగారు అత్యంత పూజనీయుడనీ, ఆయన ఫొటోను ప్రజాశక్తి కార్యాలయంలో వుంచడం సముచితమని సుందరయ్యగారు సలహా ఇచ్చారంటే

ఆయన కృషి పట్ల ఎంతగా గౌరవాభిమానాలున్నాయో గ్రహించవచ్చు. నాగేశ్వరరావుగారు కృష్ణా, ఉభయ గోదావరుల సంయుక్త నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా కేంద్ర శాసనసభకు పెద్ద మెజారిటీతో ఎన్నికయ్యారు. విజయవాడలోని ఆయనకు చెందిన దుర్గాభవనం కాంగ్రెస్ కార్యకలాపాలకు నిలయంగా ఉండేది. ◆

ప్రజాశక్తి - కొన్ని జ్ఞాపకాలు



కాట్రగడ్డ నరసయ్య
ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు


ప్రజాశక్తి ఆవిర్భావం పార్టీ చరిత్రలోనే కాదు అది ఒక సామాజిక పోరాటాన్ని సూచిస్తుంది. బడుగు వర్గాలు, పీడిత ప్రజానీకం పాల్గొనేటట్లు చేయడానికి ప్రజాశక్తి ఒక ఆయుధంగా పనిచేసింది.. కాట్రగడ్డ నారాయణరావు ప్రజాశక్తినగర్ కోసం తన భూమిని ఇచ్చినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. ఆయన ఇవ్వవలసిన అవసరం ఉందా అని అనుకున్నారు. మధ్యతరగతి కుటుంబంలో ఉండి మాజీ ఎమ్‌ఎల్‌ఏగా పేరు పొందిన వ్యక్తి ఈ భూమని ఇచ్చారు. అది కమ్యూనిస్టు భావాలకలవారిని ఒక చోట చేర్చటానికి సహాయపడింది. ఈనాడు అది విజయవాడలో ముఖ్యమైన భాగంగా తయారైంది.

మా నాయనమ్మ జైలుకు వెళ్ళడం, ఆస్తులు జప్తు చేయడం అన్నీ జరిగిపోయాయి. మమ్ములను ఇంట్లో నుండి పంపేశారు. వేలంపాట వేయాలని చూశారు. ఆమెను మధుర జైలులో ఉంచారు. కారణం లాఠీఛార్జీకి గురైన వారికి సపర్యలు చేసినందుకు. జబ్బుగా ఉన్న ఆమెను జైలులో బంధించారు. మా అత్తగారు ఆమెతోబాటు జైలులో ఉండేవారు. ఒకసారి చచ్చిపోయిందనుకుని బయటపెట్టారు. కానీ బతికిపోయింది. తొమ్మిది నెలల గర్భవతి అయిన మా తల్లిని, మమ్ములను బయటకుపంపారు. ఆమె చేతిగాజులు తీసుకొని వెళ్లారు. భర్త ఉన్నప్పుడు గాజులు తీసివేయకూడదని తెల్లఆఫీసరు ఆజ్ఞలతో ఇన్‌స్పెక్టర్ మా తాతగారి ఇంట్లో ఉన్నప్పుడు వచ్చి క్షమించాలని కోరారు. నేను మాపెద్దనాన్న గారింటిలో ఉండి చదువుకునే వాడిని. మా తండ్రి, అన్నదమ్ములు ఎంతో సహాయం చేశారు. ముఖ్యంగా మా పెద్దనాన్న రఘురామయ్య, ముఖ్యమంత్రిగా ఉన్న రెడ్డియార్ దగ్గరికి తీసుకొని వెళ్లారు. ఆయన మధుసూధనరావును జైలులోనే ఉండనీయండి, లేకపోతే చంపివేస్తారు. అది కేంద్రప్రభుత్వం ఆర్డరు. అప్పటి ప్రధానమంత్రి నెహ్రూ. మమ్ములను అన్ని విధాలుగా ఏకాకి చేయడానికి చూశారు. అదీ గతం.

ప్రజాశక్తి వారపత్రిక గవర్నరుపేట చెట్లబజారులో మేడపైన స్థాపించినప్పుడు అందరూ అన్ని శాఖలలోని వారు పేపర్ ప్రింటింగ్ పూర్తి అవగానే పేపర్లు అన్ని ప్యాకేజి చేసి పంపేవారు. పత్రికను బజారులో అమ్మేవారు. ఆ రోజులలో విజయవాడలో సీతారామ సమాజం పేరట రౌడీయుజంతో రుబాబు చేసి కొందరు బతికేవారు. స్త్రీలను అవమానపరచడానికి ప్రయత్నించినప్పుడు రాజేశ్వరరావు గారి ఆధ్వర్యంలో కర్రలు తీసుకొని దుండగుల వెంటపడేవారు. దానితో సీతారామసమాజం ముందుకు రాలేకపోయింది. తరువాత విశాలాంధ్రను మొగల్‌రాజపురం పొగాకు బ్యారన్‌లలో పొగాకు గ్రేడింగ్ షెడ్‌లలో కంపోజింగ్ చేసి ప్రింట్ చేసేవారు. బ్యారన్లు ఉండే చోట ఎడిటోరియల్ బోర్డు ఉండేది. ఆ తరువాత దానిని నిషేధించారు. అయితే పళనియ్యప్పన్ పాలకుల అండతో ఎంతో ఘోరంగా దాడిజరిపారు. విశాలాంధ్ర ఆస్తులు చిన్నాభిన్నం చేశారు. సీసంటైప్‌ను వారు అమ్మేవారు. బారన్ల యజమాని మధుసూధనరావును జైలులో పెట్టారు.

మళయాళీ పోలీసులు సిద్ధాంత గ్రంథాలను కుప్పగాపోసి తగులబెట్టారు. ఇది గొప్ప పని చేసినట్లుగా ఊరంతా తిరిగేవారు. ఆరోజుల్లో ఆ ప్రాంతంలో పాములు తిరిగేవి. వారు చాలా భయపడేవారు. తుపాకులతో కాల్చారు కూడా. మమ్ములను అన్ని విధాలుగా ఏకాకులను చేయడానికి చూశారు. పళనియ్యప్పన్ ‘మనకాండ ప్రారంభించక ముందు తెలంగాణా ప్రాంతంలోని కుటుంబాలు రజాకారుల దాడులు తట్టుకోలేక మా ప్రాంతానికి వచ్చేవారు. అదే కాలంలో చాలా మంది కమ్యూనిస్టు, అభిమానులు, ప్రజానాట్యమండలి చాలా మంది మద్రాసుకు వలసపోయారు. పోలీసు నిఘా ఉండేది. మొదటినుంచి సంపాదక వర్గంలో ఉన్న బొమ్మారెడ్డి అక్కడకు వెళ్లిపోయారు. ఆరోజులలో తెలంగాణా ఉద్యమం చాలా తీవ్రంగా ఉండేది. దానికి ఆర్థిక సహాయం చేశారని నైజాం డబ్బును మార్చారని మధు సూధనరావు గారు సహకరించారని చిన్న కారణంతో ఆయనపై ఓ కన్నువేసి ఉంచారు. గాంధీగారు చనిపోయినప్పుడు స్వీట్లు పంచిన ఆర్ఎస్ఎస్ ఊరేగింపు ఏలూరు రోడ్డు మీదగా వస్తుండగా ప్రజలు కోపంతో వారిపై రెచ్చిపోయారు. అయితే హింసా కార్యక్రమం ఎక్కడ ప్రారంభిస్తారోనని భయపడి ఆపుచేయాలని ప్రయత్నించిన మధుసూదనరావును అదనుకోసం వేచి న్న పోలీసులు ఆయనను అరెస్టు చేశారు. ఆ తరువాత తిరిగి విశాలాంధ్ర పునరుద్ధరణ జరిగింది. సిద్ధాంత విభేధాల కారణంగా బొమ్మారెడ్డి సంపాదకత్వంలో ప్రజాశక్తిని తిరిగి ప్రారంభించారు. అప్పుడు అరండల్ సత్రం ఎదురుగా మునిసిపల్ కాంప్లెక్స్ రెసిడెన్సి హోటల్ పాత భవనంలో ప్రారంభించబడింది. సుందరయ్య., మోటూరు హనుమంతరావు గార్ల పర్యవేక్షణలో పత్రిక వచ్చేది. ఆ తరువాత మ్యూజియం పక్కన ఉన్న భవనంలోకి మార్చారు. సర్క్యులేషన్ పెరగడంతో సొంత భవనం ఏర్పాటు చేయాలన్న కాంక్షతో సుందరయ్య గారు కాట్రగడ్డ శ్రీనివాసరావు-వెంకటలక్ష్మిగార్లు ఇచ్చిన స్థలంలో భవన నిర్మాణం జరిగింది. ఆ విధంగా ప్రజారంజకంగా అభివృద్ధి అయిన ప్రజాశక్తి తిరిగి సంపాదక వర్గం ప్రింటింగ్ చాలదు తిరిగి పాతభవనం పక్కన నిర్మించిన ప్రెస్‌ను దానిలోకి పెట్టారు. హైదరాబాద్ ముఖ్య కేంద్రంగా అభివృద్ధి చెందినప్పుడు విజయవాడ నుంచి హైదరాబాద్ తరలించబడింది. ఉమ్మడి రాష్ట్ర విభజన అనంతరం మళ్లీ విజయవాడ కేంద్రంగా ముందుకు సాగుతోంది. ◆

నిజాం ఆంక్షలను అధిగమించి 'గోల్కొండ' పత్రిక ప్రారంభం



సురవరం
ప్రతాపరెడ్డి

తెలంగాణా ప్రాంతంలో తొలి దినపత్రికను స్థాపించి, నిర్వ హించిన ఘనత సురవరం ప్రతాపరెడ్డిగారిదే. ఈనాటి పరిశోధకులకు “ఆంధ్రుల సాంఘిక చరిత్ర” అనే ఆధార గ్రంథాన్ని రచించిన ప్రముఖ చరిత్రకారుడాయన.

మహబూబ్‌నగర్ జిల్లా అలంపూర్ తాలూకా ఇటికలపూడి గ్రామంలో 1896లో ఆయన జన్మించారు. కర్నూలు, మద్రాసులో విద్యాభ్యాసం చేసి న్యాయవాద వృత్తిని చేపట్టారు. ఆనాటి నిజాం ప్రభుత్వం పెట్టిన ఆంక్షలను అధిగమించి 1929 మే 10వ తేదీన గోల్కొండ పత్రికను ప్రారంభించారు. తొలుత ఆయన 'ఆంధ్ర' అనే పేరుతో పత్రికను స్థాపించడానికి ప్రయత్నించగా నిజాం ప్రభుత్వం నిరాకరించింది. విధిలేక 'గోల్కొండ' పేరుతో పత్రికను ప్రారంభించారు. ఆ పత్రికద్వారా ఆనాటి హైదరాబాద్ సంస్థానంలోని తెలుగు ప్రజలను చైతన్యం చేయడానికి కృషి చేశారు.

వారానికి రెండుసార్లు వెలువడే 'గోల్కొండ' పత్రిక కొంతకాలానికి దినపత్రికగా మారింది. తన పత్రికద్వారా ప్రతాపరెడ్డి నిజాం రాష్ట్రంలో ఆంధ్రోద్యమ ఉధృతికి జీవితాన్ని అర్పించారు. అంతకుముందున్న 'ఆంధ్ర జనసంఘం”కు “ఆంధ్ర మహాసభ” అనే పేరును పెట్టింది ఆయనే. 1930 మార్చి 3వ తేదీన మెదక్‌జిల్లాలోని జోగిపేటలో జరిగిన మొట్టమొదటి ఆంధ్రమహాసభకు ప్రతాపరెడ్డిగారు అధ్యక్షత వహించారు. ఆయనకు అండగా రాజాబహదూర్ వెంకటరామారావుగారు తోడ్పడేవారు.

గోల్కొండ పత్రికను 1948 వరకు నిర్వహించారు. ఆ తర్వాత కొంతకాలం నూకల నరోత్తమరెడ్డి సంపాదకత్వం వహించారు. ఆంధ్రోద్యమ ఆరంభం, విజయసాధనకు పరిపూర్ణ సాక్షి అయిన 'గోల్కొండ' పత్రిక 41 ఏళ్ల అనంతరం 1966లో ఆగిపోయింది. ◆



సన్నగిల్లుతోన్న కుటుంబ వైద్యుల సంస్కృతి

నేటి సమాజంలో కుటుంబ వైద్యుల సంస్కృతి సన్నగిల్లడం ఆందోళన కలిగించే విషయం. మన కుటుంబానికి దగ్గర, మన గురించి సంపూర్ణంగా తెలిసిన, మనకు అందుబాటులో ఉండటమనేది ఎల్లవేళల శ్రేయస్కరం. నేటి ఆధునిక పరిస్థితులలో ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే సూపర్ స్పెషాలిటీ వైద్యుని దగ్గరకు వెళ్తున్నారు. దీని వల్ల ఈ సమస్య ఆ వైద్యుని పరిధి లేకపోయినప్పటికీ కొన్ని పరీక్షలు చేయాల్సి వస్తున్నది. ఆ తర్వాత గాని ఆ సమస్యకు సంబం ధించిన వైద్యునికి రెఫర్ చేయడం జరుగుతుంది. ఈ ప్రక్రియలో అనవ సరంగా డబ్బు వ్యయం చేయడం, కాలయాపన కావడం జరుగు తోంది. అదే మన కుటుంబ వైద్యుడు ఉన్నట్లయితే తన పరిధిలో సాధా రణంగా వచ్చే చిన్న చిన్న సమస్యలు చికిత్స చేయడం, తన పరిధి దాటిన సమస్య అయితే వెంటనే దానికి సంబంధించిన స్పెషలిస్టుకు రెఫర్ చేసి మనకు మంచి జరిగేటట్లు చేయడం జరుగు తోంది. అధిక వ్యయంతో ప్రాచీన వైద్యసేవలున్న నేటి పరిస్థితులలో వైద్యులను నిందించడం రాకుండా ప్రజల్లో ఈ విషయంలో అవగాహన పెంచు కోవాలి. రోగాలు వచ్చినపుడు కాకుండా ముందే అన్ని విషయాల పట్ల అన్ని వయసుల వారు అవగాహన తప్పని సరిగా పెంచుకోవాలి.

దీర్ఘకాలికంగా మనల్ని కృంగదీసే అనేక దీర్ఘకాలిక రుగ్మ తలు రావడానికి ప్రధాన కారణాలు మానసిక ఒత్తిడులు, వాతావరణ కాలుష్యం, దుర్వ్యసనాలు. వీటిలో వ్యసనాలకు బానిసలు కావడం, వాటి నుంచి బయటపడటం ప్రజల పరిధిలోనివి. అయి నప్పటికీ, ప్రభుత్వాలు కూడా పొగాకు, మద్యపానంను నిషే ధించడం చాలా అవసరం. వీటిని కేవలం ఆదాయ వనరు లుగా మాత్రమే ప్రభుత్వాలు చూస్తున్నాయి. కాని వాస్తవంగా గణాంకాలను చూస్తే పొగాకు, మద్యం ఉత్పత్తులు, అమ్మకాల వల్ల ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం కన్నా అనేక రెట్లు ఎక్కు వగా పొగాకు, మద్యపానం వల్ల వ్యాధులకు గురవుతున్న ప్రజల వైద్యానికి ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదే ఎక్కువగా ఉంది. ఆవేశాలను, అసూయలను దూరం చేసుకోవడం ఇతరులతో పోల్చుకొనకుండా సంతృప్తికరమైన జీవనం కొనసాగించడం వల్ల మానసిక ఒత్తిడులను తగ్గించుకోవచ్చు.

అనేక వేల సంవత్సరాల కిందట స్వతహాగా దర్శించి అను భూతి చెంది అనేక యోగ ప్రక్రియ లను మన రుషులు, యోగులు మానవాళికి అందించారు. ఈ ప్రక్రియలు నేటి ఆధునిక జీవితంలో వచ్చే అనేక ఆరోగ్య సమస్యలకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ పరిష్కారాన్ని చూపిస్తున్నారు. మన యోగులు చెప్పిన విషయాన్నీ నిజాలేననీ, నేడు ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనేక శాస్త్రీయ పరిశోధనల వల్ల తెలుస్తున్నది. యోగాలో భాగమైన ప్రాణాయామం సాధాన చేయడం వల్ల పారాసింపొథెటిక్ నాడీ వ్యవస్థ ఉత్తేజితం చెంది, స్ట్రెస్ హార్మోనుల స్థాయి తగ్గి క్రమంగా అన్ని రకాల వల్ల ఒత్తిడులు తగ్గిపోయి రోగాలు నయమయ్యే పరిస్థితులు ఉన్నాయి. యోగాసనాలు, సూర్యనమస్కారాలు వల్ల ప్రపంచంలో ఏ శారీరక వ్యాయామాలకన్నా తక్కువ సమయంలో ఎలాంటి దుష్ప్రభావాలు లేకుండా శరీరానికి వ్యాయామం జరగడమే కాకుండా, మానసికంగా భావోద్వేగాలపరంగా అనేక సానుకూల మార్పులు జరుగుతాయి.

ఆరోగ్యం విషయంలో రాబోయే కాలంలో మరింతగా ఎక్కువ సమస్యలకు గురయ్యే పరిస్థితులు కనపడుతున్నాయనీ, వీటి బారిన పడకుండా ఉండాలంటే బాల్యంలోనే బలమైన పునాదులు పడాలి. ఆహార నియమాలతో పాటు యోగా, ప్రాణాయామాలు జీవితంలో ఒక ప్రధాన భాగమైతే శరీరం వ్యాధిగ్రస్తం కాకుండా నిండు నూరేళ్లు చల్లగా ఉంచవచ్చు.

- డాక్టర్ కె.కల్పన, వైద్యులు, ప్రముఖ యోగా థెరపిస్టు.

పత్రికలు - ప్రజాస్వామ్యం

20వ శతాబద్ధం పత్రికల యుగం అని చెప్పవచ్చు. ప్రజాస్వామ్యం భావనలకు బలం చేకూరి మోతాదులో పత్రికల పట్ల కూడా ప్రజల ఆదరణ దాని పాధ్రాన్యత పెరుగుతున్నది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలపక్షంగా ప్రభుత్వం నిర్వహించటం అన్న భావనకు ప్రోది కల్పించింది 18వ శతాబ్దపు ఫ్రెంచి విప్లవం. ఆ మహా విప్లవ ప్రభావంలో తదాదిలో ప్రపంచంలోని వివిధ దేశాలలో ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్య ప్రభుత్వాలు ప్రాచుర్యాన్ని సంతరించుకున్నాయి. అందులో భాగంగా మనదేశంలో కూడా 20వ శతాబ్దం ప్రజాచైతన్యం వెల్లివిరిసి ప్రజాస్వామ్య భావాలకు దన్ను చేకూర్చింది. దానితో పటు 20వ శాతబద్దంలో పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించినటువంటి పరిణితి స్వరూపం స్వభావం కూడా స్పష్టమైంది. విన్‌స్టన్ చర్చిల్ చెప్పినట్లు ప్రజావ్వమ్యం అంటే సామాన్యుడు మాన్యుడై సార్వభౌమాధికారాన్ని అన పక్షంగా ఎంచి తద్వారా ప్రభుత్వం నిర్వహించటం.

A Little man enters a little Booth with a little Pencil and makes a little mark on alittle piece of Paper and that makes the whole government democratic”

ఈ భావనకి 20వ శతాబ్దంలో ఆసియా ఖండంలో ప్రాచుర్యం వచ్చింది. భారదేశం 20వ శతాబ్దంలో అనుహ్యామైనటువంటి పరిణామాల ప్రభావంతో పురోగమించింది. ప్రాచీన రాజ్య వ్యవస్థల నుండి ఆధునిక రాజ్య వ్యవస్థలకు జరిగిన ప్రస్తానంలో 20వ శతాబ్దం చెరిగిపోని ముద్రవేసింది. అమెరికన్ రాజ్యాంగ తత్వవేత్త థామస్ స్పెయిన్ చెప్పినట్లు రాజ్యాల్ని కొన్ని భాగాలుగా విభజిస్తే ప్రజల అభిప్రాయంపై ఆధారపడ్డటువంటి రాజ్యవ్యస్థని ప్రజాస్వామ్యం అని చెప్పవచ్చు. ఈ అభిప్రాయాలు ఏర్పరచుకోవటానికి కావాల్సినటువంటి సమాచారం, సాధన సంపత్తి సమకూర్చేవి పత్రికలు. పత్రికలు ప్రజాభిప్రాయాన్ని ఎలా ప్రభావితం చేశాయో ప్రపంచంలో ముఖ్యంగా పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాల్లో అప్పటకే రూఢీ అయింది. భారతదేశంలో కూడా ఆంగ్లేయుల పరిపాలన స్థిరపడిన తర్వాత వారు ప్రవేశపెట్టినటువంటి విద్యావిధానం ద్వారా విద్యావంటులైనటువంటి మేధావివర్గం ఆధునిక ప్రజాస్వామ్య భావాలవైపునకు మొగ్గుచూపింది. వలసదేశంగా భారతదేశం కొనసాగుతున్నదశలో బ్రిటన్‌లోని పార్లమెంటరీ వ్యవస్థ, అమెరికాలోని రిపబ్లిక్ వ్యవస్థ మన మేధావివర్గాన్ని అతికీలకంగా ప్రభావితం చేసిన మాట చారిత్రక వాస్తవం. అందులో భాగంగా భారతదేశంలో

జాతీయోద్యమానికి పటిష్టమైన పునాదులు ఏర్పరచటం, పాశ్చత్య విద్యా సంపర్కంతో అక్కడి రాజకీయ పరిణామాల వెలుగులో నాయకత్వం వహించేటటువంటి వర్గం ఏర్పడటం, వారు మన జాతీయోద్యమానికి నాయకత్వం వహించటం వీటి ద్వారా ప్రజాస్వామ్య భావాలకు చేకూరినటువంటి పటిష్టత పత్రికల ఆదరణకు ప్రచారానికి కూడా తోయయింది. భారతదేశంలో 19వ శతాబ్దంలోనే పత్రికల ప్రచురణ ప్రారంబమయింది. పత్రికలకు సంబంధించి మొదటి సంఘసంస్కరణకి అలాగే ఆధ్యాత్మిక, మత భావనల ప్రచారానికి ఈ పత్రిక వ్యవస్థ వినియోగింపబడ్డది. రాజా రామమోమన్‌రాయ్ లాంటి సంఘ సంస్కర్తలు సమాజ సంస్కరణకి సాధనంగా పత్రికలను వినియోగించుకున్నారు. తరువాత ఏర్పడ్డటువంటి మేధావివర్గం భారతీయులలో జాతీయ భావనను రుగుల్కొలప్పడానికి, అలాగే స్వాతంత్ర్య సముపార్జనకు కావలసినటువంటి పూర్వరంగాన్ని సిద్ధం చేయటానికి ఈ పత్రికా వ్యవస్థను ప్రచార సాధనంగా ఉపయోగించింది. 20 శతాబ్దపు రాజకీయ చరిత్రలో అతిముఖ్యమైనటువంటి ఘట్టంగా చెప్పుకోదగ్గటువంటి సంఘటనలు మన దేశంలో చాలా జరిగినవి. ముఖ్యంగగా 19వ శతాబ్దపు చివర జాతీయ కాంగ్రెస్‌కు నాయకత్వం వహించినటువంటి పెద్దల్లో చాలామంది పత్రికలను నిర్వహించటం, వారు గొప్ప సంపాదకులుగా వుండటం వారు తమ సందేశాన్ని ప్రజలకు వివరించటానికి పత్రికల్ని సాధనంగా వినియోగించుకోవటం తెలిసిన విషయమే. ఆనాడు లోకమాన్య తిలక్ ‘మరాఠా కేసరి’ని నిర్వహించినా, అలాగే ‘వందేమాతరం’ వంటి పత్రికలు వచ్చినా అవన్నీ కూడా 20వ శతాబ్దంలో ప్రజల భావాలను ప్రభావితం చేసినటువంటి పరిస్థితి మనకు తెలుసు. ఆంధ్రదేశంలో కూడా ఈ శతాబద్దంలోనే పత్రికల ప్రక్రియ బాగా ప్రాచుర్యం పొందింఇ. పత్రికలు బాగా వ్యాప్తి చెందటానికి వావలసిన రెండుమూడు పూర్వరంగ పరిస్థితులు మన ఆంధ్రప్రదేశంలో అప్పటికి నెలకొన్నాయి. కొత్తగా ఉత్పన్నమైన మధ్య తరగతి వర్గం అలాగే రాజకీయ, ఆర్థిక, సాంఘిక విషయాల్లో చైతన్యయుతమైనటువంటి శక్తిగా ఆవిర్భవించిన విషయం మనకు తెలుసు.



1902 ఆప్రాంతంలో అప్పటికి వృద్ధి చెందుతున్నటువంటి జాతీయోద్యమ ప్రభావంలో మన రాష్ట్రంలో ముఖ్యంగా అప్పటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో భాగంగా వున్నటువంటి ఆంధ్రప్రాంతంలో మొట్టమొదటి రాజకీయ పత్రికగా ‘కృష్ణపత్రిక’ ఉద్భవించింది. 1908లో ఆంధ్రపత్రిక వారపత్రికగా ముంబయి నుండి వెలువడుతుండేది. ఒక విధంగా చెప్పాలంటే స్వాతంత్ర్యోద్యమానికి పూర్వం తొలిదశలో తెలుగు ప్రజలను చైతన్యపరచినటువంటి సాధనాలుగా కృష్ణా పత్రిక, ఆంధ్రపత్రికని చెప్పవచ్చు. కృష్ణాపత్రిక నిర్వహించినటువంటి ముట్లూరి కృష్ణారావుగారు అంతకు ముందు దాని నిర్వాహకుడైనటువంటి దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు వారు కేవలం పత్రికా సంపాదక నిర్వాహకులుగానే కాదు జాతీయోద్యంలో ప్రశస్తి పొందినవారు. ప్రముఖమైన బాధ్యతలను నిర్వహించినవారు. అలాగే ఆంధ్రపత్రిక నిర్వాహకులు, యజమాని, సంపాదకులుగా వున్నటువంటి కాశీనాథుని నాగేశ్వరరావు గారు ఆయన ఈ పత్రికను జాతీయోద్యమ సాధనంగా మలిచారు.

ఆంధ్రపత్రిక, కృష్ణాపత్రిక ఒక మూడు దశాబ్దాలు తెలుగు ప్రజల్ని, జాతీయోద్యమంలోనికి తీసుకురావటానికి, వారిని సాంస్కృతిక పునరుజ్జీవనం వైపు మళ్ళించడానికి తీవ్రమైనటువంటి కృషి చేసినవి. అందులో ముఖ్యంగా మొదటిదశలో తెలుగుప్రజల్లో భాషావ్యాప్తి, గ్రంథాలయోద్యం అలాగే ప్రాచీన సాహిత్య సారస్వత పునరుద్ధరణకు ఈ పత్రికలు అంతితమైనవి. రాజకీయ చైతన్యం పెరుగుతున్న కొద్దీ ముఖ్యంగా ఉప్పు సత్యాగ్రహం తర్వాత పత్రికలు ప్రధాన రాజకీయ భావ వేదికలైనాయి. తెలుగు ప్రజలకు ఒకవైపు ఆనాటి మద్రాసు రాష్ట్రంలో ఈ రెండు పత్రికలు నిర్వహించినటువంటి పాత్రనే అప్పుడూ హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభమైనటువంటి ‘గోల్కొండ’ పత్రిక కూడా ఆ చారిత్రాత్మకమైన పాత్ర నిర్వహించింది. ఆనాడు నిజాం నావాబుక్రింద వున్నటువంటి ఆ సంస్థానంలో స్వభాషా సంస్కృతులకు పట్టిన గ్రహణాన్ని విచ్చుగొట్టడానికి సువరవం ప్రతాపరెడ్డి గోల్కొండ పత్రికను ఒక ప్రబలమైనటువంటి సాధనంగా తీర్చిదిద్దారు. స్వస్థాన వేషా భాషా సంస్కృతుల పరిరక్షణకు గోల్కొండ పత్రిక చేసిన కృషి అమోఘమైది. అనన్యసామాన్యమైనది. అందులో ముఖ్యంగా ప్రతాపరెడ్డిగారు గ్రంథాలయోద్యమానికి బలాన్ని చేకూర్చటం ద్వారా ప్రజల్లో రాజకీయ చైతన్యం కలిగించటానికి ఈ పత్రికను ఒక సాధనంగా వాడారు. ఆనాడూ ఎన్నో సిద్ధాంతాలు నిషేధాలూ వున్నప్పటికీ ఆయన ఈ పత్రికను ఒక సాధనంగా వాడారు. ఆనాడూ ఎన్నో సిద్ధాంతలు నిషేదాలూ వున్నప్పటికీ ఆయన ఈ పత్రిక ద్వారా ప్రజల్ని చైతన్యపరిచారు. అలాగే బ్రిటీష్ ఇండియాలో కూడా సాపేక్షికంగా పత్రికా ప్రచురణకు, నిర్వహణకు సంబంధించి కొన్ని సదుపాయాలు వున్నప్పటికీ ఆనాటి వలసపాలకుల ఆగ్రహానికి భాషా పత్రికలు గురికావాల్సి వచ్చినవి. ముఖ్యంగా బ్రిటీష్ ప్రభుత్వం భాషా పత్రికల పట్ల ప్రత్యేకించి నిఘా పెట్టడానికి కారణం అవి జనజీవనానికి దగ్గరగా వుండి వారి భాషలో వారికి స్వాతంత్ర్య భావాలను అప్పచెప్పటం, దాని ద్వారా వారిని జాతీయోద్యమంలో సమీకరించటం అనేది భాషా పత్రికల కర్తవ్యంగా ఉండటం వల్లనే జాన్ ఆడమ్స్ వైస్రాయ్‌గా వున్నప్పటి నుండి ప్రాంతీయభాషా పిరియాడికల్స్ మీద డైలీస్ మీద నిషేధాలు వచ్చినవి. ఇది 19వ శతాబ్దపు చివరి నుండి 20 శతాబ్దపు మూడు దశాబ్దలు జరిగినటువంటి చరిత్ర. తర్వాత జాతీయోద్యమంలో ఉన్నతమైనటువంటి దశగా ప్రజా సంఘాల ఏర్పాటు ముఖ్యంగా సమాజంలో వివిధ భాగాలను వారి వర్గ ప్రయోజనాల ప్రాతిపదికగా సంఘటితపర్చడం ప్రారంభమైంది. ఎప్పుడైతే జమిందారీ వ్యతిరేక ఉద్యమాలు అలాగే కార్మిక సంఘాలు ఏర్పడటం, దాంతోపాటే యువజన, విద్యార్థి వేదికలు ఏర్పడటం, సాంస్కృతికంగా రచయితల సంఘాలు, కళా సంఘాలు ఏర్పడటంతో ఈ జాతీయోద్యమంలో మరో పార్శ్యం ఆవిష్కృతమైంది. తెలుగు పత్రికల యొక్క చారిత్రక ప్రాముఖ్యతను తెలుసుకోవటానికి కేవలం రాజకీయ, ఆర్థిక సమస్యలకే పరిమితమైతే వాటి ప్రాధాన్యాన్ని మనం అంతా గుర్తించలేం. తెలుగు పత్రికలు మొదటి నుండి కూడా మూడులక్ష్యాలకు అంకితమైనవి. ఒకటి సంఘ సంస్కరణ, రెండోది దేశభక్తి, మూడవది రాష్ట్ర సిద్ధి, నాలుగవది ప్రజానుకూలమైనటువంటి వ్యవహార సరళికి అనుగుణ్యామైనటువంటి రాజకీయ పరిపాలన వ్యవస్థలు. ఈ నాలుగు లక్ష్యాలను తెలుగు పత్రికలు మొదటి నుండి కూడా నిర్వహిస్తున్న తీరును బట్టి చూస్తే అనుభవంలో అవి సాధించినటువంటి ఫలితాలను ఈనాడు మనం బేరీజు వేయవచ్చు. ఒకనాడు సామాన్యునికి అగమ్యగోచరంగా వున్నటువంటి రాజకీయ రాజ్యాంగ అంశాల పట్ల వివేచన కల్పించటం, దానితోపాటు పరిపాలనలో వారిని భాగస్వాములను చేసేటటువంటి కర్తవ్యంలో పత్రికలు ప్రజాభిప్రాయ వేదికలుగా అవి రూపొందిన పరిస్థితి కూడా ఈ దశలో మనకు కనబడుతుంది. వాస్తవానికి స్వాతంత్రోద్యమం శిఖరా యమానమైన దశకు చేరుకునే నాటికి అంటే క్విట్ ఇండియా మూవ్‌మెంట్ నాటికి భాషా పత్రికల సర్క్యులేషన్ అపారంగా పెరిగింది. ఆనాడు ఇంగ్లీషు పత్రికలు కేవలం చదువుకునన కొద్దిమంది మధ్యతరగతి వర్గానికి, ఉద్యోగవర్గానికి, అలాగే వృత్తి రీత్యా లాయర్లు, డాక్టర్లకే రిమితమై వుండేవి. కాని, భాషా పత్రికలు భారతదేశంలోని విశాల ప్రాంతాన్ని జాతీయోద్యమంలో మమేకం చేయటంలో గొప్ప పాత్రను నిర్వహించాయి. అందుకనే చలపతిరావుగారి లాంటి సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు భారత పత్రికలకు ప్రాధాన్యం వచ్చి ఇంగ్లీషు పత్రికలకన్నా అవి చెలామణిలో వుండటం ప్రారంభమైనవో ఆనాటి నుంచే భారత ప్రజల్లో ప్రజాస్వామ్య భావాలకు కొత్త అంకురం ఏర్పాటైందని చేసినటువంటి నిర్ధారణ నూటికి నూరుపాళ్ళు సత్యమని చెప్పవచ్చు. 20వ శతాబ్దం పత్రికాయుగం అని చెప్పటానికి ప్రపంచంతో పాటు భారతదేశంలో కూడా ప్రచార సాధనాల మహా ప్రస్థానంలో పత్రికారంగం నిర్వహించిన పాత్ర ప్రత్యక్ష సాక్ష్యమని మనకు తెలుస్తుంది. ముఖ్యంగా 20వ శతాబ్దంలో మన భారతదేశంలో స్వాతంత్ర్యానికి పూరం పత్రికలు నిర్వహించిన పాత్ర, ఉద్యమాలు, ఆ ఉద్యమ నేతలు, వారి తీరుతెన్నులు, వారు ప్రజల్ని సమీకరించిన విధానం, జన జాగృతికి జాతి ఉత్తేజం పొందటానికి వారు చేసిన కృషిని సంస్మరించుకోవటం చాలా సముచితం.

సి.రాఘవాచారి,
సీనియర్ పాత్రికేయులు

నిరుద్యోగుల పాలిట కల్పతరువు

నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్

ప్రజాశక్తి - కడపఅర్బన్

నగరంలోని నడిఒడ్డున ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎంతో మంది నిరుద్యోగుల పాలిట కల్పతరువుగా కొనసా గుతూ ఉంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న పేద నిరుద్యోగులకు నైపుణ్యా భివృద్ధిలో ఉచిత శిక్షణ ఇస్తూ ఉంది. ఇప్పటికే అనేక మంది యువతీ, యువకులు శిక్షణ పొంది వివిధ రంగాల్లో స్థిరపడి ఉన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో, జిల్లాలో డిఆర్‌డిఎ సహాయంతో శిక్షణ ఇస్తున్నారు. దేశంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న నైపుణ్యాభివృద్ధి సంస్థ నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్. కడప నగరంలో జిల్లా కోర్టు ఎదురుగా మొదటి శిక్షణా కేంద్రాన్ని జడ్‌పి కార్యాలయం సమీపంలో 2వ శిక్షణా కేంద్రం నెలకొల్పారు. ఈ రెండు కేంద్రాలకు బస్టాప్, ఆర్‌టిసి బస్టాండ్ దగ్గరగా ఉన్నాయి. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత కడపకు వచ్చి శిక్షణ తీసుకోవడం అనువైన ప్రదేశంగా చెప్పవచ్చు. శిక్షణకు వచ్చే యువతకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నారు. శిక్షణా కేంద్రాల్లో అధునాతన ల్యాబ్స్, విశాలమైన తరగతి గదులు, ఎంతో నైపుణ్యం గల ఫ్యాకల్టీస్ అందు బాటులో ఉన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో శిక్షణ ఇస్తున్నారు.

గ్రా మీ ణా భి వృ ద్ధి మంత్రిత్వశాఖ దీన్ దయాళ్ ఉపాధ్యాయ గ్రామీ ణ కౌసల్య యోజన అంత్యో దయ దివాస్‌గా 2014, సెప్టెం బర్ 25న ప్రక టించింది. డిడి యు- జికెవై అనేది జా తీయ గ్రామీణ జీవిన ోపాధి మిషన్ లో ఒక భాగం. గ్రామీణ పేద కుటుం బాల ఆదా యాలకు వైవి ద్యాన్ని జోడిం చడం, యువత కెరీర్ ఆకాంక్షలను తీర్చడం లక్ష్యం.



డిడియు-జికెవై ప్రత్యే కంగా పేద కుటుబాలకు చెందిన 15 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసుగల గ్రామీణ యువతపై దృష్టి సారించింది. స్కిల్ ఇండియా ప్రచారంతో భాగంగా, మేక్ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీలు, స్టార్ట్-ఆప్ ఇండియా, స్టాండ్- ఆప్ ఇండియా ప్రచారాలు వంటి ప్రభుత్వ సామాజిక, ఆర్థిక కార్యక్ర మాలకు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషిస్తుంది. 18 నుంచి 34 సంవత్సరాల మధ్య వయసు గల యువత జనాభాలో 180 మిలియన్లు లేదా 69శాతం పైగా గ్రామీణ ప్రాంతాల్లో నివసి స్తున్నారు. వీరిలో పిరమిడ్ యువత దిగువ లేదా కనీసం ఉపాధితో ఉన్న పేద కుటుంబాల నుంచి 55 మిలియన్ల మంది ఉన్నారు.

ఎస్ఇడిఎపి (సీడప్) ఎపి రాష్ట్ర నోడ్ ఏజెన్సిగా ఉంటుంది. వేతన ఉపాధి, స్వయం ఉపాధి, వ్యవస్థాపకతలో యువత సెటిల్‌మెంట్‌ను సులభతరం చేయడానికి వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్య కార్యక్రమాలను అమలు చేయ డానికి సీడప్ దేశంలోనే అతిపెద్ద నైపుణ్య సంస్థలలో ఒకటిగా నోడల్ ఏజెన్సీగా పని చేస్తుంది. జిల్లాలో డిఆర్‌డిఎ సహకారంతో నిహార్ స్కిల్ అకాడమిలోని కోర్సులను మానిటరింగ్ చేస్తారు. రాష్ట్రంలో మెప్మా, మైనార్టీ, క్రిష్టియన్, దూదేకుల కార్పొరేషన్, ఎపిఎస్ఎస్‌డిసి, ఎఇఇడిఎపి వంటి ప్రభుత్వ శాఖలలో భాగ స్వామ్యులుగా 3 సంవత్సరాల నుంచి పని చేస్తు ఉన్నారు. కోర్సుల విషయానికి వస్తే ఇఎంటిలో 3 నెలలు ఉచిత శిక్షణ, వసతి, భోజన సౌకర్యం కల్పి స్తారు. శిక్షణ పూర్తయిన తరువాత 15 రోజుల పాటు వైద్యరంలో పని చేయాల్సి ఉంటుంది. అనంతరం సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు. రూ.14 వేల నుంచి 22వేల వరకు వేతనం ఉంటుంది. శిక్షణ తీసుకున్న తరువాత 104,108లో ఉద్యోగాలు పొందవచ్చు. నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ పూర్తిచేసుకున్న వారు దాదాపు 900 మంది 104, 108లో పని చేస్తున్నారు. వీరితో పాటు అనేక మంది వైద్య రంగంతో పాటు, వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు పొంది ఉన్నారు. కంప్యూటర్ హార్ట్‌వేర్ కోర్సుకు నేడు మంచి డిమాండ్ ఉంది. ఉద్యోగ అవకాశాలు బాగా ఉన్నాయి. స్థానికంగా యువత సొంతకాళ్లపై ఎదగడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే అనేక మందికి నిహార్‌లో శిక్షణ ఇచ్చారు. ఎంతో మంది హార్డ్‌వేర్ రంగంలో పని చేస్తున్నారు. మంచి జీవితాన్ని అనుభవిస్తున్నారు. నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ కడప నగరంలో ఉండడం యువతకు కలిసివచ్చే అవకాశం.


ప్రజాశక్తి దినపత్రికకు 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అవ్వారు హాస్పిటల్
జనరల్ & మెటర్నిటి
AVVARU HOSPITAL
General and Maternity
"ప్రతి అక్షరం- ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి, సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
ప్రత్యేకతలు
ప్రత్యేకతలు
డా॥ అర్జున్ కుమార్ అవ్వారు
M.B.B.S(Gold Medalist) M.D.,
General Medicine
డా॥ ఆర్. శిరీష
M.B.B.S., MS.,O.B.G.,
యూనియన్ బ్యాంకు ప్రక్కన, 7 రోడ్స్, కడప.
సెల్: 83320 80900, 81212 82884.


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ తాజా, పసందైన వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
సరస్వతి
డిప్యూటి డైరెక్టర్
సాంఘీక సంక్షేమ శాఖ
వైఎస్ఆర్ జిల్లా.


ప్రజాశక్తి దినపత్రిక
43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం- ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
meil
MEGHA ENGINEERING & INFRASTRUCTURES LIMITED
M/S MEGHA ENGINEERING
& INFRASTRUCTURES LTD
5-2, Technocrat, Industrial Estate,
Balanagar, Hyderabad-500037.


సత్యనారాయణరెడ్డి
జడ్పీటీసీ, కాశినాయన మం., వైఎస్ఆర్ కడప.
ఎన్.పోలమ్మ
ఎంపిపి, కాశినాయన మం., వైఎస్ఆర్ కడప.
ఎన్.విశ్వనాథరెడ్డి
వైసిపి మండల కన్వీనర్
ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ తాజా, పసందైన వార్తలు, విశ్లేషణలతో ముందుకు సాగుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి విలేకరులకు, సిబ్బందికి శుభాకాంక్షలు.
శెట్టి శ్రీనివాస్‌రాయల్
విశ్వనాథరెడ్డి అభిమాని,
నరసాపురం,
కాశినాయన మండలం,
వైఎస్ఆర్ కడప జిల్లా.


ప్రజాశక్తి దినపత్రిక 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
"ప్రతి అక్షరం- ప్రజల పక్షం" అన్న నినాదంతో నిజాలను నిర్భయంగా వ్రాస్తూ, కార్మికులు, కర్షకులు, ప్రజల పక్షాన నిలబడి వారికి అండగా నిలుస్తున్న ప్రజాశక్తి తెలుగు దినపత్రిక 42 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకొని నేడు 43 వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభ సందర్భంగా 'ప్రజాశక్తి' యాజమాన్యానికి,సిబ్బందికి, రిపోర్టర్లకు, పాఠకులకు, అభిమానులకు ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
PRINCE VANJA
CHAIRMAN
AVM CHARITIES, INDIA.
KADAPA, Y.S.R.DISTRICT.
KINGSTON VANJA
PRINCETON VANJA


ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
నిష్పక్షపాతంగా వాస్తవాలను వెలికితీస్తూ, విశ్లేషిస్తూ అనుక్షణం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతూ 43వ వార్షికోత్సవ జరుపుకుంటున్న ప్రజాశక్తి దినపత్రిక యాజమాన్యానికి, విలేకరులకు, సిబ్బందికి ఇవే మా హార్ధిక శుభాకాంక్షలు.
బండారు సూర్యనారాయణ
జిల్లా అధ్యక్షులు,
తొగటవీర క్షత్రియ సంక్షేమ సంఘం,
వైఎస్ఆర్ జిల్లా, కడప.

అన్ని విధాలా అభివృద్ధికి కృషి

- ఈటె రామచంద్రయ్య

ప్రజాశక్తి - కడప

కడప నగరంలోని 22వ డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు 22వ డివిజన్ వైఎస్ఆర్‌సిపి ఇన్‌ఛార్జ్ ఈటె రామచంద్రయ్య పేర్కొన్నారు. ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు నిత్యం డివిజన్ ప్రజలలో ఉంటూ వారి సమస్యలను, ఇబ్బందులను ఎప్పటికప్పుడూ అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. కాలువలు ఎప్పటికప్పుడూ శుభ్రం చేయిస్తూ దోమలను అరికడుతున్నట్లు చెప్పారు. డివిజన్ ప్రజలు దోమల వల్ల రోగాల భారిన పడకుండా నిత్యం డివిజన్‌లో పారిశుధ్య పనులు చేపడుతున్నట్లు చెప్పారు. రాత్రి వేళల్లో డివిజన్ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా వీధిలైట్లు ఏర్పాటు చేయించామన్నారు. డివిజన్‌లో రోడ్లు వేయించామన్నారు. 14వ ఫైనాన్స్ కింద 35 లక్షలు అభివృద్ధి పనులకు లిస్ట్‌లో ఉంచామన్నారు. జనరల్ ఫండ్ 15 లక్షలు, మరో 5.50 లక్షలు మేయర్ కె.సురేష్‌బాబు సహకారంతో లైన్ ఎస్టిమేషన్ కింద మంజూరు కానున్నాయన్నారు. డివిజన్‌లో ఎటువంటి సమస్యలు లేకుండా చేసి ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు తనవంతు కృషి చేస్తున్నట్లు ఈ సందర్భంగా డివిజన్ వైఎస్ఆర్‌సిపి ఇన్‌ఛార్జ్ ఈటె రామచంద్రయ్య తెలిపారు.





పఠాన్ ఖాదర్‌బాషాను సన్మానిస్తున్న ప్రముఖులు

వృత్తి మెకానిక్...పేదలకు సాయం

ప్రజాశక్తి - కడప అర్బన్

పఠాన్ ఖాదర్‌బాష వృత్తి రిత్యా టూ వీలర్ మెకానిక్. జెకె యూత్ వెల్ఫేర్ సొసైటీ స్థాపించారు. జెకె మెకానిక్ షాప్ నడుపుకుంటూ వచ్చిన దాంట్లో కొంత భాగం పేదలకు సాయం చేస్తూ ఉన్నారు. 12 సంవత్సరాలుగా సామాజిక సేవ చేస్తూ రాజకీయ ప్రముఖులు, అధికారుల నుంచి ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఎన్నో సామాజిక సేవలు చేస్తూ రక్తదానం, అన్నదానం, విద్యార్థులకు ఆర్థిక సాయం చేస్తూ ముందుకు వెళుతున్నారు. ఎవరి నుంచి ఒక్కపైసా కూడా ఆశించకుండా సేవ చేస్తూ ఉన్నారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నారు. ఖాదర్‌బాషకు అండగా రఫి, సికిందర్, హుస్సేన్, మరికొంత మంది ఉన్నారు. భవిష్యత్తులో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామనని ప్రజాశక్తితో చెప్పారు.

ప్రజాశక్తి వెన్నుదన్ను బొమ్మారెడ్డి



అన్ని దశలలోనూ బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై తొమ్మిదవ వసంతంలోకి అడుగు పెట్టిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది.

1917లో కృష్ణాజిల్లా తేలప్రోలు గ్రామంలో ధనిక రైతు కుటుంబంలో జన్మించారు. 2006 అక్టోబరు 13న కన్నుమూశారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు వున్నారు. ఆ ముగ్గురికి ఆయన కోరుకున్న పద్ధతిలోనే సంస్కరణ వివాహం జరిపించారు. తొమ్మిది పదుల నిండైన జీవితంలో అయిదు పదులు కమ్యూనిస్టు పత్రికా సంపాదకునిగా ప్రస్థానం సాగించారు. 1942లో కమ్యూనిస్టు పార్టీ పత్రిక ప్రజాశక్తి రావడంతో అందులో సబ్ ఎడిటర్‌గా చేరారు. కొన్నాళ్లకే పత్రికను ప్రభుత్వం నిషేధించినా బొమ్మారెడ్డి పత్రికా రంగాన్ని విడనాడలేదు. ఆనాటి 'ఆనంద వాణి' పత్రికకు వ్యాసాలు రాస్తుండేవారు. కమ్యూనిస్టు నాయకులందరూ అజ్ఞాత వాసంలోకి వెళ్లగా బొమ్మారెడ్డి మాత్రం గన్నవరం తాలూకా కపిలేశ్వరపురం వద్ద రహస్యంగా రాజకీయ తరగతులు నిర్వహిస్తుండేవారు. అప్పట్లో 'జనత' పత్రికను ఉపయోగించుకోవలసిందిగా గంగినేని వెంకటేశ్వరరావు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వానికి కబురంపారు. 'జనత' పత్రికను కమ్యూనిస్టు పార్టీ తీసుకుని బొమ్మారెడ్డి, మా భూమి నాటక కర్త వాసిరెడ్డి భాస్కరరావును సంపాదక వర్గంగా నిర్వహించాడు. ఆలోగా విజయవాడలో పార్టీ నాయకులపై నిర్బంధం ముమ్మరం కావడంతో పత్రికను మూసేపి బొమ్మారెడ్డిని మద్రాసు వెళ్ళమని పార్టీ ఆదేశించింది. మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ ఒక లా విద్యార్థి పేరుతో 'సందేశం' అనే వార పత్రికను నడిపింది. బొమ్మారెడ్డి ఆ పత్రికలో కొద్దికాలం పనిచేశారు. ఇంతలో తాపీ ధర్మారావు గారి 'జనవాణి'లో చేరవలసిందిగా పార్టీ ఆదేశించింది. దాంతో బొమ్మారెడ్డి తాపీధర్మారావు కుమారుడు మోహనరావుతో కలిసి ఆ పత్రికలో పనిచేశాడు.

మద్రాసులో బొమ్మారెడ్డి లాంటి కమ్యూనిస్టుల పరిస్థితి మరీ ఇబ్బందికరంగా వుండేది. ఆంధ్రలో పార్టీమీద ప్రభుత్వ నిఘా ఎక్కువ కావడంతో నాయకులు మద్రాసుకొచ్చి తలదాచుకునేవారు. వారికి వసతి ఏర్పాట్లు చేసే బాధ్యత బొమ్మారెడ్డి లాంటి యువకులపై వుండేది. ఎప్పుడు పోలీసులు కన్ను తమపై పడుతుందోననే వాతావరణంలో నాయకులు ప్రాణాలకు తెగించి పనిచేయాల్సి వచ్చేది. ఇంతలో తెలంగాణా పోరాటం ముగిసి ఆంధ్రలోకి తిరిగి వచ్చి పని చేయడానికి అనువైన పరిస్థితులేర్పడడంతో బొమ్మారెడ్డి విజయవాడ చేరుకుని 'ప్రజాశక్తి' వారపత్రికలో పనిచేయడం ప్రారంభించారు. విశాలాంధ్ర సంపాదకవర్గంలో చేరి పన్నెండేళ్లపాటు అంటే పార్టీలో చీలిక వచ్చేవరకు అందులో పనిచేశారు. చీలిక తరువాత సిపిఐ(ఎం) తరపున 'జనశక్తి' వార పత్రిక నిర్వహించబడుతుండేది. అప్పట్లో 'జనశక్తి' ఎడిటర్‌ను అరెస్టు చేయడంతో పత్రికా నిర్వహణ బాధ్యత పార్టీ బొమ్మారెడ్డికి అప్పగించింది. నాయకులు విడుదలైన తరువాత 'జనశక్తి' దినపత్రికగా మారినా కొన్నాళ్లకు అది మార్క్సిస్టు లెనినిస్టుల చేతికిపోయింది. ఆ తరువాత 'ప్రజాశక్తి' వారపత్రికగా మొదట కొంత కాలం నడిచి తరువాత ద్వైవార పత్రికగా, అటుపిమ్మట దినపత్రికగా మారింది. అన్ని దశలలోను బొమ్మారెడ్డి పత్రికకు వెన్నెముకగా నిలిచారు.' ప్రజాశక్తి ' దినపత్రిక తెలుగు పత్రికా రంగంలో గుర్తింపు తెచ్చుకుని నేడు ఇంతటి సమున్నత స్థితికి చేరుకుని ముప్పై ఏడవ వసంతంలోకి అడుగిడిందంటే ఇందులో బొమ్మారెడ్డి కృషి, త్యాగం మరువలేనిది. బొమ్మారెడ్డి పలు పుస్తకాలు, అనువాద రచనలు చేశారు. ఆంధ్ర దేశంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అన్ని పత్రికల్లోనూ పనిచేసిన ఘనత ప్రజాశక్తి 'మంతుడు' మన బొమ్మారెడ్డికే దక్కింది. ◆

ప్రజాశక్తి తొలి సంపాదకుడు

మద్దుకూరి చంద్రం

కృష్ణాజిల్లా వెంట్రప్రగడ గ్రామంలో 1907లో జన్మించిన మద్దుకూరి చంద్రశేఖరరావుగారు స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి అనేకసార్లు జైలుశిక్షను అనుభవించారు. ఆ తరువాత అంచెలంచెలుగా కాంగ్రెస్ పార్టీలో ఎదిగి 1935-36లో కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆ పిమ్మట కొంతకాలం కాంగ్రెస్‌లోనే వామపక్షవాదిగా ఉండి కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. అటుపిమ్మట కమ్యూనిస్టు పార్టీలో చేరి నాయకత్వ స్థాయికి ఎదిగారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రాబల్యంలో ఉన్న కంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకత్వంలో 1973లో రాజమండ్రిలో నెలకొల్పిన నవశక్తి వారపత్రికకు ముద్దుకూరి చంద్రశేఖరరావుగారు సంపాదకులుగా వ్యవహరించారు. ఆ తరువాత ఆ పత్రిక విజయవాడకు తరలించారు. నిర్బంధ కాలంలో రహస్యంగా నిర్వహించిన స్వతంత్ర భారత్‌కు ఆయన సంపాదకుడిగా ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బహిరంగంగా పనిచేయడానికి అవకాశాలు ఏర్పడిన తరువాత పార్టీ అధికార పత్రికగా ప్రారంభించబడిన ప్రజాశక్తి వారపత్రికకు 1942 నుండి 45 వరకూ సంపాదకులుగా ఆయన పనిచేశారు. అటుపిమ్మట 1952లో విశాలాంధ్ర దినపత్రికగా మారినప్పుడు దాని సంపాదకత్వ బాధ్యతలను ఆయన నిర్వహించారు. ప్రారంభంలో ప్రచురించబడిన నవశక్తి, ప్రజాశక్తి , విశాలాంధ్ర పత్రికలకు సంపాదకత్వాన్ని నెరపిన కారణంగా ఆయనకు కమ్యూనిస్టు పత్రికల పితామహుడుగా పేర్కొనడం జరిగింది. పత్రిక సంపాదకుడుగా ఉంటూనే తన వ్యాసాలద్వారా ఆయన అభ్యుదయ సాహిత్య ఉద్యమానికి ప్రజానాట్యమండలి కృషికి ఎంతగానో తోడ్పడి తెలుగు ప్రజల సాంస్కృతిక పునరుజ్జీవనానికి సహాయపడిన వారిలో ఆయన ప్రముఖులు. ◆

ప్రజాశక్తి! రా!

గొంతులేని వాళ్ళ గోడు తెలపడానికి రా!
డంబాలను, ఆడంబరాలను హతమ ర్చడానికి
అబద్ధాల చీకట్ల మీదికి స్వేచ్ఛా స్వతంత్రపు
స్వర్ణకాంతులు ప్రసరించడానికి
ప్రపంచాన్ని మార్చడానికి
ప్రజాశక్తి!రా!
- మహాకవి శ్రీశ్రీ



పత్రికా రంగం - సుందరయ్య

విజయవాడలో ప్రస్తుతమున్న విశాలాంధ్ర భవన నిర్మాణం జరిగే సందర్భంగా ఆ ప్రాంతానికి 'సుందరయ్య నగర్' అని నామకరణం చేయాలని అప్పటి పార్టీ విజయవాడ నగర కమిటీ నిర్ణయించింది. ఆ నిర్ణయాన్ననుసరించి ఆయన పేరుతో ఒక బోర్డు పెట్టి ఆ సందర్భంగా జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఆ వార్తను 'సుందరయ్య నగర్ ప్రారంభోత్సవం' శీర్షికతో విశాలాంధ్రలో ప్రచురించారు. ఆ వార్త పేపరులో పడిన సాయంత్రమే సుందరయ్య ఎక్కణ్ణుంచో విజయవాడ వచ్చారు. పత్రికలో ఆ వార్త చూసి ఆయనెంతో చికాకు పడ్డారు. తతిమ్మా ఎడిషన్లలో ఆ వార్త ప్రచురించవద్దని ఆయన సంపాదకవర్గాన్ని కోరారు. తర్వాత తన పేరుతో ఏర్పాటు చేసిన బోర్డును కూడా తీసివేయించారు. ఆ విధంగా ఆయన వ్యక్తి ఆరాధనాతత్వాన్ని వ్యతిరేకించి ఆనాడే తన విలక్షణమైన వ్యక్తిత్వాన్ని నిరూపించుకున్నారు. జనశక్తి దినపత్రిక ప్రారంభోత్సవం సందర్భంగా జరిగే సభ అది. హాజరైన జనం 'సుందరయ్య జిందాబాద్' అని నినాదాలు చేస్తుంటే ఆయన వారిని వారించారు. అలాంటి నినాదాలు తనకు నచ్చవనీ, తాను చనిపోయేంతవరకూ కమ్యూనిస్టుగా ఉండి విధి నిర్వహణలో మృతి చెందినప్పుడే అలాంటి పొగడ్తలు కురిపించవచ్చుగానీ.. తాను జీవించి ఉండగా జిందాబాద్ నినాదాలు ఇవ్వొద్దని ఆయన నిర్బంధంగా చెప్పారు. అలాగే తన పేరిట విగ్రహాలను వేయడాన్ని కూడా ఆయన తీవ్రంగా తప్పుపట్టేవారు. విగ్రహాలకు బదులుగా గ్రంథాలయాల వంటివాటిని స్థాపించి ప్రజల్లో చైతన్య, విజ్ఞాన కాంతులను ప్రసరింపచేయాలని కోరేవారు.

సుందరయ్యకు ఓసారి పెద్ద జబ్బు చేసింది. ఆయన మాస్కోకు చికిత్సకు వెళ్లేముందు మద్రాసు ఆసుపత్రిలో ఉంటున్న ఆయనను పరామర్శించి వీడ్కోలు చెప్పేందుకు అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి మద్రాసు వెళ్లారు. మీరు ఆరోగ్యంతో తిరిగి రావాలని తాను ఆంకాంక్షిస్తున్నాననీ, అయితే ఈ సందర్భంగా మీ కోరిక ఏమిటనీ సుందరయ్యను ప్రశ్నించారు. దీనికాయన తనకెలాంటి సదుపాయాలూ సమకూర్చవద్దనీ, తెలంగాణా పోరాటంలో పాల్గొని ఇంకా జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టులను విడుదల చేస్తే సంతోషించగలననీ చెప్పారు. ఈ విషయమై ఎంతోకాలంగా విన్నపాలు పంపినా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. సుందరయ్య కోరిక మేరకు ఆనాటికి జైళ్లలో ఉన్న తెలంగాణా పోరాట యోధులందరినీ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణా వీరుడు నల్లా నరసింహులు తన ఆత్మకథలో రాసుకున్నారు.

సుందరయ్య మాస్కోలో చికిత్స పొందుతున్న సందర్భంలో జనశక్తి పత్రికలో.. ఆసుపత్రిలో ఉన్న సుందరయ్యను సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సుస్లోవ్ వచ్చి పరామర్శించారనే వార్త వచ్చింది. ఈ వార్తను సుందరయ్య మాస్కోలో చూశారు. వెంటనే అప్పటి జనశక్తి సంపాదక బాధ్యతలు చూస్తున్న బొమ్మారెడ్డికి సుందరయ్య మాస్కో నుంచి ఓ ఉత్తరం రాశారు. 'నేనుగానీ, లీలగానీ ఈ వార్తను పంపలేదు. ఇక్కడ డాక్టర్లు తదితరులు నన్ను శ్రద్ధగా చూస్తున్నారనేది వాస్తవమే. కానీ సుస్లోవ్ వచ్చి నన్ను పరామర్శించారన్నది నిజంకాదు. ఆ వార్త మీకెలా వచ్చిందో. అది సున్నితమైన అంశమిది. మన పత్రికలో ఆ పొరబాటును సరిదిద్దండి' అని ఉత్తరంలో రాశారు. సుస్లోవ్ అంతటి గొప్ప నాయకుడు తనను పరామర్శించడానికి వచ్చినా.. ఆనాటి రాజకీయ పరిస్థితి దృష్ట్యా నిర్మొహమాటంగా ఆ వార్తను సరిచేయమనడం సుందరయ్య సున్నిత రాజకీయ దృక్పథానికి చిహ్నం. ఆయన అనారోగ్యంతో ఉన్నా అదే ఉత్తరంలో.. ఇక్కడ కామ్రేడ్స్ పరిస్థితి గురించి సవివరంగా తెలుపాల్సిందిగా రాయడం విశేషం. సుందరయ్య క్రమశిక్షణను ఖచ్చితంగా పాటించేవారు. ఓసారి ప్రజాశక్తిలో పనిచేసేవారిలో అకస్మాత్తుగా నలుగురు సబెడిటర్లు జబ్బు పడ్డారు. ఆ సమయంలో బాధ్యతలు నిర్వహిస్తున్న బొమ్మారెడ్డి వద్దకు సుందరయ్య వచ్చి.. అస్వస్థత చెందిన సబెడిటర్లు తిరిగి పనిలోకి వచ్చేంతవరకూ రచయితలుగా ఉన్న



నలుగురిని నేను పంపుతాను. అందుకు నీవు అంగీకారం తెలుపుతావా? అని అనుమతి కోరారు. నిజంగా ఆయన స్థానమేమిటీ, నా స్థానమేమిటీ అన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా సంపాదక బాధ్యతలు నిర్వహిస్తున్న తన అంగీకారాన్ని కోరడం సుందరయ్య క్రమశిక్షణకూ, నమ్రతకూ ప్రబల నిదర్శనమని బొమ్మారెడ్డి తన స్వీయ గ్రంథం 'జ్ఞాపకాలు-అనుభవాలు'లో పేర్కొన్నారు. ◆

ఉన్నదానితో సంతృప్తి పడడం ఉత్తమం, మనకున్న జ్ఞానం చాలని భావించడం అవివేకం - ఎస్ రాధాకృష్ణన్

ప్రకృతి నడకను అనుసరించు.. దాని రహస్యం ఓర్పే - ఎమర్సన్

సాంద్రీకరించబడిన ఆర్థికాంశాలే రాజకీయాలు - కారల్‌మార్క్స్

దేనికీ ఎన్నడూ భయపడకు అది నీ బలహీనతకు సూచిక - నెహ్రూ

విత్తనం నూతన జీవితం కోసం మరణిస్తుంది... మనిషి కూడా - జాన్‌కీట్స్

తన బలహీనతను గుర్తించలేని ఏ వ్యక్తీ కీర్తి శిఖరాలను అధిరోహించలేడు - రస్కెల్

ఒక వ్యక్తి నీకు కోపం తెప్పించగలిగాడంటే, అతడు నీ మీద విజయం సాధించాడన్నమాట ! - ఎలిజబెత్

మన మాటల్లో చేతల్లో ఎక్కువ భాగం పనికిరానివే ఉంటాయి. వాటిని వదిలేయాలి - మార్కస్ అరెలియస్

రాములోరి సంపద ఎంతో....

ప్రజాశక్తి-రాజంపేట

భద్రాద్రిలో శ్రీరామచంద్ర ప్రభువుకు గుడికట్టించి, ఆభరణాలు చేయించి రామ దాసుగా ఖ్యాతినొందిన గోపన్న మాదిరి ఒంటి మిట్ట కోదండ రామాలయ పునరుద్ధరణ చేసి, వజ్రకిరీటాలు, బంగారు అభరణాలు, వాహ నాలు తయారు చేయించి కోట్లాది రూపాయల ఆస్తులు సేకరించి వాసుదాసుగా కీర్తినొందారు వావిలకొలను సుబ్బారావు. తెలుగు సాహి త్యంలో అనేక కీర్తిప్రతిష్టలను ఆయన సొంతం చేసుకున్నారు. శ్రీమద్‌వాల్మీకి రచించి ఒంటి మిట్ట శ్రీకోదండ రామస్వామికి అంకితమిచ్చిన సుబ్బారావుకు ఆంధ్రవాల్మీకి అనే బిరుదు వచ్చింది. ఒంటిమిట్టలోని శృంగిశైలంపై సుబ్బారావుకు గుడి నిర్మించి, విగ్రహం ఏర్పా టు చేసి నిత్యం పూజలు జరుపుతున్నారు. క్రీ.శ. 1863 జనవరి 23న కడప జిల్లా జమ్మ లమడుగులో కనకాంబ, రామచంద్రరావు దంపతులకు జన్మించిన వావిలకొలను సుబ్బా రావు తన వివాహానంతరం ఘటికాచలవాసా నృసింహ కేశవా అనే శతకాన్ని రాస్తుండగా ఒకనాటి రాత్రి స్వప్నంలో సీతారాములు కనపడి ఇచ్చట నీవేమి చేయుచున్నావు. ఒంటిమిట్టకు రారాదా అని పిలిచారట. ఉదయాన్నే సుబ్బా రావు ఒంటిమిట్టకు బయలుదేరారు. 1906లో ఒంటిమిట్టలో, నివాసమేర్పరచున్న ఆయన తన సొంత ఆస్తిని అమ్మగా వచ్చిన 84 వేల రూపాయలను కోదండరామ సేవా సమాజానికి సమర్పించారు. అదే సమయంలో ఒంటిమిట్ట కోదండరామాలయం శిథిలా వస్థకు చేరింది. ఆ పరిస్థితుల్లో ఆంధ్ర వాల్మీకి కారణజన్ములుగా అవతరించి స్వామి ప్రేరణ తో ఒంటిమిట్టలోని వాసమేర్పచుకుని మరు గున పడిన ఈ మహా క్షేత్రాన్ని పునరుద్ధరించ డానికి అవిశ్రాంతంగా కృషిచేసి తన జీవితాన్నే ఫణంగా పెట్టారు. టెంకాయచిప్పచేత పట్టు కుని మన రాష్ట్రంతో పాటు తమిళనాడు రాష్ట్రంలో పాదయాత్ర చేస్తూ ఒంటిమిట్ట కోదండ రామునికి ఎనలేని భవనాలు, భూ ములు, వజ్ర కిరీటాలు, బంగారు అభరణాలు సమకూర్చిన మహనీయుడు సుబ్బారావు. నాడు ఆయన సంపాదించిన ఆస్తులు నేడు కోదండ రాముడిని కోటీశ్వరునిగా నిలిపాయి. ఆయన సంపాదించి రాములోరికి అర్పించిన ఆస్తులను క్లుప్తంగా అందిస్తున్నాం.

భూములు

కడప జిల్లా బద్వేలు తాలుకా లక్క వారిపల్లె లోని సర్వే నెంబరు 86లో 3.63 ఎకరాలు, 81లోని 2.35 ఎకరాలు, రాజం పేట తాలుకా చిట్వేలి మండలం తిమ్మాయ పురం అగ్రహారంలోని సర్వే నెంబర్‌లో 0.75 ఎకారలు, రాజంపేట తాలుకాలోని జిల్లేల మడంలో సర్వే నెంబర్ 833లో 0.10, సిద్దవటం తాలుకా ఒంటిమిట్టలోని సర్వే నెంబర్ 2088లో 22.45ఎకరాల భూములు న్నాయి. అలాగే రాజంపేట తాలుకాలోని నాగవరం సర్వేనెంబర్ 519-1లో 0.30 ఎకరాలు, 1.13 ఎకరాలు, పట్టానెంబర్ 201 సర్వే నెంబర్‌లో 159-3లో 1.63ఎకరాలు, 159-13లో ఒక ఎకరాలున్నాయి. నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలుకా తెలుగు రాయ వరంలో 154-1లో 0.47, 0.12, 189-9లో 0.17 ఎకరాలు, 8 ఎకరాలు, తెలుగు రాయవరంలోని సర్వే నేంబర్‌లో 132-2లో 0.62, 3.50 ఎకరాలు, గుంటూ రు జిల్లా బాపట్ల తాలుకా చెరుకుర్‌లోని 37-1 సర్వే నెంబర్‌లో 11.97 ఎకరాలు, ఒక ఎకరా , 37-2 సర్వే నెంబర్ 8 ఎకరా లు, తెనాలి తాలుకా నడిగడ్డ పాలంలోని 484-9 సర్వే నెంబర్‌లో 5.60 ఎకరాలు, వేల్‌పూర్‌లో 0.35 ఎకరాలు, నరసారావుపేట తాలుకా ఇర్లపాడులో 0.16ఎకరాల భూములు న్నాయి. అనంతపురం జిల్లా ధర్మవరంలోని 403 సర్వే నెంబర్‌లో రూ. 30 కోట్ల విలువ చేసే ఎకరా భూమి వుంది.

కబ్జాకు గురైన ఆస్తులు

ఒంటిమిట్ట కోదండ రామునికి సంబంధించి మొత్తం 194.78 ఎకరాల భూములున్నాయి. అందులో 40.47 ఎకరాల భూములను ఇళ్ల పాట్ల రూపంలో విక్రయించా రు. మారో 26 ఎకరాల దేవుని మాన్యం భూములను పనిపాటల వారు ఇనాము కింద అనుభవిస్తున్నారు. మరికొన్ని ఆలయ ఆధీనంలో వుండగా, 45.55 ఎకరాల భూముల కబ్జాకు గురయ్యాయి.

సీతా, రామ, లక్ష్మణ విగ్రహాలకు వున్న 3 బంగారుతో కూడిన వజ్ర కిరీటాలు కూడా మాయమయ్యాయి. ప్రస్తుతం వీటి స్థానంలో బంగారు పూత పూసిన రాగి కిరీటాలు బ్యాంకు లాకర్‌లో వున్నాయి. సీతమ్మతల్లికి 335 గ్రాముల బరువు కలిగిన 108 బంగారు కాసుల మాల వున్న అవి కూడా మాయమై నకిలీవి లాకర్‌లో వుంచి నట్లు సమాచారం. అలాగే సుబ్బారావు చేయిం చిన అనేక బంగారు ఆభరణాలు కూడా మా యమై నకిలీవున్నట్లు భక్తులు ఆరోపిస్తున్నారు.

ఆలయానికి చెందిన వెండి, ఇత్తడి వస్తువులతో పాటు ఇతర ఫర్నీచర్ కూడా చాలా మేర గల్లంతైంది. రాములోరి పేరున అనేక ప్రాంతాలలో వున్న పలు భవనాలు కూడా ఆక్రమణకు గురి కాగా, మరికొన్ని ఆల యు ఆధీనంలో లేవు. అయితే వావిలకొలను సుబ్బారావు ఎంతో శ్రమకోర్చి కష్టపడి సమకూర్చిన ఆస్తులు అనేకం పరాధీనంలో వుండటం విచారకరం. ఇప్పటికైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని పరుల గుప్పిట్లో వున్న ఆస్తులు స్వాధీనం చేసుకోవడంతో పాటు వజ్ర కిరీటా లు, బంగారు నగలు, భవనాలపై విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



భవనాలు

- ఒంటిమిట్టలోని శ్రీ రామకుటీరం
- శ్రీ కోదండరామాలయానికి చెందిన గ్రథాలయ భవనం
- ఒంటిమిట్టలోని వాల్మీకి ఆశ్రమం
- ఒంటిమిట్టలోని ఒక పెంకుటిళ్ళు
- ఒంటిమిట్టలోని ఒక బోదిళ్లు
- ఒంటిమిట్టలోని సిద్ద ఆశ్రమము
- మద్రాసులోని ట్రిప్లికేన్‌లో శ్రీరామమందిరం
- కడప మోచంపేటలోని రామచంద్ర భవనం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలో వాసుదాస పూజా మందిరం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలో వాల్మీకి ఆశ్రమం
- గుంటూరు జిల్లా సాతానుపల్లెలోని శ్రీరామ కుటీరం
- తెనాలి తాలుకా నడిగడ్డపాలెంలో బోదిళ్లు
- తెనాలి తాలుకా నడిగడ్డపాలెంలో వాల్మీకి ఆశ్రయం
- తిరుమలకొండపై వున్న వంగూరి సీతారామయ్య ఇల్లు

ఆంధ్రవాల్మీకి సేకరించిన ఆస్తులివే...!

బంగారు అభరణాలు

- 27 ఎర్రరాళ్ళు; 54తెల్లరాళ్ళు, ఒక నీలంరాయి, వజ్రాలతో కూడిన బంగారు వజ్ర కిరీటం
- ఏడు ఎర్రరాళ్ళు, ఒక తెల్లరాయితో కలిపి 22 తులాలతో సీతాదేవికి బంగారు వజ్ర కిరీటం
- ఏడు ఎర్రరాళ్ళు, ఒక తెల్లరాయితో కలిపి 22.50 తులాలతో లక్ష్మణునికి ఒక బంగారు వజ్ర కిరీటం
- 2/13/32 తులాల ఎర్రరాళ్ళ బంగారుతాలి
- ఒక బంగారు తాళి, బంగారు తాడు.
- 7/5/8 తులాల ఒక బంగారు స్ట్రింగ్, ఒక పెద్ద బంగారు తాళి, బంగారు బిళ్ళలు
- 13-11/16 తులాల 18 బంగారు గుల్లకంటెలు
- 18-13/16 తులాల 30 తెల్లరాళ్ల, 8 ఎర్రరాళ్ళు, ఆకుపచ్చరాయి కలిగిన ఒక హారం
- 2-7/16 తులాల ఎర్రరాళ్ల కలిగిన 2 బంగారు చైన్లు
- 3-9/13 తులాల ఒక ఎరుపు రాయి, 20 చిన్న తెల్లరాళ్ళ కలిగిన ఒక బంగారు చైను
- 2-7/8 తులాల తెల్లరాయి, 7 ముత్యాలు కలిగిన ఒక బంగారు చైను
- 28 అతుకుల ఒక బంగారు జడ, 3 పెద్ద, 3 చిన్నవి కలిగిన బంగారు కుచ్చుళ్ళు
- 91 ఆకుపచ్చ రాళ్ళు, 9 ఎర్రరాళ్ళు, ఒక పెద్దరాయితో బంగారు పూత కలిగిన ఒక ఎంబ్రాయిడెడ్ వైరముాడి
- 29 రాళ్ళు కలిగిన ఒక బంగారు పూత రాజముడి
- 21 రాళ్ల కలిగిన ఒక బంగారు పూత రాజముడి
- మూడు జతల బంగారు చెవి కమ్మలు
- ఒక బంగారు పతకము, పూజా పతకము
- చెక్కల అన్నపూర్ణమ్మ బహూకరించిన బంగారు మెడ హారం

వెండి వస్తువులు

- 4 పల్లెములు, రెండు చిన్నపల్లెములు, పెద్ద ఆర్ఘ్యపాత్ర, 2 మాస్స్, చెంచాలు, సమరాయి, వింజామరలు, వెండిగిన్నె,వెండి పాత్ర, 4 చిన్న ఉద్ధరిణిలు, 72 తులాల మూతతో కూడిన కమండలం, వెండికూజా, గ్లాసు, మర కలిగిన మూత

ఇత్తడి వస్తువులు

- 4 పెద్ద గంగాళాలు, 2 సీసపు పల్లెములు, 3 సీసరహిత పల్లెములు, 3 వేపుడు పళ్ళెములు, ఇనుపపొయ్యి, 30 శేర్లఅండా, 20 శేర్లఅండా, చిన్నగంట, పెద్దగంట, 3 పెద్దజోడు తబలాలలు, సోమసూత్రం, ఒకటిన్నర శేరు పాత్ర, రెండున్నర పాత్ర, 2 చిన్న గంగాళాలు, 3 చిన్నజోడు తబలాలు, బ్రస్ విన్సోస్, ఇత్తడిపై కప్పు గిన్నెలు, 2 పాత్రలు, 2 జతల కూర గిన్నెలు

వీటితో పాటు కోదండరామస్వామి వారికి వివిధ రకాల అలంకరణ వస్తువులు అప్పట్లోనె 5 వేల రూపాయల విలువగల గ్రంథాలయ పుస్తకాలు, 21 రకాల ఫర్నీచర్‌లను సంపాదించి పెట్టారు.

నిరంతరం ప్రజాసేవలోనే...

అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ తౌహిద్ ఖాన్

ప్రజాశక్తి - కడప అర్బన్

సమాజంలో ఎంతో మంది పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తూ ఉన్నారు. ఇటువంటి వారికి చేయూతనివ్వాలనే లక్ష్యంతో అబ్దుల్ కలాం సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ తహిద్ ఖాన్ అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. తన పెద్దనాన్న లయన్ పఠాన్ ఖాసింఖాన్, తన తండ్రి పఠాన్ షరీఫ్‌ఖాన్ సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకుని 2017లో అబ్దుల్ కలాం సేవా సమితి స్థాపించానని చెప్పారు. ప్రజలకు సేవ చేయడమే ముఖ్య ఉదేశమని తెలిపారు. ఇప్పటి వరకు అనేక మంది నిర్భాగ్యులకు అన్న,వస్త్ర దానం చేశామని పేర్కొన్నారు.



తిరుపతిలో యువతేజం ఫౌండేషన్ నుంచి సన్మానం అందుకుంటున్న తౌహిద్‌ఖాన్


హాస్టల్ విద్యార్థులు దుప్పట్లు పంపిణీ చేస్తున్న తౌహిద్‌ఖాన్



చలికాలంలో రోడ్లపై, ఫుట్‌పాతులపై నిద్రించే అభ్యాగ్యులకు దుప్పట్లు అందించామని తెలిపారు. నిరాశ్రయుల వసతి గృహాలకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదివే విద్యార్థులకు పరీక్ష కిట్స్ పంపిణీ చేశామన్నారు. ప్రతి ఏడాది వినాయక చవితి పండుగ రోజు పర్యావరణ పరిరక్షణకు పాటుపడేలా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థులకు క్రీడ, సాంస్కృతిక, వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశామని తెలిపారు. కోవిడ్ సమయంలో 200 కుటుంబాలకు రేషన్ కిట్స్ అందించి ఆదుకున్నామని చెప్పారు. లాక్‌డౌన్‌లో రెండు పూటల అన్నదానం చేశామన్నారు. రంజాన్ తోఫాలో భాగంగా రేషన్ పంపిణీ చేశామని పేర్కొన్నారు. వృద్ధాశ్రమానికి గ్రీజర్ అందించామని తెలిపారు. సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి వివిధ స్వచ్ఛంద సంస్థలు అవార్డులు, పురస్కారాలు ప్రదానం చేశాయని చెప్పారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో బెస్టు హ్యూమ్యానిటీ అవార్డును ఐడియాన్స్ అనే ఎన్‌జిఒ సంస్థ ప్రదానం చేసిందన్నారు. నెల్లూరులో ప్రపంచ మానవహక్కుల సంఘం ఆధ్వర్యంలో సేవా భారత్ అవార్డు అందుకున్నానని పేర్కొన్నారు. వివేకానంద సేవా పురస్కార్ ఇలా దాదాపు 20 అవార్డు, పురస్కారాలు వచ్చాయని తెలిపారు. భవిష్యత్‌లో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తానని చెప్పారు.

చిరునామా :
ప్రజాశక్తి తెలుగు దినపత్రిక కార్యాలయం
42/347-10-1, సింహపురి కాలనీ, స్టెన్సర్ వద్ద, కడప. ఫోన్ 08562 295623

మానసిక దివ్యాంగులకు సేవ చేయడం ఆనందంగా ఉంది

సామాజికవేత్త అల్ షిఫా మహమ్మద్ రఫీ

ప్రజాశక్తి - కడప అర్బన్

మానసిక దివ్యాంగ పిల్లలకు అన్ని విధాల శిక్షణ ఇస్తూ ఆటల పోటీలలో విదేశాలకు వెళ్లడమే కాకుండా గోల్డ్ మెడల్ సంపాదించిన మా విద్యార్థులను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని తపన ఉందని అల్ షిఫా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్ర వ్యవస్థాపకులు మహమ్మద్ రఫీ అన్నారు. శనివారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ అల్‌షిఫా మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రాన్ని 2001, ఏప్రిల్ 20వ తేదీ ప్రారంభించామని పేర్కొన్నారు. అప్పుడు కేవలం ఆరుగురి పిల్లలతో ప్రారంభమై దినదినాభివృద్ధి చెందుతూ అదే సంవత్సరం 32 మంది మానసిక దివ్యాంగులు చేరారని తెలిపారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో మొట్టమొదటి పునరావాస కేంద్రం కుల,మతాలకు, వర్ణాలకు అతీతంగా సేవలను అందిస్తూ 22 సంవత్సరాలు పూర్తి చేసుకుని 23వ సంవత్సరంలో అడుగు పెట్టామని చెప్పారు. ఇప్పటివరకు 569 మంది దివ్యాంగులకు సేవ చేశామని పేర్కొన్నారు. ఇందులో శిక్షణ తీసుకున్నటువంటి ఎంతోమంది పిల్లలు వికలాంగుల నుంచి సకలాంగులుగా మారి వారి జనజీవనంలో కలిసి ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారని తెలిపారు. అందుకు నాకు సంతోషంగా ఉందన్నారు. స్వయం అభివద్ధి చెందుతూ స్వతహాగా వారే వ్యాపారాలు చేసుకునే స్థితిలో చేరుకున్నారని చెప్పారు. 2016వ చట్టాన్ని అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో మానసిక దివ్యాంగ పిల్లలను ప్రభుత్వ ఉద్యోగాల్లో అవకాశం కల్పించడం జరిగిందని ఆ ఉద్యోగ అవకాశాలను తమ అల్ షిఫా మానసిక దివ్యాంగ పునరావస కేంద్రం నుంచి శిక్షణ తీసుకున్నటువంటి అబ్బాయిని నేడు ప్రభుత్వ ఉద్యోగిగా చేయడంలో కషి చేశామని చెప్పారు. నేడు ఆ అబ్బాయి స్వతహాగా బతుకుతూ తన తల్లిదండ్రులకు ఆస´రాగా నిలిచాడని పేర్కొన్నారు. చాలామంది అమ్మాయిలు వారు వారి స్వతహాగా ఇళ్లల్లో పనులు చేసుకుంటూ తమ కుటుంబ సభ్యులతో ప్రశాంత జీవనాన్ని సాగిస్తూ ఉన్నారన్నారు. ఈ పునరాస కేంద్రంలో ఎంతో మనస్ఫూర్తితో సేవలను అందిస్తున్నటువంటి సిబ్బంది ఉన్నారు. సిబ్బంది సహకారంతో నేడు 23 సంవత్సరాలు పూర్తి చేసుకోగలిగామని అన్నారు. పిల్లలను ఆటల పోటీల యందు ప్రత్యేక శిక్షణ నేర్పించి తమ పిల్లలకు జాతీయ స్థాయి అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రతిభా పాటవాలు ప్రదర్శించే విధంగా శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. అందులో భాగంగానే ఏషియన్ స్పెసిఫిక్ గేమ్స్‌లో అల్ షిఫా మానసిక దివ్యాంగ పిల్లవాడు పాల్గొ న్నాడని చెప్పారు. ఈ ఆటలు ఆస్ట్రేలియా దేశం అక్కడికి తమ విద్యార్థి మలిశెట్టి సాయినాథ్‌ను తీసుకుని వెళ్లామని తెలిపారు. ప్రజలకు రక్తదాన అవగాహన కల్పిస్తూ స్వయంగా తాను కూడా రక్తదానం చేస్తూ ఎటువంటి సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండి తమ చేతనైనంత సహాయ సహకారాలు అందిం చడంలో ముందు ఉంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పునరావాస కేంద్రం పాత రిమ్స్ ఆవరణంలో ఉన్నన్నారు. గత ఏడాది నుంచి అధికారుల సూచన, తల్లిద ండ్రుల అభ్యర్థన మేరకు జిల్లాలోని మొట్ట మొదటి వయోవద్ధుల మానసిక దివ్యాంగుల కేంద్రాన్ని ప్రారం భించామని తెలిపారు. అందులో ఏమి పని చేసుకోలేనటువంటి మానసిక వయోవద్ధులను తీసుకుని వారికి సేవ చేయడం మొదలు ప్రారంభించామని చెప్పారు. 18 ఏళ్ల పైబడి ఆపై వయసు ఉన్న మానసిక దివ్యాంగులను మా కేంద్రంలో వారికి తగిన విధంగా శిక్షణను ఇస్తూ ఉన్నామని పేర్కొ న్నారు. ఇందుకు సహక రిస్తున్న జిల్లా అధి.కారులకు, అనధికారులకు, తల్లితండ్రులకు ఎంతో రుణపడి ఉన్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మానసిక దివ్యాంగ పిల్లలకు, అలాగే పెద్దవారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని తెలిపారు. గతంలో రాష్ట్రానికి విచ్చేసినటు మాజీ గవర్నర్ సుశీల్ కుమార్ షిండే, కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, కలెక్టర్, ఎస్పి, అలాగే ఇతర ఉన్నత అధికారులు, అనధికారులు విచ్చేసి అల్ షిఫా మహమ్మద్ రఫీ షేక్, సామాజికవేత్త, మానసిక దివ్యాంగులకు చేస్తున్నటువంటి సేవలను కొనియాడారు. భవిష్యత్తులో ఏదైనా అవసరం ఉంటే, మేము ముందుండి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న చాలామంది పిల్లలు, సకలాంగులతో సమానంగా, స్వయం ఉపాధిని పొందుతూ తమ జీవితాన్ని ప్రశాంతంగా కొనసాగిస్తున్నారని చెప్పారు.





ఎంఎల్ఎ, మేయర్, ప్రముఖులచే సన్మానం అందుకుంటున్న రఫీ



ఎంపి అవినాష్‌రెడ్డితో రఫీ, ప్రిన్సిపల్, విద్యార్థులు



వికలాంగుల దినోత్సవంలో జడ్జి కవి, వికలాంగులశాఖ ఏడి కృష్ణ కుమార్



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న రఫీ

అత్యాధునిక వైద్యానికి ఎయిమ్స్ అగ్రగామి

పెద్ద నగరాలకు ధీటుగా అత్యాధునిక వైద్యసేవలు - సుధీర్ఘ అనుభవం కలిగిన వైద్యనిపుణులతో చికిత్సలు
24/7 అత్యవసర సర్వీసులకు సేవలు - ప్రముఖ స్త్రీవ్యాధి నిపుణులు రెడ్డప్పగారి మమతేశ్వరి





ప్రజాశక్తి-కడప

దేశంలోని చెన్నయ్, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో లభించే అత్యాధునిక శస్త్రచికిత్సలు కడప నగరంలోని అరుణాచల ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో అందుబాటులో ఉన్నాయని ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు రెడ్డప్పగారి మమతేశ్వరి పేర్కొన్నారు. ప్రజాశక్తి దినపత్రిక 43 వార్షికోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాశక్తి పత్రిక వాస్తవాలకు అద్దంలా నిలుస్తోం దన్నారు. ప్రధాన రాజకీయ పార్టీల మధ్య సమతౌల్యం పాటిస్తూ వాస్త వాలను ప్రజల ముంగిట నిలవడం క్లిష్టతరమైన కర్తవ్యాన్ని నిర్వహి స్తోందని ప్రశంసించారు. అనంతరం దేశంలోనే అరుదైన ఆపరేషన్ల నిర్వ హించే సామర్థ్యం కలిగిన హాస్పిటల్స్ చెన్నయ్, ముండ బయ్, హైదరా బాద్, బెంగళూరు ప్రాం తాల్లో కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సతోపాటు సంతాన సాప ల్యత, లాప్రోస్కోపిక్ శస్త్రచికిత్సలు, సంపూర్ణ గుండె చికిత్సలు, యాంజియాప్లాస్టీ, యాంజి యోగ్రామ్, స్టెంట్‌ఆపరేషన్లు నిర్వహిం చడం అందరికీ తెలిసిందేనన్నారు. ప్రస్తుతం ఇటు వంటి శస్త్ర చికిత్సలు కడప నగరంలోని అరుణాచల ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిలో అందుబాటులోకి తెచ్చామన్నారు. చిన్న పిల్లల గుండె స్కానింగ్ దగ్గర నుంచి చిన్నపిల్లల్లో అరుదుగా ఏర్పడే గుండెరంధ్రాల ఆపరేషన్లు, హార్ట్‌ఎటాక్, మైల్డ్‌స్ట్రోక్, సంతాన సాపల్యత సదుపాయాలు, మహిళలకు సిజేరియన్, ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్లు, హైరిస్క్ ప్రెగ్నెన్సీకేర్, మోనోపాజ్, గర్భాశయ క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భసంచి తొలగించడం, ఓవరీస్‌లోసిస్ట్‌ల తొలగింపు, ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ తొలగించడం, పిల్లలు లేనివారికి చికిత్స, సాధారణ కాన్పులు, గర్భిణుల్లో హైబీపీ, సుగర్, థైరాయిడ్, గుండె జబ్బులు, నెలసరి సమస్యలు, విషజ్వరాలు, జలుబు, దగ్గు, ఊపిరితిత్తుల్లో నీరు, టిబి, ఆయాసం, కామెర్లు, పాయిజినింగ్, పాము కాటు, తేలుకాటుకు చికిత్సలు అందు బాటులో ఉన్నాయని తెలి పారు. వీటితోపాటు హెర్నియా, హైడ్రోసీల్, అపెండిసైటీస్, వెరికోస్ వీన్స్, గాల్‌బ్లాడర్ స్టోన్స్, పేగురంధ్రం, ఫిషర్, ఫిస్టుల, ఫైల్స్, థైరాయిడ్ సర్జరీలు, ఎముకలకు చికిత్సలు, కీళ్లమార్పిడి ఆపరేషన్లు స్పైన్ సర్జరీలు చేస్తామని తెలిపారు. వ్యాధుల నిర్ధారణకు ఉపయోగించే అత్యాధునిక క్యాత్‌ల్యాబ్, అడ్వాన్స్‌డ్ ఐసియు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్స్, డెలివరీ సైట్, స్పెషల్ రూములు, డీలక్స్‌రూములు, జనరల్‌వార్డ్సు, జన రల్ ఎక్స్‌రే, 24 గంటలపాటుల్యాబ్, ఎక్స్‌రే, అంబులెన్స్, వెహికల్ పార్కింగ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. 24 గంటల పాటు ఎమర్జెన్సీ సర్వీసులను అందిస్తామని చెప్పారు. ఇన్సూరెన్స్, హెల్త్ ప్యాకేజీ సదుపాయాలు ఉన్నాయని పేర్కొన్నారు.



సంఘాన్ని బలోపేతం చేసేందుకు కృషి

తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు సూర్యనారాయణ



ప్రజాశక్తి - కడప

జిల్లాలో, రాష్ట్రంలో తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘాన్ని రాబోవు రోజుల్లో మరింతగా బలోపేతం చేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని కడప జిల్లా తొగట వీర క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండారు సూర్యనారాయణ అన్నారు ప్రజాశక్తి 43వ వార్షికోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. తొగట వీర క్షత్రియ కులానికి చెందినవారు చాలా వెనుకబాటుతనానికి గురవుతున్నారని అన్నారు. ఈ వెనుకబాటు తనాన్ని రూపుమాపేందుకు సంఘం శాయశక్తుల కృషి చేస్తుందని తెలిపారు. వెనుకబాటు తనం పోవాలంటే విద్య, వైద్యం, ఆర్థిక చేయూతను తొగట వీర క్షత్రియ కులస్తులకు ప్రభుత్వం అందించాలని ఈ సందర్భంగా అన్నారు. ఆరోగ్యపరంగా తొగటవీర క్షత్రియ కులానికి చెందిన కుటుంబ సభ్యులు ఎవరైనా బాధపడుతుంటే వారికి "తొగటవీర క్షత్రియ చేయూత ట్రస్ట్" ద్వారా ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 30 కుటుంబాలను ఆదుకున్నట్లు తెలిపారు. తొగట వీర క్షత్రియ కులస్తులకు విద్య, వైద్యం, ఆరోగ్యం, సంక్షేమ పథకాల కోసం నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనుకోని సంఘటనలు జరిగితే సంగం ముందుకు వచ్చి తెలియజేయాలని తెలిపారు. జిల్లావ్యాప్తంగా పొద్దుటూరు, జమ్మలమడుగు, కడప సంఘాల ద్వారా జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు సంఘం తరపున ప్రతి సంవత్సరం అందజేస్తున్నట్లు తెలిపారు. ఉన్నత విద్య అభ్యసించే తొగట వీర క్షత్రియ కులానికి చెందిన విద్యార్థులకు ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. తొగట వీర క్షత్రియ సంక్షేమ కులానికి చెందిన పేద విద్యార్థులకు అన్ని విధాలుగా సంఘం తరపున సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరులో ఇంటర్ విద్యార్థులు డాక్టర్ విద్య చదివేందుకు పూర్తిగా ఆర్థిక సహాయం సంఘం తరపున అందిస్తున్నామని తెలిపారు. రాబోవు రోజులో సంఘం బొలోపేతానికి వరిద్యగా కృషి చేస్తామని తెలిపారు. బీసీ జనగణన చేయించాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు అమలు చేస్తున్న సత్యాన్ని కూడా బీసీలకు అమలు చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా సంఘం తరపున మరిన్ని సేవా, సామాజిక కార్యక్రమాలను సంఘం ట్రస్ట్ ద్వారా చేపడతామని చెప్పారు. ప్రభుత్వం చేనేతలకు అందిస్తున్న లబ్ధి ఎవరికైతే అందలేదో ఆ కుటుంబాలకు ప్రభుత్వం నుంచి లబ్ధి చేకూరేలా సంఘం తరపున కృషి చేస్తామని చెప్పారు. తొగట వీర క్షత్రియ కులానికి సంబంధించిన వారికి ప్రభుత్వం చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

పార్లమెంట్‌పై అవగాహనకు

నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్

- జిల్లా స్థాయిలో నెహ్రూ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహణ
- యువతలో నాయకత్వ లక్షణాల పెంపే లక్ష్యం
- యువత అభిప్రాయాలను పరిగణలోకి తీసుకునే అవకాశం
- రాజకీయాల దిశగా యువత అడుగులువేయడమే ధ్యేయం
- నెహ్రూ యువకేంద్ర అధికారి మణికంఠ



సాంస్కృతిక కార్యక్రమాల్లో యువతీ యువకులు



లైబ్రరీని ప్రారంభిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - కడప అర్బన్

ఏ దేశానికైనా అక్కడి యువతీ యువకులు వెన్నెముక లాంటి వారు అని చెప్పవచ్చు. ఆయా దేశాల అభివద్ధిలో యువత భాగస్వామ్యం లేకుండా అభివద్ధి అసాధ్యం అన్నది జగమెరిగిన సత్యం. ఇక మన దేశానికి వస్తే ప్రపంచ దేశాల కన్నా యువత శాతం గణనీయంగా ఉంది. ఇలాంటి యువతకు దేశానికి హదయం లాంటి పార్లమెంటు గురించి మరింత అవగాహన కల్పించేందుకు నెహ్రూ యువ కేంద్రాలు కషి చేస్తున్నాయని కేంద్రం అధికారి మణికంఠ అన్నారు. ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ రాజకీయాల్లో కూడా రాణిం చాలన్నదే ధ్యేయంగా జిల్లా స్థాయిలో నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాస్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ గురించి ఆయన మాటల్లోనే.. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నెహ్రూ యువ కేంద్రాలు పనిచేస్తున్నాయన్నారు.. యువతీ యువకుల అభ్యున్నతికి, వారిని సరైన మార్గంలో నడిపించడమే లక్ష్యంగా, యువతను చైతన్యపరిచేందుకు నెహ్రూ కేంద్రాలు పనిచేస్తున్నాయని తెలిపారు. అందులో భాగంగా ఏటా అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెహ్రూ కేంద్రం నిర్వహిస్తుందని చెప్పారు. అందులో ఒక కార్యక్రమం జిల్లా స్థాయి నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్. పార్లమెంటులో ఏ విధంగా చర్చలు జరుగుతాయో, పార్లమెంటు పనితీరు ఏ విధంగా ఉంటుందో యువతకు సరైన అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. పలు పథకాల గురించి యువత మధ్య చర్చ జరగడం వల్ల ఆ పథకాలు ఇంకా విస్తతంగా ప్రజలు వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. మనదేశంలో ఎక్కువ మంది యువత ఉన్నారని, యువశక్తిని రాజకీయాలలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ నిర్మాణానికి ఉపయోగిస్తే దేశాన్ని ప్రపంచంలో అగ్రగామిగా నిలపవచ్చుని తెలిపారు. ఇలాంటి యువత మంచి ఆరోగ్య, ఆహార, చిరు ధాన్యాలను వినియో గించాలని, పలు నియమాలు పాటించాలని చెప్పారు. యువత మన దేశానికి అసలైన సంపద అన్నారు. ప్రతి ఆర్థిక సంవత్సరంలో నెహ్రూ వేకిల్ ఆధ్వర్యంలో ప్రతి నెలలో ప్రభుత్వ ఆదాయం సారం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు.. యువ ఉత్సవ్, క్రీడా పోటీలు అవగాహన శిబిరాలు లాంటివి అనేకం నిర్వహిస్తున్నామని చెప్పారు. రెగ్యులర్ కార్యక్రమాల్లోనే నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమం కూడా ఒకటని తెలిపారు. పెద్ద ఎత్తున జిల్లా స్థాయిలో నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాలను జిల్లాలోని పలు ప్రాంతాలలో నిర్వహించామని చెప్పారు. భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర జిల్లా ఆధ్వర్యంలో గత మార్చి నెలలో జి -20 పై జిల్లాస్థాయి నైబర్ హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని కడపలోని నాగార్జున కళాశాల యువతతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని స్థానిక నాగార్జున మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించామని పేర్కొన్నారు. ముఖ్యంగా జి - 20 సదస్సుకు సంబంధించి వసుదైవ కుటుంబం (ఒకే భూమి ఒకే కుటుంబం ఒకటే భవిష్యత్తు) అనే నినాదం అన్న సందేశాన్ని యువతకు అందించామని తెలిపారు. అంతేకాకుండా వై-20, యువత స్కిల్స్, లేబర్ వెల్ఫేర్, బేటి బచావో బేటి పడావో, సైన్స్ టెక్నాలజీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు వాటి అమలు ఉపయోగాలు గురించి తెలియ జేశామన్నారు. ముఖ్యంగా రాజకీయాలలో యువత పాత్ర, స్వచ్ఛభారత్, ఆయుష్మాన్ భారత్, వంటి అంశాలపై యవతి యువకులకు అవగాహన కల్పించామని తెలిపారు. మాక్ పార్లమెంట్ ద్వారా యువతీ యువకులు అవసరమైన చట్టాలను అలాగే యువ సంపదను కాపాడేలా సంసిద్ధం చేస్తామని చెప్పారు. తాము నిర్వహించే నైబర్‌హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో పాల్గొని యువతీయుకులు తమ అద్భుతమైన ఆలోచనలు, అనేక సలహాలు సూచనలు కూడా అందిస్తారని పేర్కొన్నారు. యువత ఉమెన్ అర్బన్ డెవలప్మెంట్, స్టార్ట్ అఫ్ ఇండియా, హెల్త్, పిఎంఈజిపి, డిజిటల్ ఇండియా ఎడ్యుకేషన్ ఇలా ఎన్నో వాటిపై అవగాహనా కలిగి ఉండాలని తెలిపారు. యువత ప్రజా సమస్యలలో నిమగ్నం అవ్వడానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని చెప్పారు. అలాగే దేశ వ్యాప్తంగా ఎన్‌వైకెఎస్ యువత కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల గురించి యవతీ యువకులకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న వివిధ పథకాలు ఎన్‌వైకె నిర్వహించే కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. దేశానికి వెన్నెముకలాంటి యువతీ, యువకులు ధైర్యంగా, స్థిరంగా తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని చెప్పారు. వారు దేశ వ్యాప్తంగా వినిపించిన అభిప్రాయాలు చట్టసభలలో పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు తమ అభిప్రాయాలను నిష్పక్షపాతంగా వినిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పలుచోట్ల యువత నిర్వహించిన పార్లమెంట్ అందరిని అబ్బుర పరచేదని తెలిపారు. నైబర్హుడ్ యూత్ పార్లమెంట్ కార్యక్రమాల్లో పాల్గొనే వారందరికీ బహుమతి ప్రదానం చేయడంతో పాటు ప్రశంసా పత్రాలను బహూకరించామని చెప్పారు.



జడ్‌పి చైర్మన్ సన్మానిస్తున్న మణికంఠ

సోషల్ మీడియా... భిన్న ధోరణలు

**మీడియా అంటే సమాచారం కోసం
జనం గొంతు వినిపించడం కోసం
ప్రజాసమస్యలపై కదిలించడం కోసం
కదులుతున్న ప్రజలకు తోడు కావడం కోసం
ప్రభుత్వాలను నిలదీయడం కోసం
మీడియా అంటే ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు తోడు కావడం కోసం**

ఇలాంటి అనేక లక్షణాలతో ఉన్నదే మీడియా అనుకుంటే సంప్రదాయ మీడియా సాధానాలకంటే ఈ లక్షణాలను మరింత ప్రస్ఫుటంగా చాటుతున్నదే సోషల్ మీడియా. వేగంగా సమాచారం అందించడంలో సోషల్ మీడియా ముందుంటుంది. అందరికీ అందుబాటులోకి రావడంతో ప్రతీ ఒక్కరూ సమాచారం అందించే పాత్రికేయుడిగా అవకాశం అందుతోంది. మీడియాలో జనం గొంతు వినిపించడం అంటే సోషల్ మీడియా తర్వాతేనని చెప్పవచ్చు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో మెజార్టీ సంస్థలు పెట్టుబడులకు, కట్టుకథలకు పరిమితం అయిపోతుంటే, వాస్తవాలను, జనవాణిని వినిపించడంలో సోషల్ మీడియా పదునైన సాధనంగా మారింది. జనాలను కదిలించడంలో, కదులుతున్న జనాలకు తోడుగా నిలవడంలో మీడియా ముందుండడం ప్రధాన కర్తవ్యం అనుకుంటే దానిని నెరవేర్చడంలో సోషల్ మీడియాది అందెవేసిన చేయి. గడిచిన రెండు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలకు సోషల్ మీడియా ఆయుధంగా మారింది. జనాలను కదిలించడానికి తోడ్పడింది. ఉద్యమ కదనరంగంలో ఉన్న వారికి చేదోడయ్యింది. ప్రభుత్వాలను నిలదీయడంలో సోషల్ మీడియాదే ప్రధాన పాత్రగా మారింది. మీడియా యాజమాన్యాలు నేడు ప్రభుత్వాలకు వత్తాసు పలుకుతూ పాలకుల గొంతు వినిపించడమే తమ పని అన్నట్టుగా మార్చుకున్న నేపథ్యంలో జనం గొంతు వినిపించడానికి సోషల్ మీడియా వేదికగా మారింది. ప్రజోపయోగ కార్యక్రమాలకు ఇప్పుడు సోషల్ మీడియా కేంద్రం అవుతోంది. సమాజానికి ఏదో చేయాలనే తలంపు ఉన్న యువతను ఓ వేదిక మీదకు తీసుకురావడంలో, వారిని పలు కార్యక్రమాలకు పురిగొల్పడంలో సోషల్ మీడియాదే పెద్ద పాత్రగా తయారయ్యింది. మొత్తంగా ప్రజాస్వామ్యయుత మీడియాగా సోషల్ మీడియానే ఇప్పుడు మిగిలిన సంప్రదాయ మీడియా కన్నా ముందు నిలుస్తోంది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికలు వ్యాపార సాధనాలుగా మారాయి. ప్రజాభిప్రాయం తయారుచేయడంలో మీడియా సంస్థలను మించి సోషల్ మీడియాని వినియోగించుకోవడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. ఫేస్ బుక్, వాట్సాప్, యూ ట్యూబ్, ట్విట్టర్ వంటి ప్రధాన యాప్స్ ని నియంత్రించడం ద్వారా ఆయా సంస్థలు ప్రజాభిప్రాయాన్ని రూపొందించే ప్రయత్నం చేస్తున్నాయి. ఉదా. ఫేస్ బుక్ లో 2వేల మంది మిత్రులుగా ఉన్న ఓ అకౌంట్ నుంచి పోస్ట్ చేస్తే కేవలం ఆ సర్కిల్ లోని కేవలం 100మందికే ఆ పోస్ట్ పరిమితం అవుతోంది. బూస్ట్ చేయడం ద్వారా ఫేస్ బుక్ కి డబ్బులు చెల్లించిన పోస్టులను మాత్రమే ప్రమోట్ చేయడం ద్వారా సాధారణ జనాలను నియంత్రించడం జరుగుతోంది. దానికితోడుగా డేటాను వివిధ సంస్థలకు అమ్ముకుంటూ ఖాతాదారుల వివరాలు సొమ్ము చేసుకుంటున్న తీరు బట్టబయలవుతోంది. ముఖ్యంగా ఫేస్ బుక్ ఖాతా తెరిచినప్పుడు ఇచ్చిన వివరాలతో పాటు, పోస్టుల ద్వారా ఆయా వ్యక్తుల అభిరుచులను గమనించి, వారిని తమకనుకూలంగా మలుచుకోవాలనుకునే సంస్థలు, రాజకీయ పార్టీలకు ఆ వివరాలు అమ్ముకోవడం ద్వారా ఫేస్ బుక్ దొరికిపోయింది. కానీ ఈ విషయంలో ఫేస్ బుక్ తో పాటు గూగుల్ సహా అన్ని సంస్థలు అదే రీతిలో వ్యవహరిస్తున్నాయి. ప్రతీ ఖాతాదారుడి సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, దానిని తమ వ్యాపారాభివ ద్ధికి ఎలా ఉపయోగించాలన్న విషయంలో కార్పోరేట్ సంస్థలకు సోషల్ మీడియా బాగా ఉపయోగపడుతున్నట్టు స్పష్టం అవుతోంది. అంతేగాకుండా పాలకవర్గ రాజకీయ పార్టీలు కూడా దానిని ఉపయోగించుకుని జనాలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నాయని కేంబ్రిడ్జ్ ఎనలటికా వ్యవహారం చాటిచెప్పింది. ఎన్నికల సమయాల్లో కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జేడీయూ వంటి పార్టీలు కేంబ్రిడ్జ్ ఎనలటికా నుంచి డేటా వివరాలు తీసుకున్నట్టు ఆ సంస్థ స్వయంగా అంగీకరించిన విషయం అందరికీ తెలిసిందే. సోషల్ మీడియా ప్రాధాన్యాన్ని సామాన్యుల కన్నా కార్పోరేట్ వర్గాలే ముందు గుర్తించాయి. అందుకు తగ్గట్టుగానే కార్పోరేట్ సంస్థలు నెట్ వర్క్ ఏర్పాటు చేసుకున్నాయి. సోషల్ మీడియా నిర్వహణ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాయి. అంతకుమించి మతోన్మాద సంస్థలు, తీవ్రవాద గ్రూపులు కూడా సోషల్ మీడియా నెట్‌వర్క్‌ని వినియోగించుకోవడంలో ఆరితేరినట్టు కనిపిస్తోంది. ట్విట్టర్ ద్వారా ఐసిస్ రిక్రూట్‌మెంట్లు చేస్తుంటే, మనదేశంలో ఆర్‌ఎస్‌ఎస్ సంస్థలు సోషల్ మీడియాని కేంద్రంగా చేసుకుని విద్వేషాలు పెంచడానికి తపనపడుతున్నాయి. అనేక అపోహలు సృష్టించి సమాజాన్ని విచ్ఛిన్నం చేసేందుకు యత్నిస్తున్నాయి. ఫేక్ వీడియోలు, ఫేక్ ఫోటోల సహకారంతో మతకల్లోల మంటలు రాజేసేందుకు శతవిధాలా సాగుతున్నాయి. ఆ క్రమంలోనే అనేకమార్లు బండారం బయటపడినప్పటికీ అబద్ధాలను మరింత అందంగా చెప్పేయత్నంలో ఉన్నాయి. పశ్చిమ బెంగాల్ మతకల్లోలాలు మరింత పెంచేందుకు హిందూ స్త్రీలను చెరస్తున్న మరో మతస్తులంటూ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. ఉద్రిక్తలు పెంచింది. పలువురు సామాన్యుల జీవితాలు సమిధలయ్యేందుకు దోహదం చేసింది. కానీ తీరా చూస్తే ఆ పిక్ భోజ్ పురి సినిమాలో

ఓ రేప్ సీన్ లో విలన్ సాగించిన వ్యవహారంగా తేలింది. మరింత విచారకరమైన అంశం ఏమంటే అలాంటి సినిమా సీన్ ఫోటోని వాస్తవంగా జరిగిందని చెప్పి, మతకలహాలు పెంచేందుకు కారణమయిన వ్యక్తిని ట్విట్టర్ లో ఏకంగా ప్రధానమంత్రి మోడీ ఫాలో అవుతుండడం. ఫేక్ ఫోటోలు, సమాజాన్ని చీల్చే యత్నాలు సాగించే ఓ టీమ్ ని ఆర్‌ఎస్‌ఎస్ నిర్వహిస్తున్న విషయం, అలాంటి వాళ్లందరికీ మోడీ అండగా ఉన్నారన్న వాస్తవం ఓ అంతర్జాల పోకిరి అనే పరిశోధనాత్మక గ్రంథంలో స్వాతి చతుర్వేది అనే జర్నలిస్ట్ ఆధారాలతో నిరూపించారు. ఇంకా వెలుగులోకి రాని అనేక అవాస్తవాలు మతోన్మాదుల క్యాంప్ నుంచి సోషల్ మీడియా క్యాంప్ నిండా వెదజల్లుతూ ఉంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అటు కార్పోరేట్లు, ఇటు తిరోగామి మతోన్మాద మూకలు ఇరువైపులా సోషల్ మీడియాని దుర్వినియోగం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. అలాంటి వాటిని తిప్పికొట్టాల్సిన అవసరం ప్రజాస్వామ్యవాదులందరి మీద ఉంది. సోషల్ మీడియా కారణంగా పలు వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. ఉదా. బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తనయుడి జే షా ఆస్తులు ఏకంగా 16వేల రెట్లు పెరిగిన విషయాన్ని సోషల్ మీడియా ద్వారానే వెలుగులోకి తెచ్చారు. సంప్రదాయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో ఆధారాలతో సహా బయలపెట్టిన అలాంటి అవినీతి బండారాన్ని కప్పిపుచ్చేందుకు కూడా కొందరు ప్రయత్నించడం వాస్తవ పరిస్థితిని చాటుతోంది. ఈ నేపథ్యంలోనే సోషల్ మీడియాని నియంత్రించాలని, సోషల్ మీడియా కేంద్రంగా ప్రజా సమస్యల కోసం, వాటి పరిష్కారాల కోసం ప్రయత్నిస్తున్న వారిపై నిర్బంధం పెట్టాలని కూడా పాలకులు ప్రయత్నిస్తున్నారు. అనేక నియంత్రణ లతో నిజాలు కప్పిపుచ్చాలని చూస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు బురదజల్లుకోవడానికి, వ్యంగ్యం పేరుతో విష ప్రచారాలకు సోషల్ మీడియాని వినియోగించుకోవడం పెరుగుతోంది. అలాంటి వాటిని అదుపు చేయాలంటే జనం ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలు, ప్రజలకు అవసరమైన అంశాలు ప్రస్తావించే వారి సంఖ్య పెరగాలి. అప్పుడే సోషల్ మీడియా నిజమైన ప్రజాస్వామ్య సాధనంగా, ప్రజల చేతుల్లో ఆయుధంగా మారడానికి ఆస్కారం లభిస్తుంది. ◆

అక్షర సమరమే దీక్షగా మున్ముందుకు

ప్రజాశక్తి నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 42వ వార్షికోత్సవం జరుపుకొంటున్న సమయం. అక్షరాక్షర దీక్షగా / ఆశయాలే రక్షగా / నడచి వచ్చిన దారులు / గడిచిపోయిన రోజులు...ఈ సందర్భంలో కళ్ల ముందు కదలాడతాయి. దానితో సన్నిహిత సంబంధం, భాగస్వామ్యం ఉన్న వారికి పత్రిక చరిత్ర, పెరుగుదల కళ్ల ముందు కదలాడతాయి.

తెలుగులో పత్రికలు ప్రధానంగా సంఘ సంస్కరణలు, స్వాతంత్ర్య పోరాటం, వామపక్ష ఉద్యమాలు అన్న మూడు నేపథ్యాలలో తొలి అడుగులు వేశాయి. 1942లో ప్రజాశక్తి వార పత్రికగా ప్రారంభమైంది. ఆ విధంగా చూస్తే ఇది ఎనభై ఒకటవ వార్షికోత్సవం కూడా. ఫాసిస్టు యుద్ధాన్ని ఖండించడం లోను, ప్రగతిశీల భావాలను వ్యాపింపచేయడంలోనూ నాటి ప్రజాశక్తి కీలక పాత్ర వహించింది. 1945లో దినపత్రికగా మారింది. సుందరయ్య, కంభంపాటి, మద్దుకూరి వంటి వారి కృషి ఇందులో ఉంది. శ్రీశ్రీ, కొకు, ఉప్పల వంటి సుప్రసిద్ధుల రచనలు దానిలో వచ్చేవి. గ్రాంథికం, వ్యవహారం, వాదోపవాదాల మధ్య పత్రికా భాష ఇంకా పూర్తిగా స్థిరపడని ఆ కాలంలో జన సామాన్యానికి అర్థమయ్యే విధంగా రాయడంలో ప్రజాశక్తి భాషకు ఒరవడి, భావాలకు ఒరిపిడి అయింది. ఇది నచ్చని ఛాందసులు 'పెద్ద బాలశిక్ష ఫెయిల్-ప్రజాశక్తి పాస్' అని అపహాస్యం చేశారు కూడా! 1946లో ప్రారంభమైన తెలంగాణ రైతాంగ పోరాటానికి ప్రజాశక్తి వాణిగా పనిచేసింది. ప్రభుత్వం 1948లో ప్రజాశక్తి నగర్‌పై దాడి చేసి, విధ్వంసానికి పాల్పడింది. మళ్లీ ఆరేళ్లకు 1951లో వారపత్రికగా పున:ప్రారంభమైంది. కొన్నాళ్ళ తర్వాత దినపత్రికగా మారినా నాడు విశాలాంధ్ర కోసం జరుగుతున్న పోరాటాన్ని దృష్టిలో ఉంచుకుని పత్రికకు కూడా అదే పేరు పెట్టారు. మద్దుకూరి చంద్రం, మోటూరు హనుమంతరావు తదితరులు దాని సంపాదకులుగా ప్రసిద్ధులు. ప్రజాశక్తి 1968లో వారపత్రికగా 1981 ఆగస్టు ఒకటవ తేదీన దినపత్రికగా అవతరించింది. మోటూరు హనుమంతరావు అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య సమక్షంలో నాటి సిపిఎం





ప్రజాశక్తి ప్రారంభోత్సవంలో ఇఎంఎస్ నంబూద్రిపాద్‌తో పుచ్చలపల్లి సుందరయ్య

కార్యదర్శి ఇఎంఎస్ నంబూద్రిపాద్ దాన్ని ఆవిష్కరించడం ఇంకా కళ్ల ముందు కదలాడుతున్నట్టుంది. చాలా మంది ఈ పత్రిక నడవటం కష్టమని మాతోనే అనేవారు. కాని సందేహాలు పటాపంచలు చేస్తూ అక్షరాయుధంగా పదునెక్కుతూ ప్రజాశక్తి ప్రస్థానం నడిచింది. అంకిత భావం గల నాయకత్వం, పాత్రికేయులు, కార్మికులు సిబ్బంది సేవలు, ఉద్యమాభిమానులు పత్రిక శ్రేయోబిలాషుల అండదండలు దాన్ని నిలబెట్టాయి.

ఒకప్పుడు వాటిని మెయిన్ స్ట్రీమ్ పత్రికలనీ, ప్రజాశక్తి వంటి వాటిని వామపక్ష పత్రికలనీ అనేవారు. అయితే ఇప్పుడు ప్రజాశక్తి వంటివి మెయిన్ స్ట్రీమ్ కాగా చాలా పత్రికలు ఆయా పాలక పార్టీల స్ట్రీమ్‌లుగా, స్టీమ్‌లుగా మారాయి. ఈ పరిస్థితుల్లో విశ్వసనీయత, స్వతంత్రత, నిస్పాక్షికతలకు కట్టుబడి ప్రజల పక్షంగా యథార్థాన్ని ఆవిష్కరించే బాధ్యత పూర్తిగా మోస్తున్నది ప్రజాశక్తి వంటి పత్రికలే. అందుకే ప్రజలు వీటిని ఆదరిస్తారు, గౌరవిస్తారు. అయితే రానురాను ఈ సవాళ్లు తీవ్రమవుతాయే గాని తగ్గవు. ఎందుకంటే ప్రత్యామ్నాయ మీడియా అనేది పాలకులకు సింహస్వప్నంగా వుంది. మోడీ అధికారం లోకి రావడానికి ఉపయోగించుకున్న సోషల్ మీడియానే ప్రజాస్వామిక వాదులు ఉపయోగించుకుంటే అపరాధమైపోతున్నది. సుప్రీం కోర్టు ముందు మీడియాకు సంబంధించిన కేసులు ఎన్ని వున్నాయో చెప్పడం కష్టం. ఇలాంటి సమయంలో కాలపరీక్షకు నిలిచిన ప్రజాశక్తిని పటిష్టం చేసుకోవడం, మరింత విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ఎంతైనా అవసరం. ఆలోచనా పరులు ఎవరైనా పాలకపక్ష మీడియా పోకడలకే కొట్టుకుపోవడంగాక ప్రత్యామ్నాయ, ప్రజాస్వామిక సమాచార స్రవంతిగా ఆశయాలకు ఆలవాలంగా ముందుకు సాగుతున్న ప్రజాశక్తిని తమదిగా భావించాలి. ఎంతో జటిలమైన గత సవాళ్లను అధిగమిస్తూ నాలుగు దశాబ్దాలను దాటి ముందుకు నడిచిన ప్రజాశక్తి చరిత్రకు తోడు ఇప్పుడు ఎందరో కొత్త శక్తుల చేరిక, చైతన్యవంతమైన ఉద్యమాల కదలిక అందుకు విశ్వాసమిస్తుంది. ◆